రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
నేటి శుభోదయ తెలుగు దినపత్రిక
మీలో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9696571571

నేటి
# శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

hmda TS RERA SBI APPROVED T4 HOMES
Ultra Luxurious 4BHK Villas
Gated Community

30 Villas | 2750Sft To 3610Sft | ₹ 6,999/- Per Sft
Starting From
₹ 6,999/- Per Sft.
Gundlapochampally North Hyderabad
Call Now +91 96965 71571
G+2 4BHK Villas

ప్రచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 01, సంచిక 193, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8 శుక్రవారం - 04 - అక్టోబర్ - 2024 , వెల రూ.2/-

## భూటాన్‌లో అనిల్ అంబానీ ప్రాజెక్ట్‌లు అభివృద్ధి

దేశంలో 1,270 మెగావాట్ల సౌర, జలవిద్యుత్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు

రిలయన్స్ ఈ వెంచర్ కోసం రిలయన్స్ ఎంటర్‌ప్రైజెస్ అనే కొత్త కంపెనీని ఏర్పాటు



2

## అయోధ్యకు పోటెత్తిన భక్తజనం

దేశవ్యాప్తంగా శరన్నవరాత్రులు ప్రారంభం

అమ్మవారి ఆలయాల్లో భక్తుల రద్దీ

అయోధ్యలో అన్ని దేవాలయాలు అమ్మవారి పూజలతో కళకళలాడుతున్నాయి



2

## అందుకు మేము ఒప్పుకోం.. ఇజ్రాయెల్‌కు షాకిచ్చిన అమెరికా

ఇరాన్ దాడుల ద్వారా మొత్తం మధ్యప్రాచ్యాన్ని పెద్ద యుద్ధం అంచునకు తీసుకువచ్చింది

జీ7లో ఇటలీతోపాటు అమెరికా, కెనడా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్ దేశాలు



2

## పార్టీ మారిన ఎమ్మెల్యేలకు హైకోర్టులో ఎదురుదెబ్బ.. స్టే ఇచ్చేందుకు నిరాకరణ




హైదరాబాద్ : తెలంగాణలో పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలకు హైకోర్టు షాకిచ్చింది. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులకు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. బీఆర్ఎస్ నుంచి గెలుపొంది కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేల అనర్హతపై సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే ఇచ్చేందుకు డివిజన్ బెంచ్ నిరాకరించింది. సింగిల్ బెంచ్ తీర్పుపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమన్న హైకోర్ట్ డివిజన్ బెంచ్ అభిప్రాయపడింది. ఈ నెల 24న వాదనలు వింటామని డివిజన్ బెంచ్ పేర్కొంది. ఎమ్మెల్యేల అనర్హతపై 20 రోజుల క్రితం సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. సింగిల్ బెంచ్ తీర్పును అసెంబ్లీ కార్యదర్శి సవాల్ చేశారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులపై అనర్హత వేటు వేయాలని గతంలో బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

# సెక్రటేరియట్ రండి..

- కేటీఆర్, హరీష్ కు రేవంత్ రెడ్డి పిలుపు..
- గత ప్రభుత్వం చేసింది రెండే రెండు
- ఒకటి తప్పులు..రెండోది అప్పులు
- ఈ అప్పులు..తప్పులతో రాష్ట్రం నిండా మునిగింది
- కంటోన్మెంట్ నీ మున్సిపాలిటీ లో కలపల్ని కొట్లడింది నేను.. నువ్వు కాదు..



హైదరాబాద్: కేటీఆర్..హరీష్ రావు..సెక్రటేరియట్ రండి అని సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. గత ప్రభుత్వం చేసింది రెండే రెండు అన్నారు. ఒకటి తప్పులు..రెండోది అప్పులు అన్నారు. ఈ అప్పులు..తప్పులతో రాష్ట్రం నిండా మునిగిందన్నారు. కంటోన్మెంట్ నీ మున్సిపాలిటీ లో కలపల్ని కొట్లడింది నేను.. నువ్వు కాదు.. నీ తాత తెచ్చిందా? అని ప్రశ్నించారు. సబితా ఇంద్రారెడ్డి ఫాం హౌస్ కూలగొట్టాలా వద్దా..? అని ప్రశ్నించారు. కిరాయి మనుషులతో..బావ బామ్మర్ది లు ధర్నాలు చేయిస్తున్నారన్నారు. మూసి నీ అడ్డం పెట్టుకుని ఎన్ని రోజులు బతుకుతారని ప్రశ్నించారు. మూసి పేదలకు ఇండ్లు ఇవ్వాలా వద్దా? అని ప్రశ్నించారు. నమ్మి మోస పోయినా పేదలకు పరిహారం ఇద్దాం రండి అన్నారు. ఎంపీ గా గెలిచినవు కదా.. మోడీ నుండి ఎంత తెప్పిస్తావో తే.. నువ్వు కూడా బతకనీకి వచ్చినావు.. మోడీ సబర్మతి రివర్ అభివృద్ధి చేసుకోవచ్చు.. మేము మూసి అభివృద్ధి చేయొద్దంటే ఎలా? అని ప్రశ్నించారు. ఈటెల.. దా మోడీ దగ్గరకు పోదాం అన్నారు. ఏం ఇప్పిస్తావో రా.. కేటీఆర్..హరీష్ ముందు రోజు మాట్లాడతారు.. తెల్లారి వాళ్ళు మాట్లాడిన కాగితం పట్టుకున్నాడు ఈటెల అని సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ మారిగా.. పాత పార్టీ గత్తర వాసన పోవడం లేదన్నారు. మూసి పరివాహక ప్రాంతంలో పేదలకు ఇండ్లు కట్టిందామన్నారు. రండి మోడీ దగ్గరకి పోదాం మాకేం భేషజాలు లేవు.. కేటీఆర్..హరీష్..సెక్రటేరియట్ రండి మిగతా..2లో

## మూసీ మురికి అంతా వాళ్ల నోట్లోనే ఉంది.. ఇంకా శుద్ధి ఎందుకు



2లో

- గుండెలు ఆగిపోతున్నా, కుటుంబాలు విడిపోతున్నా సర్కార్ దాహం తగ్గడం లేదు
- లక్షన్నర కోట్లు ఖర్చు ఎందుకు?
- కాంగ్రెస్ అసహ్యకరమైన, విసుగు పుటించే రాజకీయాలు చేస్తుంది
- మంత్రిని, సీఎంని మానసిక ఆరోగ్య నిపుణుడి వద్దకు లేదా రీహాబిలిటేషన్ సెంటర్లకు ట్రీట్మెంట్‌కు పంపించాలి

## ఈ నెల 10న ఏపీ క్యాబినెట్ భేటీ



2లో

- ఈ నెల 10వ తేదీ ఉదయం 11 గంటలకు ఏపీ క్యాబినెట్ భేటీ
- ఉచిత గ్యాస్ సిలెండర్ల పంపిణీ పథకంతో పాటు పలు కీలక అంశాలపై చర్చించే అవకాశం
- అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణాలపై మంత్రి మండలిలో చర్చించే ఛాన్స్

# చంద్రబాబు అబద్ధాలు ఇప్పుడు మోసాలుగా మారాయి

మళ్లీ వచ్చేది వైసీపీ ప్రభుత్వమే

- ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన పార్టీ శ్రేణులతో జగన్ భేటీ
- ఈ సందర్భంగా వైసీపీ కార్యకర్తలకు భరోసా కల్పించిన వైసీపీ అధినేత

రాష్ట్రంలో అన్యాయమైన పాలన కొనసాగుతోంది...

- వైసీపీ, టీడీపీ మధ్య తేడాను ప్రజలు గమనించారని వ్యాఖ్య



అమరావతి: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన జడ్పీటీసీ, ఇతర నాయకులతో మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఇవాళ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వైసీపీ కార్యకర్తలకు వైఎస్ జగన్ భరోసా కల్పించే ప్రయత్నం చేశారు. రాష్ట్రంలో అన్యాయమైన పాలన కొనసాగుతోందని, మళ్లీ వచ్చేది వైసీపీ ప్రభుత్వమే అని అన్నారు. రాజకీయాల్లో విశ్వసనీయత, వ్యక్తిత్వం అనేవి చాలా ముఖ్యమని తెలిపారు. కష్టం వచ్చినప్పుడు ప్రజలకు అండగా నిలబడగలిగితే మిగతా..2లో

## ఢిల్లీలో 2 వేల కోట్ల డ్రగ్స్ పట్టివేత

500 కిలోల కొకైన్ స్వాధీనం.. నలుగురి నిందితుల అరెస్ట్



న్యూఢిల్లీ: దేశ రాజధాని నగరం ఢిల్లీలో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. సుమారు రూ.2 వేల కోట్ల విలువైన 500 కిలోల కొకైన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నలుగురిని అరెస్ట్ చేశారు. దీని వెనుక అంతర్జాతీయ మాదక ద్రవ్యాల అక్రమ రవాణా సిండికేట్ ఉందని తెలిపారు. ఢిల్లీలో ఈ స్థాయిలో డ్రగ్స్ పట్టుబడటం ఇదే తొలిసారి. కాగా, ఢిల్లీలోని తిలక్ నగర్ ప్రాంతంలో ఆదివారం ఇద్దరు ఆఫ్గాన్ జాతీయులను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి నుంచి 400 గ్రాముల హెరాయిన్, 160 గ్రాముల కొకెయిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అదే రోజు ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఓ ప్రయాణికుడి నుంచి 1,660 గ్రాముల కొకెయిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.24 కోట్లు.

## యూపీఎస్ అమలుకు కేంద్రం సన్నాహాలు..

# అక్టోబర్ 15లోగా నోటిఫికేషన్!

వచ్చే ఏడాది ఏప్రిల్ 1, 2025న దీన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది



వివరాలు 2లో..

ఢిల్లీ: గత ఆగస్టు 24న కేంద్ర ప్రభుత్వం ఏకీకృత పెన్షన్ పథకాన్ని (యూపీఎస్) ప్రకటించింది. ఇప్పుడు వీలైనంత త్వరగా అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. అంతా సవ్యంగా సాగితే ఈ నెల 15న దీనికి సంబంధించి నోటిఫికేషన్ కూడా విడుదల కానుంది. వాస్తవానికి యూపీఎస్ ప్రస్తుతం ప్రభుత్వ అజెండా అంశాలలో ఒకటి. వచ్చే ఏడాది ఏప్రిల్ 1, 2025న దీన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. దీనికి ఊతం ఇచ్చేందుకు కేబినెట్ సెక్రటరీ టీవీ సోమనాథన్ గత కొన్ని వారాలుగా అన్ని మంత్రిత్వ శాఖలు, విభాగాలతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారని తెలిసింది. ఈ పథకాన్ని వ్యయ నిర్వహణ విభాగం నిర్వహిస్తుండగా, అనేక విభాగాలు కూడా దీని నిర్వహణలో పాల్గొంటాయి.

ప్రభుత్వ ప్రణాళిక ఏమిటి?


సోమనాథ్ ఆర్థిక కార్యదర్శిగా, ప్రస్తుత జాతీయ పెన్షన్ స్కీమ్‌ను పరిశీలించడానికి గత సంవత్సరం ఒక కమిటీకి అధ్యక్షత

## ఈ నెల 7న సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన

ఢిల్లీలో కేంద్రం పెద్దలను కలవనునున్న చంద్రబాబు

ప్రపంచబ్యాంకు ప్రతినిధులతోనూ సమావేశం

అమరావతికి నిధుల సాయంపై చర్చ



అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెల 7న ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. హస్తినలో ఆయన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, కొందరు కేంద్ర మంత్రులను కలవనున్నారు. సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన సందర్భంగా ప్రపంచబ్యాంకు ప్రతినిధులతోనూ సమావేశం కానున్నారు. అమరావతికి నిధుల సాయంపై చర్చించనున్నారు. రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తో భేటీ సందర్భంగా విశాఖ రైల్వే జోన్, పెండింగ్ ప్రాజెక్టులపై చర్చించనున్నారు.

# సమంతకు కొండా సురేఖ క్షమాపణలు

## నా వ్యాఖ్యల్ని ఉపసంహరించుకుంటున్నా..

"మహిళా నాయకుల పట్ల ఓ నాయకుడి చిన్నచూపు ధోరణి ప్రశ్నించాలన్నదే నా ఉద్దేశం

మీ మనోభావాలు దెబ్బ తీయాలని కాదు

మీరు కానీ, మీ అభిమానులు కానీ మనస్తాపానికి గురైతే నా వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నా'



హైదరాబాద్: నా వ్యాఖ్యల్ని ఉపసంహరించుకుంటున్నానంటూ మంత్రి కొండా సురేఖ.. సమంతకు క్షమాపణలు చెప్పారు. "మహిళా నాయకుల పట్ల ఓ నాయకుడి చిన్నచూపు ధోరణి ప్రశ్నించాలన్నదే నా ఉద్దేశం. మీ మనోభావాలు దెబ్బ తీయాలని కాదు. స్వశక్తితో మీరు ఎదిగిన తీరు నాకు ఆదర్శం. మీరు కానీ, మీ అభిమానులు కానీ మనస్తాపానికి గురైతే నా వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నా' అంటూ కొండా సురేఖ ట్వీట్ చేశారు.

అసలేమైందంటే...!

ఈ మొత్తం వివాదం వెనుక ఇటీవల మంత్రి కొండా సురేఖ మెదక్ పర్యటన సందర్భంగా జరిగిన ఘటన, దానిపై బీఆర్ఎస్ పేరిట సోషల్ మీడియాలో మిగతా..2లో

## మూసీ మురికి అంతా వాళ్ల నోట్లోనే ఉంది..
# ఇంకా శుద్ధి ఎందుకు

హైదరాబాద్: మూసీ సుందరీకరణ ప్రాజెక్టుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి మండిపడ్డారు. మూసీ మురికి అంతా వాళ్ల నోట్లోనే ఉంది. ఇంకా శుద్ధి ఎందుకు.. లక్షన్నర కోట్లు ఖర్చు ఎందుకు? అని ప్రశ్నించారు. మంత్రికి లీగల్ నోటీసులు పంపామని చెప్పారు. కాంగ్రెస్ అసహ్యకరమైన, విసుగు పుటించే రాజకీయాలు చేస్తున్నదని విమర్శించారు. మంత్రిని, సీఎంని మానసిక ఆరోగ్య నిపుణుడి వద్దకు లేదా రీహాబిటేషన్ సెంటర్లకు ట్రీట్మెంట్‌కు పంపించాలంటూ ఎక్స్ వేదికగా రాహుల్ గాంధీని కేటీఆర్ కోరారు. అంతకుముందు మూసీ కూల్చివేతల భయంతో గానద శ్రీకుమార్ అనే మేస్త్రీ గుండెపోటుతో మరణించడంపై కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడి కట్టుకున్న ఇంటికి రూ.25 వేలు ఇస్తామని అధికారులు ప్రకటించడంపై ఫైరయ్యారు. గుండెలు ఆగిపోతున్నా, కుటుంబాలు విడిపోతున్నా సర్కార్ దాహం తగ్గడం లేదంటూ విమర్శించారు. కష్టపడి పస్తులుండి పైసా పైసా కూడేసి, బ్యాంకు నుంచి అప్పు తెచ్చి కట్టిన గుడును కూల్చుతారని భయంతో ప్రాణాలు పోతున్నాయని వాపోయారు. 16 కాదు 18 మంది అయినా సరే ఒకే ఇంట్లో ఉమ్మడిగా ఉన్న కుటుంబాలను రోడ్డుకు ఈడ్చి కుటుంబాల్లో చిచ్చులు పెట్టిన మూర్ఖుడు రేవంత్ రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇండ్లు ఖాళీ చేస్తే డబుల్ బెడ్‌రూమ్‌తో పాటు రూ.25 వేల పారితోషకం అంటూ అధికారులు వెకిలి ఆఫర్లు ఇస్తున్నారని మండిపడ్డారు. కోటి ఆశలతో లక్షలు, కోట్లు వెచ్చించి కట్టుకున్న ఇండ్లకు రూ.25 వేలా అని ప్రశ్నించారు. ఓ సన్నాసి, అదే మీ అన్న ఇంటికి.. మీ మంత్రుల ఇంటికి, రూ.25 వేలు కాదు రూ.50 వేలు ఇస్తే కూల్చమంటారా ఓసారి అడుగు అంటూ సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. ఇండ్లు పోతున్నాయి అనే భయంతో ఒక బుచ్చమ్మ, ఒక కుమారన్న ప్రాణాలు పోయాయన్నారు. నీ ధన దాహానికి, నీ స్కాములకు ఇంకా ఎన్ని ప్రాణాలు బలితీసుకుంటావో చెప్పు అంటూ ఎక్స్ వేదిగా ప్రశ్నించారు.

## అక్టోబర్ 15లోగా
# నోటిఫికేషన్!

గత సంవత్సరం ఒక కమిటీకి అధ్యక్షత వహించారు మొదటి దశ సెప్టెంబరులో ప్రణాళిక చేయబడిన స్కీమ్ నోటిఫికేషన్ అయితే అక్టోబర్ మధ్యకు మార్చబడినట్లయితే, రెండవ దశలో 23 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు తమ పెన్షన్ పథకాన్ని ఎంచుకోవలసి ఉంటుంది. ఉద్యోగులు కొత్త యూపీఎస్‌ను ఎంచుకోవచ్చు లేదా ఇప్పటికే ఉన్న నేషనల్ పెన్షన్ స్కీమ్‌ని కొనసాగించవచ్చు. మార్చి 31, 2025న లేదా అంతకు ముందు పదవీ విరమణ చేసిన లేదా పదవీ విరమణ చేయనున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ యూపీఎస్ కింద అర్హులే.

కొత్తగా సర్వీస్ మాన్యువల్

ఇదిలా ఉండగా, ఈ పథకం కోసం కొత్త సర్వీస్ మాన్యువల్‌ను సిద్ధం చేస్తున్నారు, దీని కోసం అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ అండ్ పర్సనల్ గ్రీవెన్స్ విభాగం పనిచేస్తోంది. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ యూపీఎస్‌కి సంబంధించిన పెట్టుబడి భాగంపై పని చేస్తోంది. నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ , సెక్యూరిటీల ఎలక్ట్రానిక్ లావాదేవీలను నిర్వహించే సెంట్రల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ యూపీఎస్ కోసం కార్యాచరణ అవసరాలను పరిశీలిస్తోంది. యూపీఎస్ ప్రభుత్వ ఉద్యోగులకు వారి చివరి జీతంలో 50 శాతం జీవితకాల నెలవారీ ప్రయోజనాన్ని నిర్ధారిస్తుంది. డియర్‌నెస్ అలవెన్స్‌లో కాలానుగుణ పెరుగుదలతో పాటు, కేంద్ర ప్రభుత్వ సేవలో కనీసం ఒక దశాబ్దం పూర్తి చేసిన వారికి కనీసం రూ. 10,000 పెన్షన్ ఉంటుంది ఉద్యోగి మరణిస్తే నెలలో 60శాతం కుటుంబ పెన్షన్ ఉంటుంది. 23 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా బోర్డులోకి వస్తే యూపీఎస్ లబ్ధిదారులు దాదాపు 90 లక్షల మంది లబ్ధిదారులకు పెరుగుతారని కేంద్ర ప్రభుత్వ అంచనాలు సూచిస్తున్నాయి.

## అందుకు మేము ఒప్పుకోం..
## ఇజ్రాయెల్‌కు షాకిచ్చిన అమెరికా

ఇజ్రాయెల్ : ఇజ్రాయెల్ పై ఇరాన్ క్షిపణుల దాడి తరువాత ఉద్రిక్తతను తగ్గించడానికి జీ7 దేశాలు అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఇరాన్ దాడుల ద్వారా మొత్తం మధ్యప్రాచ్యాన్ని పెద్ద యుద్ధం అంచునకు తీసుకువచ్చిందని ఇజ్రాయెల్ పేర్కొంది. తమ దేశం మధ్యప్రాచ్యంలో ఎక్కడైనా దాడి చేయగలదని ఇజ్రాయెల్ ఆర్మీ చీఫ్ చెప్పారు. దీంతో ఇరు దేశాల మధ్య యుద్ధవాతావరణం తీవ్రస్థాయికి చేరుకునే అవకాశం ఉండటంతో.. ఇటలీ ప్రధాని జార్జియా మెలోని అధ్యర్యంలో జీ7 దేశాల నాయకులు అత్యవసర సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో.. ఇజ్రాయెల్ పై ఇరాన్ దాడిని తీవ్రంగా ఖండించారు. మధ్యప్రాచ్యంలో దౌత్యపరమైన పరిష్కారంకోసం తాము ఇంకా ఆశాజనకంగా ఉన్నామని, ఈ వివాదాన్ని చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చునని భావిస్తున్నామని జీ7 నేతలు అభిప్రాయపడ్డారు. జీ7లో ఇటలీతోపాటు అమెరికా, కెనడా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్ దేశాలు ఉన్నాయి. మరోవైపు ఇజ్రాయెల్ పై ఇరాన్ దాడిని అమెరికా తీవ్రంగా ఖండించింది. భవిష్యత్తు లో ఇజ్రాయెల్ పై దాడి చేయవద్దు.. ఇరాన్ కూడా దాడులు చేయకుండా ప్రాక్సీ ఉగ్రవాద సంస్థలను ఆపాలని సూచించింది. ఇజ్రాయెల్ కు అండగా నిలుస్తూ.. ఆ దేశానికి రక్షణగా ఉండటానికి అమెరికా కట్టబడి ఉందని.. అయితే.. ఇజ్రాయెల్ కూడా తమ సూచనను పాటించాలని పేర్కొంది. తాము ఇజ్రాయెల్ కు మద్దతిస్తున్నామని.. అయితే, ఇరాన్ అణు కేంద్రాలకు సంబంధించిన ప్రాంతాలపై ఇజ్రాయెల్ దాడులకు తాము మద్దతివ్వబోమని అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ బుధవారం తెలిపారు. ఇదిలాఉంటే.. దక్షిణ లెబనాన్ లో జరిగిన పోరులో ఇజ్రాయెల్ సైన్యంకు చెందిన ఎనిమిది మంది సైనికులు మరణించినట్లు ఇజ్రాయెల్ తెలిపింది. సరిహద్దు దాటిన తరువాత హెజ్బొల్లా యోధులు జరిపిన కాల్పుల సమయంలో వారు మరణించారని ఇజ్రాయెల్ పేర్కొంది. మరో ఏడుగురు సైనికులు గాయపడినట్లు ఐడీఎఫ్ (ఇజ్రాయెల్ సైన్యం) ప్రకటించింది.

## భూటాన్‌లో అనిల్ అంబానీ ప్రాజెక్ట్‌లు అభివృద్ధి

ఢిల్లీ: అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ గ్రూప్ భూటాన్‌లో ప్రాజెక్ట్‌లను అభివృద్ధి చేసేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. దేశంలో 1,270 మెగావాట్ల సౌర, జలవిద్యుత్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు ప్రకటించింది. పునరుత్పాదక ఇంధన విభాగంలో పెట్టుబడులు పెంచేందుకు భూటాన్ ప్రభుత్వ వాణిజ్య విభాగం డ్రక్ హోల్డింగ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ (డిహెచ్ఐ)తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు కంపెనీ తెలిపింది. రిలయన్స్ ఈ వెంచర్ కోసం రిలయన్స్ ఎంటర్‌ప్రైజెస్ అనే కొత్త కంపెనీని ఏర్పాటు చేసింది. దీన్ని రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, రిలయన్స్ పవర్ లిమిటెడ్ సంయుక్తంగా ప్రమోట్ చేస్తాయని కంపెనీ పేర్కొంది. ఇది సోలార్, హైడ్రో ప్రాజెక్టులతో సహా గ్రీన్ ఎనర్జీపై దృష్టి పెడుతుందని తెలిపింది. భూటాన్‌తో కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా రిలయన్స్ ఎంటర్‌ప్రైజెస్ గెలెఫు మైండ్‌ఫుల్‌నెస్ సిటీలో 500 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ను నిర్మించనుంది. ఇది వచ్చే రెండేళ్లలో పూర్తవుతుంది. 770 మెగావాట్ల సామర్థ్యంలో 'చమ్‌ఖర్చు-1' జలవిద్యుత్ ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేయనుంది. ఈమేరకు ఇరు సంస్థలకు చెందిన ప్రతినిధులు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందంలో భాగంగా రిలయన్స్ ఎంటర్‌ప్రైజెస్ భూటాన్ అంతటా స్మార్ట్ డిస్ట్రిబ్యూషన్, మీటరింగ్ సిస్టమ్‌లను కూడా ఏర్పాటు చేయనుందని కంపెనీ వర్గాలు తెలిపాయి.

కార్పొరేట్ కంపెనీలు ప్రెషర్ కుక్కర్లు!... ఈ ఏడాది సెప్టెంబర్ నెల 18 నుంచి 21 తేదీల మధ్య కేవలం మూడు రోజుల్లోనే అనిల్ అంబానీ రిలయన్స్ గ్రూప్ తమ అప్పులు దాదాపు తీరిపోయినట్లు ప్రకటించింది. దీర్ఘకాలిక నిధుల సేకరణ ప్రణాళికలను కూడా అమలు చేస్తోంది. గ్రూప్ సంస్థలు వాటి షేర? విలువను పెంచుకుంటున్నాయి. రిలయన్స్ కమ్యూనికేషన్స్‌కు సంబంధించి నేషనల్ కంపెనీ లా అప్పిలేట్ ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్ఏటీ) ఊరటనిచ్చింది. సంస్థ బకాయిలను క్లెయిమ్ చేయాలని మహారాష్ట్ర రాష్ట్ర పన్నుల శాఖ దాఖలు చేసిన పిటిషన్‌ను ఎన్‌సీఎల్ఏటీ పక్కన పెట్టింది.

## అయోధ్యకు పోటెత్తిన భక్తజనం

అయోధ్య: దేశవ్యాప్తంగా శరన్నవరాత్రులు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో అమ్మవారి ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. పలు దేవాలయాలకు నిలయమైన అయోధ్యకు చేరుకున్న వేలాది మంది భక్తులు ఉదయం నుండి అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్నారు. అలాగే బాలరాముణ్ణి దర్శించుకుంటున్నారు. నవరాత్రులలో మొదటి రోజున నవదుర్గలలో ఒకరైన శైలపుత్రిని పూజిస్తారు. అయోధ్యలో అన్ని దేవాలయాలు అమ్మవారి పూజలతో కళకళలాడుతున్నాయి. ఇక్కడి ఛోటీ దేవ్‌కాళి ఆలయంలో భక్తులు క్యూ కట్టి, అక్కడ కొలువైన సీతామాతను ఆరాధిస్తున్నారు. ఈ ఆలయంలో పూజలు చేయడం వలన కోరిన కోరికలు నెరవేరుతాయని పలువురు నమ్ముతుంటారు. అయోధ్యకు చెందిన పండితులు సత్యేంద్ర దాస్ మీడియాతో మాట్లాడుతూ.. ఈరోజు నవరాత్రులలో మొదటి రోజు. ఈ రోజున చాలామంది తమ ఇళ్లలో కలశాన్ని ప్రతిష్ఠించి, తొమ్మిది రోజుల పాటు అమ్మవారి పూజలు నిర్వహిస్తారని తెలిపారు. అయోధ్యకు వచ్చిన భక్తురాలు మీరా మాట్లాడుతూ, ఆలయంలో అమ్మవారి దర్శనం చక్కగా అయ్యిందని, అధికారులు భక్తుల కోసం సకల ఏర్పాట్లు చేశారని అన్నారు. మరో భక్తుడు శైలేంద్ర మాట్లాడుతూ ఈ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయని అన్నారు.

## ఈ నెల 10న ఏపీ క్యాబినెట్ భేటీ

అమరావతి : ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం ఈ నెల 10వ తేదీ ఉదయం 11 గంటలకు వెలగపూడి సచివాలయంలో నిర్వహించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. సమావేశంలో చర్చించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సిందిగా అన్ని శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులను సీఎస్ అదేశించారు. నిర్దేశిత నమూనాలో ప్రతిపాదనలను ఈ నెల 8వ తేదీ సాయంత్రం 4 గంటల లోపు సాధారణ పరిపాలనా శాఖకు అందించాలని ఉత్తర్వులో పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగే ఈ క్యాబినెట్ భేటీ అనేక కీలక నిర్ణయాలకు ఆమోదం తెలపనుంది. ప్రధానంగా ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై చర్చించే అవకాశం ఉంది. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణాలపైనా క్యాబినెట్‌లో చర్చించనున్నారు. అలాగే ఉచిత గ్యాస్ సిలెండర్ల పథకంతో పాటు పీ - 4 కార్యక్రమం అమలు వంటి అంశాలపై నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. చెత్తపై విధించిన పన్ను రద్దును క్యాబినెట్ లో ఆమోదించనున్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కుళాయి ఏర్పాటుపైనా చర్చించనున్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ పైనా కీలక నిర్ణయం తీసుకుంటారని సమాచారం. ఇప్పటికే ఏపీ టెట్ పరీక్షలు ఈ నెల 3 నుండి ప్రారంభమయ్యాయి. పరీక్షలు అయిన వెంటనే డిసెంబర్ లో డీఎస్సీ ఇస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. వీటితో పాటు జిల్లాల వారీగా అభివృద్ధి అంశాలు, కొత్తగా చేపట్టబోయే కార్యక్రమాలపైనా చర్చించి ఆమోదం తెలిపే అవకాశాలు ఉన్నాయి.

# చంద్రబాబు అబద్ధాలు ఇప్పుడు మోసాలుగా మారాయి



కష్టం వచ్చినప్పుడు ప్రజలకు అండగా నిలబడగలిగితే అదే మనల్ని తర్వాత విజయతీరానికి చేరుస్తుందని కార్యకర్తలతో అన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చిందని జగన్ తెలిపారు. చంద్రబాబు అబద్ధాలు ఇప్పుడు మోసాలుగా మారాయని దుయ్యబట్టారు. చంద్రబాబు మోసాలపై క్రమంగా ప్రజల్లో ఆగ్రహం పెరుగుతోందని అన్నారు. వైసీపీ, టీడీపీ మధ్య తేడాను ప్రజలు గమనించారని తెలిపారు. వైసీపీ కార్యకర్తలు కేసులకు భయపడాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అన్యాయమైన పాలన కొనసాగుతోందన్న జగన్.. మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే అని చెప్పుకొచ్చారు.

### రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు తగ్గాయి, ఖర్చులు పెరిగాయి..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార దుర్వినియోగం తీవ్రంగా ఉందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. రాజకీయాల్లో వ్యక్తిత్వం చాలా ముఖ్యం.. కష్టం వచ్చినప్పుడు ప్రజలకు అండగా నిలబడగలిగాలి.. అప్పుడే ప్రజల ఆశీస్సుల ఉంటాయి.. రాజకీయాల్లో విశ్వసనీయత చాలా ముఖ్యం.. వైఎస్సార్‌సీపీ ఐదేళ్ల కాలంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటా నెరవేర్చాం అన్నారు. సాకులు వెతుక్కోకుండా మేనిఫెస్టోను అమలు చేశాం.. ఎప్పుడూ చూడని కోవిడ్ లాంటి సంక్షోభాన్ని రెండేళ్లపాటు ఎదుర్కొన్నాం.. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు తగ్గాయి, ఖర్చులు పెరిగాయని చెప్పుకొచ్చారు. ఇలాంటి పరిస్థితులు వచ్చినా ఎక్కడా వెనకడుగు వేయలేదు.. ఈ కారణాలు చెప్పి, మేనిఫెస్టో అమలును వాయిదా వేయొచ్చని చాలా మంది సలహా ఇచ్చారు అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. ఇక, ఇచ్చిన మాట 30 ఏళ్ల పాటు మన బాటను నిర్దేశిస్తుంది అని జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. అందుకనే మాట తప్పకుండా హామీలు నెరవేర్చాం.. సమస్యలు, సాకులు చెప్పి తప్పించుకోలేదు.. రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా బడ్జెట్‌కు ముందే సంక్షేమ క్యాలెండర్ విడుదల చేశాం.. ఆ తేదీకల్లా బటన్ నొక్కాం అన్నారు. అలాంటి పాలన మనం అందించాం.. రాష్ట్ర చరిత్రలో, దేశచరిత్రలో లేని విధంగా బడ్జెట్‌ను ప్రవేశ పెట్టలేదు.. ప్రస్తుతం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ తోనే నడిపిస్తున్నారని మాజీ సీఎం జగన్ విమర్శలు గుప్పించారు.

# ఒక రాష్ట్రం-ఒక కార్డు'తో ప్రజలకు 30 రకాల సేవలు



హైదరాబాద్: పదేళ్లలో రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో ఇప్పుడు ఒక్క కార్డుతో 30 రకాల సేవలు అందించనున్నట్లు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. ఒక్క కార్డుతో అన్ని రకాల సేవలు ప్రజలకు అందిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ క్రమంలోనే కుటుంబ గుర్తింపు, కుటుంబ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్ట్ చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందుబాటులోకి ప్రజలకు సంక్షేమ పథకాలు అందుబాటులోకి తీసుకొచ్చేందుకే ఫ్యామిలీ డిజిటల్ కార్డులు అందిస్తున్నట్లు వివరించారు. కుటుంబ గుర్తింపు, కుటుంబ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్ట్ కార్యక్రమాన్ని గురువారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. '119 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా 'ఒక రాష్ట్రం-ఒక కార్డు' చేపడుతున్నాం. 'రేషన్ కార్డు కావాలని ప్రజలు పదేళ్లు చెప్పులరిగేలా తిరిగినా ఆనాటి ప్రభుత్వం స్పందించలేదు. ప్రతీ పేద వాడికి రేషన్ కార్డు అందించాలని మా ప్రభుత్వం సంకల్పించింది. అందుకే ఇతర రాష్ట్రాల్లోని విధానాలను అధ్యయనం చేసి ఒక కొత్త విధానాన్ని తీసుకొస్తున్నాం' అని వివరించారు. 'సంక్షేమ పథకాల అమలు విషయంలో వివిధ శాఖల సమాచారమంతా ఒకే కార్డులో పొందుపరుస్తాం. 30 శాఖల సమాచారం ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డులో ఒక్క క్లిక్‌తో అందుబాటులోకి వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఒక రాష్ట్రం ఒక కార్డుతో ప్రభుత్వం ముందుకెళుతోంది. అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందించేందకే ఈ విధానం. మీ కుటుంబాలకు ఒక రక్షణ కవచంలా ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఉంటుంది' అని రేవంత్ రెడ్డి తెలిపారు. 'అన్ని సంక్షేమ పథకాలు ఒకే కార్డు ద్వారా అందించనున్నాం. రేషన్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్, ఇతర సంక్షేమ పథకాలన్నింటికీ ఈ కార్డు ఉపయోగపడుతుంది. ఫ్యామిలీ డిజిటల్ కార్డులో ప్రతీ ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ కూడా పొందుపరుస్తాం. పేదలను ఆదుకునేందుకే ఫ్యామిలీ డిజిటల్ కార్డు. అమలులో సమస్యలు గుర్తించేందుకు ఇవాళ పైలట్ ప్రాజెక్టును చేపడుతున్నాం. పైలట్ ప్రాజెక్ట్‌లో వచ్చే సమస్యల ఆధారంగా పరిష్కారాలతో ముందుకెళతాం' అని ముఖ్యమంత్రి వివరించారు. 'హైదరాబాద్ నగరాన్ని కాపాడాలనే ఉద్దేశంతోనే హైడ్రా, మూసీ ప్రాజెక్టును తీసుకొస్తున్నాం. కిరాయి మనుషులతో మీరు చేసే హడావుడి తెలంగాణ సమాజం గమనిస్తోంది. ప్రత్యామ్నాయం ఏం చేయాలో చెప్పండి ప్రభుత్వం వినడానికి సిద్ధంగా ఉంది. హైడ్రాపై అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు ఎందుకు మాట్లాడలేదు. మూసీ మురికిలో బ్రతుకుతున్న పేదలకు ఇళ్లు ఇచ్చి, రూ.25 వేలు ఇచ్చి వారి ఆత్మగౌరవాన్ని పెంచుతున్నాం' అని రేవంత్ రెడ్డి తెలిపారు.

# సమంతకు కొండా సురేఖ క్షమాపణలు

మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ పేరిట సోషల్ మీడియాలో జరిగిన ట్రోలింగ్‌తో బీజం పడింది. అక్కడ జరిగిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ఒక నూలు దండను మంత్రి సురేఖ మెడలో వేశారు. కొందరు ఈ ఫోటోను పెట్టి అసభ్య భావంతో ట్రోలింగ్ చేశారు. దీనిపై కొండా సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. సురేఖపై ట్రోలింగ్‌కు నిరసనగా కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు, చేనేత కార్మికులు తెలంగాణ భవన్ వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం మీడియాతో కేటీఆర్ చిట్‌చాట్ చేస్తూ కొండా సురేఖను విమర్శించారు. తనను ట్రోల్ చేశారంటూ సురేఖ దొంగ ఏడుపులు ఏడుస్తున్నారని వ్యాఖ్యానించారు. అనంతరం కొండా సురేఖ తీవ్రంగా స్పందిస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.

### అక్కినేని కుటుంబాన్ని ప్రస్తావిస్తూ..

గాంధీ జయంతి సందర్భంగా మహాత్ముడికి నివాళులర్పించిన అనంతరం బాపూఘాట్ వద్ద, గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ కేటీఆర్‌పై విరుచుకుపడ్డారు. తన వ్యక్తిత్వాన్ని హత్య చేయాలని బీఆర్ఎస్ నేతలు చూస్తున్నారని.. అలాంటప్పుడు తాను దొంగ ఏడుపులు ఎందుకు ఏడుస్తానని ప్రశ్నించారు. సినీ నటి సమంత, నాగార్జున కుమారుడు నాగచైతన్య విడిపోవడానికి కేటీఆరే కారణమని.. ఆయన చాలా మంది హీరోయిన్లను బెదిరించి లొంగదీసుకునే ప్రయత్నం చేశారని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. "నాగచైతన్య, సమంత విడిపోవడానికి కారణం కేటీఆరే.

చాలా మంది హీరోయిన్లు సినిమా ఫీల్డ్ నుంచి తప్పుకుని త్వరగా పెళ్లిళ్లు చేసుకోవడానికి కారణం కూడా కేటీఆరే. ఆయన డ్రగ్స్‌కు అలవాటు పడి, వాళ్లకూ డ్రగ్స్ అలవాటు చేశారు. వాళ్ల జీవితాలతో ఆడుకునేలా బ్లాక్‌మెయిల్ చేసి ఇబ్బందులు పెట్టారు. వాళ్లను డ్రగ్స్ కేసులో ఇరికించి ఆయన తప్పుకున్నారు. వాళ్ల ఫోన్లు ట్యాప్ చేసి, రహస్యంగా మాట్లాడుకున్న విషయాలను రికార్డు చేసి వాళ్లకు వినిపించేవారు.

కేటీఆర్‌పై ఆరోపణలు

ఆ రికార్డులను అడ్డుపెట్టుకుని బెదిరించేవారు" అని కొండా సురేఖ ఆరోపించారు. నిజానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కేటీఆర్ తనను ట్రోల్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, కానీ అలా ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి గురించి, మంత్రి సీతక్క గురించి కూడా గతంలో ఇలాంటి పోస్టులే పెట్టారని.. ఇప్పుడు తనపై పెడుతున్నారని మండిపడ్డారు. తనపై ట్రోలింగ్ చేసినవారు, వారి వెనుక ఉండి నడిపిస్తున్న వారిపై కేసులు పెడుతున్నామని చెప్పారు.

### దుమారం రేపిన కొండా సురేఖ వ్యాఖ్యలు

అయితే, కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై అటు రాజకీయాల్లో ఇటు సినీ రంగానికి చెందిన ప్రముఖులు స్పందించారు. ఆమె చేసిన వ్యాఖ్యలు సరికాదని, క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ తరుణంలో కొండా సురేఖ బుధవారం అర్ధరాత్రి సమంతకు ట్వీట్ చేశారు. తాను చేసిన వ్యాఖ్యల్ని ఉపసంహరించుకున్నట్లు ట్వీట్‌లో పేర్కొన్నారు. దీంతో ఆ వివాదం సద్దుమణిగినట్లైంది.

# కూల్చివేతలపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి



కేటీఆర్..హరీష్..సెక్రటేరియట్ రండి అని పిలుపు నిచ్చారు. చెరువులు ఆక్రమించుకున్నాడు ఎవరు అనేది చర్చిద్దాం అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులకు సూచన చేస్తున్న అన్నారు. హైదరాబాద్ చెరువుల లెక్క తీద్దామన్నారు. ఎవరు ఆక్రమణ చేశారు.. ఎవరు వెంచర్ వేశారు.. అనేది లెక్క తీద్దాం అన్నారు. తాగు నీరు అందించే చెరువుల్లో ఫాం హౌస్ కట్టుకున్నారని మండిపడ్డారు. చెరువులో నీళ్ళు రోడ్ల మీదకు వస్తున్నాయని.. పరిష్కారం చూపించాలన్నారు. పేదలను అడ్డం పెట్టుకొని ఫాం హౌస్ లు కాపాడాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకుడు గుంతలు లేని ఇండ్లకు అనుమతి ఇవ్వమన్నారు. మూసి ఆక్రమించిన వారికి ఎలా సాయం చేద్దాం అనేది చెప్పండి? డబుల్ బెడ్ రూం ఇచ్చామన్నారు. చదువుకు స్కూల్ పెడుతున్నామన్నారు. ఈటెల కు వచ్చిన దుఃఖం ఏంది? వాళ్ళు బాగుండటం ఇష్టం లేదా? ప్రభుత్వం పేదల గొంతు కోయద్దు.. చెరువుల్లో నిర్మాణాలు తొలగించాల్సిందే అన్నారు. నాలా లాపై నిర్మాణాలు తొలగించాల్సిందే అన్నారు. మూసి బాధితులకు ఇల్లు తో పాటు%ొ% తొవ్వ ఖర్చులకు 15 వేలు ఇచ్చినం అన్నారు. నివేప్పుడైన ఇలాంటి ఆలోచన చేశావా? ఈటెల పదేళ్లు ఉన్నావు కదా.. అన్నారు. పేదలకు ఇండ్లు ఇవ్వడం నేరమా? బఫర్ జోన్ లో ఉన్న వాళ్లకు ఎంత సాయం చేయాలో చెప్పు..అని ప్రశ్నించారు. నల్గొండ జిల్లా ప్రజలు మూసి బాధ భరించలేక పోతున్నారు. నల్గొండలో అడుగు పెట్టు.. మూసి తో పంటలు ఎంత కాలుష్యం అవుతుంది అనేది చూడు అని తెలిపారు. నల్గొండ ప్రజా కోసం ప్రక్షాళన చేయాలన్నారు. నెత్తి మీద జుట్టు లేనోడు కూడా బుల్డోజర్ నా మీద నుండే పోవాలి అంటున్నారని వ్యంగాస్త్రం వేశారు. మీకోసం ఏం కొనం.. దారిలో పోయే కుక్క కరిచినా చస్తరన్నారు. తొలగిస్తే సంచులు వస్తున్నాయి అంటాడు ఒకడు.. తొలగిస్తే తిట్లు పడుతున్న.. భవిష్యత్ కోసం నేను ఆలోచన చేస్తున్న కేటీఆర్.. అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. మాట్లాడటానికి నోరు.. రాసుకోవడానికి టీవీ ఉందని ఏది పడితే అది మాట్లాడకు అని మండిపడ్డారు. సబితమ్మ పేద అరుపులు అరవకు అన్నారు. నీ ముగ్గురు కొడుకుల ఫాం హౌస్ లు లేవా..? అని ప్రశ్నించారు. నీ ఫార్మ్ హౌస్ ల లెక్క కూడా ఉందన్నారు. హరీష్ రావు నీకు అమీన్ పూర్ లో ఫాం హౌజ్ ఉంది కదా? అది అక్రమం కాదా..? అని ప్రశ్నించారు. పేదల ఇండ్లు గొలగొట్టటమే గాక దాన్ని అడ్డుకుంటున్నా కేటీఆర్ హరీష్ రావు టిఆర్ఎస్ పార్టీ నాయకుల మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు కేటీఆర్ హరీష్ రావు డ్రామాలాడుతున్నారని చెప్తున్నారు. కేక్ మరి హైకోర్టు కూడా డ్రామాలు ఆడిందా? హైకోర్టు కూడా కేటీఆర్ హరీష్ రావు చెప్పినట్టే చెప్పిందా? పేదల ఇండ్ల జోలికి వెళ్ళవద్దు అని చెప్పి హైకోర్టు మొన్న తిట్టలేదా? మీ ప్రభుత్వం అన్ని మీ పార్టీ నాయకులే మీరు చేసే తప్పని చెప్పలేదా మీ పార్టీ నాయకుడు నిజాంబాద్ మాజీ ఎంపీ మధుఅక్షి గౌడ్ ఏకంగా మూసి బాధితులకు తరఫున కోర్టులో వాదిస్తానని ప్రకటన చేయలేదా దానం నాగేందర్ అన్న కూడా ఈ తప్పని చెప్పలేదా మీ పిసిసి ప్రెసిడెంట్ కూడా ఇది తప్పు అని చెప్పలేదా ఏదన్న చెపితే నమ్మేటట్టు ఉండాలి రండి సెక్రటేరియట్ అంటే వస్తారు అలను సెక్రటేరియట్ విల్పి బ్రతిమిలాడాలనుకుంటున్నారా ప్రజల తరఫున పోరాడే నాయకులు వాళ్ళిద్దరూ వాళ్ళు ప్రజల కోసమే పని చేస్తారు మీ తాయిలాల కోసం మీ బుజ్జి గింపుల కోసం మీ బెదిరింపులకు భయపడరు వాళ్లు తెలంగాణ ఉద్యమ నాయకులు ప్రజల కష్టమొస్తే ఆల ఇంటి దగ్గరకి ప్రత్యక్షమైతరు మీలాగా ఢిల్లీ చుట్టూ చెక్కర్లు కొట్టారు రేవంత్ అన్న అదిష్టానం మిమ్మల్ని తిట్టినా ఇంకా బుద్ధి వస్తలేదు మీకు ఈ హైడ్రాను బంద్ చేయండి మూసి ప్రక్షాళన బంద్ చేయండి మూసి ప్రక్షాళన మీద అఖిలపక్షం తో కమిటీని వేయండి.

## బీసీ కుల వృత్తుల్లో నైపుణ్యం పెంచి జీవనోపాధి పెంపొందించేలా ఆర్థిక చేయూత..



అమరావతి: అమరావతిలో బీసీ సంక్షేమ శాఖలో కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలుపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సీడ్ పథకం అమలు చేస్తున్నామన్నామని తెలిపారు. ఏపీలో ఇప్పటికే 6 జిల్లాలో సీడ్ పథకం అమలు చేస్తున్నాం.. త్వరలో మిగిలిన 20 జిల్లాలో అమలు చేస్తామని మంత్రి చెప్పుకొచ్చారు. ఇక, సీడ్ పథకం కింద బీసీ- ఏలో ఉన్న సంచార జాతుల జీవన ప్రమాణాలు పెంచేలా నిర్ణయం తీసుకుంటాం.. అలాగే, 100 బీసీ హాస్టళ్లలో ఎస్ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని మంత్రి సవిత వెల్లడించారు. ఇక, బీసీ హాస్టళ్లను తరుచూ విజిట్ చేయాలని జిల్లా అధికారులకు మంత్రి సవిత ఆదేశాలు జారీ చేశారు. బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా అన్ని కాంపిటీటివ్ పరీక్షలకు శిక్షణ ఇస్తామని అన్నారు. ఇక, బీసీ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. అలాగే, బీసీ కులాల వృత్తుల్లో నైపుణ్యం పెంచి జీవనోపాధి పెంపొందించేలా వారికి ఆర్థిక చేయూత అందిస్తామన్నారు. ప్రతి ఒక్కరు ఆర్థికంగా ఎదిగేలా ఈ ప్రభుత్వం చర్యల తీసుకుంటుందని చెప్పారు.

నేటి శుభోదయ తెలుగు దినపత్రిక
శుక్రవారం - 04 - అక్టోబర్ - 2024

# దుర్గమ్మకు రూ.2.50 కోట్ల కిరీటం



పాలూరి వి.ఎ.వరప్రసాద్ **(నేటి శుభోదయ):** నవరాత్రుల వేళ విజయవాడ కనకదుర్గమ్మకు ఓ అజ్ఞాత భక్తుడు రూ.2.50 కోట్ల విలువైన కిరీటాన్ని సమర్పించారు. బంగారం, వజ్రాలతో దీనిని తయారు చేయించినట్లు పాలకమండలి సభ్యులు తెలిపారు. నేటి నుంచి అమ్మవారు ఈ కిరీటాన్ని ధరించి భక్తులకు దర్శనమిస్తారని చెప్పారు. తొలిరోజున శ్రీబాలాత్రిపుర సుందరీ దేవిగా దుర్గమ్మ సాక్షాత్కరించారు.

# మానవత ఆర్థిక తోడ్పాటు





(కూకట్‌పల్లి) ప్రతినిధి,(సాధనాల వీరేంద్ర) **(నేటి శుభోదయ):** మానవత ఆర్థిక తోడ్పాటు ఉయ్యూరు శాఖ మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ వారు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న బీటెక్ విద్యార్థినికి ఆర్థిక సహాయాన్ని అందించారు. కపిలేశ్వరపురం గ్రామం శివారులో నివసిస్తున్న పామర్తి శివ శంకరరావు, విజయలక్ష్మి దంపతుల కుమార్తె పామర్తి హరిత మంచి ర్యాంకుతో ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కాలేజీ లో ఉచిత సీటు సంపాదించింది. కాలేజీ హాస్టల్ లో ఉంచి చందివించేందుకు వారి కుటుంబ ఆర్థిక స్తోమత సరిపోనందున స్వచ్ఛంధ సంస్థల సహకారాన్ని కోరారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఉయ్యూరు శాఖ వారు స్పందించి పదివేల ఆర్థిక సహాయాన్ని అందించారు. పినమాల నాగ కుమార్ అధ్యక్షతన మానవత సేవా సంస్థ ఉయ్యూరు శాఖ చైర్మన్ కొలసాని రవి కుమార్ మరియు అధ్యక్షులు సాకి రాజేష్, ఉపాధ్యక్షులు పారుపూడి శివ కృష్ణ, మహంకాళి పవన్ ఫణి కుమార్ చేతుల మీదుగా 10,000/- ఆర్థిక సహకారాన్ని అందించారు.

## చికిత్స కోసం 2 లక్షల 50 వేల ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి – దుద్దిల్ల శ్రీధర్ బాబు..,




పెద్దపల్లి, మంథని(నేటి శుభోదయ): పెద్దపల్లి జిల్లా మంథని మండలం లోని నాగేపల్లి గ్రామానికి చెందిన కొలకాని పద్మ బ్లడ్ ఇన్ఫెక్షన్ కు సంబందించి నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతూ సహాయం కొరకు రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు తెలుపగా వెంటనే సిఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం పద్మ కు 2 లక్షల 50 వేల ఎల్ఓసి మంజూరు చేయించి తన సహాయకులతో హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యునికి అందజేయడం జరిగింది. ఆపదలో అండగా నిలిచి సహాయం చేసిన మంత్రికి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలిపారు.

## శ్రీ దేవి శరన్నవరాత్రుల సందర్భంగా పెద్దమ్మతల్లి పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేశ్వర్ యాదవ్, అక్టోబర్ 03 (నేటి శుభోదయ): పాల్వంచ మండల పరిధిలోని జగన్నాథపురం శ్రీ కనకదుర్గ దేవాలయం (పెద్దమ్మతల్లి గుడిలో) శ్రీ దేవి శరన్నవరాత్రుల సందర్భంగా గురువారం జరిగిన ప్రారంభ పూజల్లో డి సి ఎం ఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవాలయం కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆధ్వర్యంలో పూజారులు కొత్వాల ను పూలమాల, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు బరపటి వాసుదేవరావు, పెద్దమ్మతల్లి దేవస్థానం మాజీ డైరెక్టర్లు ఎస్విికె ఆచార్యులు, చింతా నాగరాజు, గంధం వెంగళరావు, కాంగ్రెస్ నాయకులు వై. వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, సందు ప్రభాకర్, గంధం నర్సింహారావు, బాదర్ల జోషి, గంధం సతీష్, అజ్మీరా రమేష్, బానోత్ బాలాజీ, ఉడుగుల రాము, బండి ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభంయిన దసర శరన్నావరాత్రి ఉత్సవాలు



దమ్మపేట (నేటి శుభోదయ): స్థానిక మండల కేంద్రం లో దేవి శరన్నావరాత్రి ఉత్సవాలు గాంధీ బొమ్మ సెంటర్, డిఎంఆర్ కాంప్లెక్స్, మార్కెట్ యార్డ్, బాలాజీ నగర్ ల నందు ఉత్సవాలు ఘనంగా ప్రారంభం అయినవి మొదటి రోజు అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవి అలంకారం లో భక్తుల కు దర్శనం ఇచ్చారు..

# ఆరంభమైన అమ్మవారి పండుగ

### దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ఆరంభం



ఖమ్మం(**నేటి శుభోదయ**): నగరంలో పలుకూడల్లలో ఉత్సవ మండపాలను ఏర్పాటు చేసి అమ్మవారి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. గాంధీ చౌక్ లోని ఉమెన్స్ కాలేజీ సమీపంలో మెగా డైమండ్ యూత్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు . ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు , 3 టౌన్ ఏరియా కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో దుర్గమ్మ తల్లిని దర్శించుకుంటే జీవితం తరిస్తుందని అమ్మవారి భక్తుల నమ్మకమని తిలక్ తెలిపారు. అమ్మవారి పూజలో భక్తకోటి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



దేవీ నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారు ఆయా రోజుల్లో ప్రత్యేక అలంకరణలతో దర్శనమిస్తారని ,పవన్ శర్మ , తెలిపారు. బాల త్రిపుర సుందరి దేవి, గాయత్రీ దేవి, అన్నపూర్ణాదేవి, లలిత త్రిపుర సుందర దేవి, మహా చండీ దేవి, మహాలక్ష్మి దేవి, సరస్వతి దేవి, దుర్గాదేవి , మహిషాసుర మర్ధినీ దేవి, రాజరాజేశ్వరి దేవి రూపాల్లో అమ్మవారు దర్శనమిస్తారని పవన్ శర్మ , తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడెపు నాగరాజు ,పిల్లుట్ల వెంకన్న , కన్నన్ సర్వం శీతాళం సత్యసాయి నాయుడు , కుమ్మరి కుంట్ల వంశీ , సీతారాములు , వెచ్చా కృష్ణ , కురివెళ్ల వేణుగోపాల్ , బానోతు రవి , మారోజు నాగచారి , గరిడేపల్లి రాజేష్ , వంగవీటి శబరినాథ్ తదితరులు పాల్గొన్నారు .

# స్పెషల్ కంపెయిన్ 4.0 రెండవ దశ కార్యక్రమంను ప్రారంభించిన కొత్తగూడెం ఏరియా జిఎం షాలెం రాజు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్ (నేటి శుభోదయ) అక్టోబర్ 03: సెక్రటరీ మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆదేశానుసారం సింగరేణి వ్యాప్తంగా స్పెషల్ కంపెయిన్ 4.0 రెండవ దశ కార్యక్రమంను నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా గురువారం కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ ఎస్.బి.ఐ బ్యాంక్ లైన్ నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ సి ఎండి ఎన్ బలరాం దిశా నిర్దేశాలతో సింగరేణి వ్యాప్తంగా ఈ నెల సెప్టెంబర్ 16 వ తేదీ నుండి సెప్టెంబర్ 30 వ తేదీ వరకు ప్రిపరేటరీ ఫేస్ (సన్నాహక దశ) స్వచ్ఛతా పై వివిధ కార్యక్రమానికి పిలువు నిచ్చారని అందులో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని అన్ని గనులు, డిస్పెంసరీలలో,డిపార్ట్మెంట్లలో, ఆఫీసులలో స్వచ్ఛత, పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య




ఉద్దేశం క్లీన్లెస్ ఆఫ్ సైట్స్ ఫర్ స్పేస్ మేనేజ్మెంట్ అండ్ బ్యూటిఫికేషన్ ఆఫ్ ఆఫీసెస్ అని తెలియజేసారు. అనంతరం అక్టోబర్ మాసం 2వ తేదీ నుండి 31వ తేదీ వరకు ఇంప్లిమెంటేషన్ పేస్ (ఆచరణ దశ) గా వివిధ స్వచ్ఛత కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు అందులో భాగంగా గురువారం రుద్రంపూర్ ఎస్.బి.ఐ బ్యాంక్ లైన్ నందు ఈ స్వచ్ఛత కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అధికారులు అందరితో కలిసి పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. అలాగే అందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వారి ఇంటి యందు, పనిచేసే స్థలాలు, కార్యాలయాల యందు , చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెట్లను పెంచాలని తద్వారా పర్యావరణమును సమతుల్యం అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా పని వద్ద, ఇంటి వద్ద పరిశుభ్రత పాటించాలని, ప్లాస్టిక్ నివారణ, ప్రచారము వంటి మొదలుగు స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. స్వచ్ఛత గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి యూనియన్ ప్రతినిధి వీరయ్య, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, జిఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీ సిహెచ్ సాగర్, ఎస్ ఓ టు జిఎం జీవి కోటిరెడ్డి, ఎజిఎం (సివిల్) సిహెచ్ రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, అధికారులు ఎస్. సదానందం, ఎన్.యోహాన్, ఎం.మురళి, అచ్యుతరామయ్య, బి మాధవ్, కే.శేషశ్రీ, బి.తౌర్య ఇతర అధికారులు, కాంట్రాక్ట్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంతమైన వాతావరణంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి....

### సీపీ, ఎం శ్రీనివాస్ ఐపీఎస్....




పెద్దపల్లి**(నేటి శుభోదయ):** పెద్దపల్లి జిల్లా రామగుండము కమీషనరేట్ పరిధిలో మొత్తం దుర్గామాత విగ్రహాలు (566) ఏర్పాటు చేయడం జరిగింది. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో దుర్గామాత ప్రతిష్టించాలనుకునే వారు సంభందింత పోలీస్ స్టేషన్ నుండి అనుమతి తీసుకోవాలి. దుర్గామాత విగ్రహాల కమిటీ మెంబర్ల పేర్లు అడ్రస్, సెలఫోన్ నంబర్లు పోలీసు స్టేషన్ లో ఇవ్వాలి. ఎలక్ట్రిసిటి డిపార్ట్మెంట్ వారి పర్మిషన్ తీసుకుని కరెంటు వాడాలి. దుర్గామాత మండపం రోడ్డు ప్రక్కన గాని ఖాళీ స్థలంలో గాని నిర్మించుకోవాలి.ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా చూడాలి. మండపాల వద్ద సత్ప్రవర్తన కలిగిన వాలంటీర్లను నియమించాలి. విగ్రహాలు ఏర్పాటు చేసిన వారు మండపాల వద్ద విధిగా ఒకటి లేదా రెండు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. అగ్ని ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. భక్తులకు, ప్రజలకు ఇబ్బంది కలుగకుండా భక్తికి సంబంధించిన పాటలు మాత్రమే వేయాలి. దుర్గామాత మండపాలు యొక్క విగ్రహ ప్రతిష్ట నుండి మొదలుకొని నిమజ్జనం వరకు సంబంధిత ఆర్గనైజర్స్ పూర్తి భద్యత వహించవలెను. నిమజ్జనం కొరకు ఏ రోజు ఎక్కడికి ఏ మార్గం ద్వారా తీసుకువేల్తారు అనే సమాచారం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ముందుగానే తెలుపండి. పెద్దలు నిర్ణయించిన తేదీ లోపల నిమజ్జనం పూర్తి చేయాలి. మండపాల వద్ద కొత్త వ్యక్తులు సంచరించినచో మరియు ఎటువంటి చిన్న సమాచారం ఉన్నా మీ దగ్గరలోని పోలీసులకు తెలుపండి లేదా డయల్ 100నంబర్ కు ఫోన్ చేసి తెలుపగలరు. దుర్గామాత మండపము వద్ద బ్యారికేటింగ్ కట్టాలి. రెచ్చగొట్టే పోస్టర్లు గాని, బ్యానర్లు గాని, కరపత్రాలను గాని పంచకూడదు, అంటించకూడదు. సోషల్ మీడియాలో వచ్చే అనవసర వదంతులను, పుకార్లు నమ్మరాదు. దుర్గ మాత విగ్రహాలు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో షీ టీం సిబ్బంది మాఫ్టీ లో గమనిస్తూ ఉంటారు. గ్లూకోస్ పెట్రో కార్స్ మరియు నైట్ పెట్రోలింగ్ అధికారులు విగ్రహాలు ఏర్పాటు చేసిన ప్రాంతాలను అధికారులు సందర్శిస్తుంటారు. ప్రజల సౌకర్యం కొరకు పోలీసు నిఘా, భద్రత ఏర్పాటు చేయడం జరిగినది నిర్వాహకులు మరియు ప్రజలు పోలీస్ వారి సలహాలు సూచనలు పాటిస్తూ ప్రశాంతంగా దుర్గామాత పండుగ మరియు నిమజ్జనం జరుపుకోవాలని సీపీ ఎం శ్రీనివాస్ సూచించారు.

## సత్య వైభవ్ హొటల్ అధినేత ప్రతాపని శైలజ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు





ఖమ్మం**(నేటి శుభోదయ):** రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బతుకమ్మ వేడుకల్లో భాగంగా సత్య వైభవ్ హొటల్ అధినేత ప్రతాపని శైలజ ఆధ్వర్యంలో ఖమ్మం రిక్కా బజార్ సెంటర్ వారి స్వగృహంలో ఘనంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు . చిన్నా పెద్దా తేడా లేకుండా మహిళలంతా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆడుతూ సందడి చేశారు . ఈ కార్యక్రమంలో దేవరశెట్టి శైలజ , కొల్లూరు ఉష , సుగ్గల వాసవి , కండి శ్రీలక్ష్మి భవాని , శ్రీరంగం సచరిత , యక్కల కన్య , బోనగిరి పద్మ , బోనగిరు పుష్ప , ప్రసన్న తదితరులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా ప్రతాపని శైలజ మాట్లాడుతూ ప్రతి దేవుడిని పూలతో పూజిస్తాము కానీ ఇక్కడ పూలనే భగవంతుడు గా చేసి పూజ చేసి వేడుక ప్రపంచంలో మన తెలంగాణ పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు .

## జగన్మాత దయ వుంటే లోకమంతా సుభిక్షం

### రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్ (నేటి శుభోదయ) అక్టోబర్ 02: అమ్మల కన్న అమ్మ పెద్దమ్మ జగన్మాత దయ వుంటే లోకమంతా సుభిక్షంగా ఉంటుందని డి సి ఎం ఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన మండపాల్లో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాల్లో కొత్వాల పాల్గొన్నారు. గురువారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పాత పాల్వంచ మైసమ్మతల్లి ప్రాంగణంలో, సంజయ్ నగర్ మహాలక్ష్మమ్మతల్లి దేవాలయంలో, జ్యోతి నగర్ అమ్మవారి దేవాలయంలో, బొల్లోరిగూడెం శ్రీ లలిత కామేశ్వరిస్వామి దేవాలయంలో, రామాలయం వద్ద, చాకలి బజార్ లో ఏర్పాటు చేసిన విగ్రహ ప్రతిష్టాల్లో కొత్వాల పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అమ్మ దయ వుంటే అంతా శుభమే జరుగుతుందని అన్నారు. నిత్యం అమ్మవారిని కొలిస్తే ప్రాంతమంతా సస్యశ్యామలమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు ఎస్ వి ఆర్ కె ఆచార్యులు, చింతా నాగరాజు, వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, అశ్విన్, హర్షవర్ధన్, బాడిశ శంకర్ రావు, సురేష్, యశ్వంత్, కంచర్ల బాలకృష్ణ, సునీల్, మసనం శరత్, వంగా రమేష్, కిరణ్, మల్లేష్, ధర్మరాజుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామగిరి గ్రామంలో ప్రారంభం అయిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

### ప్రత్యేక పూజలుతో అమ్మవారి ఉత్సవ విగ్రహ ప్రతిష్ఠ






వి.ఆర్.పురం,ప్రతినిధి (నేటి శుభోదయ)అక్టోబర్3:- మండలంలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం అయిన శ్రీ సుందర సీతారాములవారి సన్నిధిలో,శ్రీరామగిరిగ్రామంలోగల స్వామివారి ఆలయ ప్రాంగణంలో ని,కళ్యాణమండపంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం ప్రారంభం అయ్యాయి. శ్రీరామగిరి శ్రీసుందర సీతారామ చంద్రస్వామివారి,ఆలయ అర్చకులు సౌమిత్రి పురుషోత్తమాచార్యులు,వేదమంత్రాలతో దేవి దుర్గాభవాని అమ్మవారి ఉత్సవ విగ్రహం నెలకొల్పి ప్రతిష్ఠించారు. ఈకార్యక్రమంలో గురుభవాని భవానీలు గ్రామపుర ప్రముఖులు, పెద్దలు,అమ్మవారి ఉత్సవ కమిటీ సభ్యులు,నిర్వాహక బృందం గ్రామ యూత్ పాల్గొన్నారు.ఆలయం ఎదుట చూడ ముచ్చటగా బతుకమ్మ ప్రతిమను మహిళలు నెలకొల్పారు.భక్తులు అమ్మవారికి కుంకుమపూజలు,ప్రత్యేక పూజలు, నిర్వహించారు.

# గేదెల మంగమ్మ అనే నేను

### నో పెన్షన్.. భర్త మరణించి ఏడేళ్లు..

### ఎమ్మెల్యే చొరవతో సర్టిఫికెట్ మంజూరు



వి.ఆర్.పురం,ప్రతినిధి (నేటి శుభోదయ)అక్టోబర్ 3:- భర్త మరణించి ఏడేళ్లైనా "నో పెన్షన్," స్థానిక రంపచోడవరం,నియోజకవర్గ శాసనసభ్యురాలు మిరియాల శిరీషా దేవి,వద్ద గేదెల మంగమ్మ "అనునేను" నాకు పెన్షన్ అప్లై చేయడానికి కుల ధ్రువీకరణ పత్రం లేదు.ఆధాయం సర్టిఫికెట్ లేదని,బి.సీ.కాలనీకి చెందిన గేదెల మంగమ్మ రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి, ఇటీవల మండలపర్యటనలో ఉండగా తనకు క్యాస్ట్,ఇన్కమ్,సర్టిఫికెట్ రావటంలేదని,నాభర్త చనిపోయి ఏడు సంవత్సరాలు అవుతుంది పెన్షన్ అప్లై చేయడానికి ఇబ్బందిగా ఉందని సమస్య చెప్పగా!వెంటనే స్పందించిన,శాసనసభ్యురాలు,మిరియాల శిరీషాదేవి,మండల తాసిల్దార్ కి విషయాన్ని చెప్పగా! ఈరోజు ఆమెకి కాస్ట్, ఇన్కమ్, సర్టిఫికెట్లు అందజేయడం జరిగిందని,మీడియా కు,బాధితురాలు తెలిపారు.నియోజకవర్గ శాసనసభ్యురానికి రుణపడి ఉంటానని పేదరాలైన నాపై ఎమ్మెల్యే చూపిన చొరవ మరువలేనని ఆనందం వ్యక్తం చేశారు.మండల తహసిల్దార్ ఎస్. సుబ్బారావు,చేతుల మీదగా ఆమెకు అందజేయడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలోజడ్పీ.టి.సి,వాళ్ళరంగారెడ్డి,మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్ రావు,రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ బొర్రా నరేష్ కుమార్,కోట్లబాలయ్య,బీరక సూర్యప్రకాశ్రావు,రంగాచారి,మరిడి తదితరులు పాల్గొన్నారు.



## మున్నూరు కాపు లకునిత్యావసర వస్తువుల ను పంపిణీ చేసిన ఆర్జేసి కృష్ణ



ఖమ్మం(**నేటి శుభోదయ**): ఇటీవల సంభవించిన వరదల కారణం గా సర్వస్వం కోల్పోయిన మున్నూరు కాపు కులస్తుల కు తన ఆధ్వర్యం లో అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ సమకూర్చి న నిత్యావసర




వస్తువులను మున్నూరు కాపు సంఘం ప్రముఖులు గుండాల కృష్ణ గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపు కులస్తులు సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. మున్నూరు కాపు కులస్తులు బీసీ కులాల వారిని కూడా కలుపుకొని కులస్తుల అభివృద్ధి కి పాటుపడాలని అన్నారు. సమస్యలతో వచ్చే కులస్తుల కు అండగా నిలవాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ చైతన్యం పెంపొందించుకుని సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా ఎదురయ్యే అసమానతలను ఎదురించి ముందడుగు వేయాలని అన్నారు. కులబాందవులకు తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్ల వేళలా సిద్ధంగా ఉంటానని చెప్పారు. కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ మెంతుల శ్రీశైలం, కార్పొరేటర్లు తోట గోవిందమ్మరామారావు, మాటేటి అరుణనాగేశ్వర రావు, బి ఆర్ ఎస్ నాయకులు కనకం భద్రయ్య, కనకం జనార్ధన్, బి ఆర్ ఎస్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మాటేటి కిరణ్, యర్రా అప్పారావు, బిజెపి నాయకులు జంగిలి రమణ తదితరులు పాల్గొన్నారు

## సిఎంఆర్ కుంభకోణంపై సిబిసిఐడి విచారణ జరిపించాలి

### సిపిఐ డిమాండ్



ఖమ్మం(**నేటి శుభోదయ**): సిఎంఆర్ రైస్ కుంభకోణంపై సిబిసిఐడి విచారణ నిర్వహించి దోషులను కఠినంగా శిక్షించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఖమ్మం జిల్లా సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ గురువారం పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో సిఎంఆర్ రైస్ విషయంలో అధికారులు రైస్ మిల్లర్లు కుమ్మకై రూ. 400 కోట్ల ప్రజా ధనాన్ని మింగేశారని ఆయన ఆరోపించారు. లేవి విషయంలో ప్రతి ఏడాది వందల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తీసుకుని -ఎగవేతకు పాల్పడుతున్న ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. అధికారులు, మిల్లర్లు కుమ్మక్కవుతున్న ప్రభుత్వం ఉదాసీన వైఖరిని అవలంభిస్తుందని ప్రసాద్ తెలిపారు. సామాన్యుల విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరించే -అధికార యంత్రాంగం మిల్లర్ల విషయంలో ఎందుకు అలసత్వం వహిస్తుందని ప్రశ్నించారు. కొందరు మిల్లర్లు సంపన్నుల -విషయంలో ప్రభుత్వం సాగిల పడుతుందని వారు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేసిన పట్టించుకునే స్థితిలో లేదని ఆయన ఆరోపించారు. లేవి బియ్యం విషయంలో మిల్లర్లకు సానుకూలంగా పెద్ద మొత్తం ప్రజల సొమ్మును చెల్లిస్తున్నారని దీని వెనుక పెద్ద కుంభకోణం దాగి ఉందని దశాబ్ద కాలంగా సాగుతున్న ఈ కుంభ కోణానికి సంబంధించి సిబిసిఐడి చేత విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు తగు రీతిలో స్పందించకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామన్నారు. అవినీతికి పాల్పడిన రైసు మిల్లుల ఎదుట కూడా ఆందోళన చేపడతామని ఆయన తెలిపారు.

## జైపాల్ రెడ్డి మాతృమూర్తి మరణం.. నివాళులర్పించిన డోకూరు ప్రభాకర్ రెడ్డి

### పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు





రంగారెడ్డి (**నేటి శుభోదయ**): జిల్లా తలకొండపల్లి మండలం జూలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జైపాల్ రెడ్డి మాతృమూర్తి మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకుర్ ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, తపనపల్లి మండల్ మాజీ ఎంపీపీ రఘు రాములు, ఖానాపూర్ మాజీ సర్పంచ్ వెంకట్ రామ్ రెడ్డి, ఎండి అజీమ్, ఎండి అరీఫ్, చెన్నకేశవులు, తిరుపతి రెడ్డి, రాజేందర్ రెడ్డి, రాములు గారు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఐటి మంత్రి శ్రీధర్ బాబు చిత్ర పటానికి పాలాభిషేకం




ముత్తారం మండల ప్రతినిది(**నేటి శుభోదయ**): ముత్తారం మండలం దర్యాపూర్ గ్రామాన్ని హెల్త్ ప్రొఫైల్ డిజిటల్ కార్డు ఇంటింటికి ఫైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసినందుకు గురువారం ఉదయం ధర్యాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ముత్తారం మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖామంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్ర పటానికి పాలాభిషేకం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దర్యాపూర్ గ్రామానికి సంబంధించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ శుభకార్యాలలో పాల్గొన్న సీఎల్,శ్రీనివాస్ యాదవ్



తలకొండపల్లి(**నేటి శుభోదయ**): రంగారెడ్డి జిల్లా కేశంపేట మండల కేంద్రంలోని అశోక్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో తలకొండపల్లి మండలం చంద్రధన బీ.ఆర్.ఎస్ నాయకుడు ఆవుల బాలకిష్టయ్య యాదవ్ కుమారుడి నిశ్చితార్థ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కల్వకుర్తి నియోజకవర్గ బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్,శ్రీనివాస్ యాదవ్ హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తలకొండపల్లి చౌరస్తా వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో చీపునుంతల గ్రామ గుజ్జుల కుమార్ చిన్నారుల నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి దివించారు.... ఈ కార్యక్రమంలో యాదయ్య యాదవ్, బాలకుమార్ గౌడ్, మల్లేష్ యాదవ్, జంగయ్య గౌడ్, శేఖర్ యాదవ్, శేఖర్ గౌడ్, రమేష్, కృష్ణ, శ్రీను, గణేష్, రాజు, మల్లేష్, శ్రీను, జైపాల్, శేఖర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు..

# అధైర్య పడొద్దు!సమస్యకు పరిష్కారం దొరుకుతుంది

## తెలుగుదేశం పార్టీ




వి.ఆర్. పురం,ప్రతినిధి (నేటి శుభోదయ) అక్టోబర్3:-అధైర్య పడొద్దు సమస్యకు పరిష్కారం దొరుకుతుందని జడ్పీ.టి.సి వాళ్ళ రంగారెడ్డి,మాజీ జడ్పీ.టి.సీ.ముత్యాల రామారావు, అన్నారు. గురువారం, వడ్డీగూడెం గ్రామ పంచాయితీలో గల వి.ఆర్. పురం, మరియు బీ.సీ కాలనీ, గ్రామాల బాధితుల కుటుంబాలకు



జీవనభృతికోసం బాదితులు తరుపున నాయకులు గురువారం మండల తహసీల్దార్ సుబ్బారావును కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వరదల్లో వర్షాలతో, నెలరోజులు పనులులేక అవస్తలు పడ్డ బాధిత గ్రామాల పేదలకు 4800/- జీవన భృతి అందే విదంగా చూడాలని నాయకులు వినతి పత్రంలో పేర్కొన్నారు. తక్షణం జిల్లా ఉన్నతాధికారులు స్పందించి 4800/- రూపాయలు జీవనభృతి, అన్ని గ్రామాల కుటుంబాలకు ఇవ్వాలని ప్రభుత్వం తరుపున వారు అధికారులను కోరారు. ప్రభుత్వం అందరినీ ఆదుకుంటుందని అధైర్య పడవద్దని భరోసాఇచ్చారు.

### ఉన్నతాధికారులకు తెలియజేస్తా

### తహసీల్దార్ ఎస్.సుబ్బారావు:-

దీనిపై తహసీల్దార్ సుబ్బారావు మాట్లాడుతూ ఈవిషయాన్ని పై అధికారులకు తెలిపి బాధిత కుటుంబాలకు న్యాయంచేసేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు వరద,వర్ష బాధితులకు న్యాయం చేసేందుకే ప్రయత్నం చేస్తానన్నారు. కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బొర్రా నరేష్ కుమార్,సీనియర్ నాయకులు బొర్రానరసింహారావు,ఐ.టి.డి.పి మండల కన్వీనర్ ముత్యాల సిద్ధార్థ,మాజీ సొసైటీ చైర్మన్ ముత్యాల చంద్రశేఖర్,విద్యా కమిటీ చైర్మన్ ముత్యాల శంకరరావు,నాయకులు బొర్రా సూరిబాబు, బొర్రాఆది,తదితరులు పాల్గొన్నారు.

# ఏ.ఎస్.డి.ఎస్,సంస్థ ఆధ్వర్యంలో....

### ప్రభుత్వ పథకాలపై అవగాహన...

### ఏ.ఎస్.డి.ఎస్,సంస్థ చైర్మన్ ఉండవల్లి గాంధీబాబు

వి.ఆర్.పురం(ప్రతినిధి(నేటిశుభోదయ)అక్టోబర్3:- ఏ.ఎస్.డి.ఎస్, సంస్థ ఆధ్వర్యంలో, ప్రభుత్వపథకాలపై అవగాహన, శిక్షణా తరగతులు, నిర్వహిస్తున్నామని,ఏ.ఎస్.డి.ఎస్,సంస్థ చైర్మన్ఉండవల్లి గాంధీ బాబు, తెలిపారు. గురువారం అల్లూరిసీతారామరాజుజిల్లా,



వి.ఆర్.పురం, మండలం రేఖపల్లిలోని, ఏ.ఎస్.డి.ఎస్, సంస్థలో యూత్ కమ్యూనిటీ లీడర్స్, రెండురోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఈరోజు 40 గ్రామాల నుండి 80 మంది ఆదివాసి యువతి యువతలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా సంస్థ చైర్మన్ ఉండవల్లి గాంధీ బాబు,






మాట్లాడుతూ,ఈశిక్షణయొక్క ముఖ్యఉద్దేశం,గ్రామీణప్రాంతాల్లో ఉన్నటువంటి యువతీ,యువకులకు, ప్రభుత్వ పథకాలు,ఆన్లైన్ సిస్టం ద్వారా ఎలా అప్డేట్ అవ్వాలనేది వివరించడం జరిగిందని వివరించారు. తరువాత రామగోపాల్ రావు, ఆధార్ కార్డు ప్రాముఖ్యత,రేషన్ కార్డ్ ఆవశ్యకత, గ్రామీణ ఉపాధి హామీ పథకం లోని,డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ దాని ప్రాముఖ్యత,డెత్ సర్టిఫికెట్ యొక్క ప్రాముఖ్యత,నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రాముఖ్యత,మ్యుటేషన్ గురించి చర్చిస్తూ!మరణ ధ్రువీకరణ పత్రానికి, ఫ్యామిలీ ఆఫీడివిటి అవసరం లేదనిచెప్పారు. ఆర్.ఓ. ఎఫ్.ఆర్, పట్టాలగురించి వివరంగా చెప్పారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం,ఏ.పి.వో,చిరంజీవిరావు, మాట్లాడుతూ,జాబ్ కార్డ్ ద్వారా చేసే పనులు,పనికి దరఖాస్తు చేసుకునే విధానం,చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం మేనేజర్ శ్రీసాయి చైతన్య,ఎన్.ఎఫ్, పుట్టి మీనా, కోఆర్డినేటర్ పులి శివశంకర్, మరియు ఏ.ఎస్.డి.ఎస్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్సీపీ పార్టీ ఆధ్వర్యంలో ఉత్తమ బతుకమ్మలకు బహుమతుల ప్రదానం

పెద్దపల్లి జిల్లా(**నేటి శుభోదయ**): గోదావరిఖని పవర్ హౌస్ కాలనీలో మరియు మేడిపల్లి గ్రామంలో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ఆధ్వర్యంలో బుదవారం రాత్రి ఎంగిలి పూల బతుకమ్మ పండుగ సందర్భంగా ఉత్తమ బతుకమ్మలకు, ఉత్తమ గాయని, ఉత్తమ సాంప్రదాయ అలంకరణ విభాగాలలో బహుమతులను ప్రధానం



చేశారు. ఈ కార్యక్రమాలకు ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



మేకల శ్రీధర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మేకల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాదించే పెద్ద పండుగని, మహిళలందరి పండుగ బతుకమ్మ అని, అందరూ సంతోషంగా ఆడుకోవాలని, మహిళలు ఉత్సాహభరితంగా పండుగ జరుపుకోవాలనే ఉద్దేశంతో బహుమతులను అందజేస్తున్నామని అన్నారు. తెలంగాణ మహిళా మిత్ర స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. పవర్ హౌజ్ కాలనీలో ఉత్తమ బతుకమ్మ ప్రథమ బహుమతి పెసరి భారతి, ద్వితీయ బహుమతి రాసూరి లక్ష్మీ, ఉత్తమ గాయనీ కందుకూరి లక్ష్మమ్మ, ఉత్తమ సంప్రదాయ అలంకరణ సీనియర్ విభాగంలో గాదం రాద, జూనియర్ విభాగంలో ఆర్.ఆద్విక లు బహుమతులు గెలుచుకున్నారు. మేడిపల్లి గ్రామంలో ఉత్తమ బతుకమ్మ ప్రథమ బహుమతి గొల్లపల్లి లక్ష్మి, ద్వితీయ బహుమతి మామిడాల లత, తృతీయ బహుమతి దోనూరి జానకి లు గెలువగా, ఉత్తమ గాయనీ మడ్డి కవిత, ఉత్తమ సాంప్రదాయ అలంకరణ సిరి మహాలక్ష్మీ లు బహుమతులను గెలుపొందారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాల్లు దక్కుమల్ల సరిత లక్ష్మి, మేడగోని స్వప్న గౌడ్, మడ్డి అంబిక, రమణ, పిట్టల చంద్రకళ, గొల్లపల్లి విజయ, ఎన్సీపీ పార్టీ నాయకులు చెన్నూరి నాగరాజు, మొలుగూరి మహేష్, కుమ్మరి నాగార్జున, పొడిషెట్టి మణిదీప్ లతో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముత్తారం లో ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



ముత్తారం మండల ప్రతినిది(**నేటి శుభోదయ**): ముత్తారం మండల కేంద్రంలో భక్తాంజనేయ స్వామి గుడి ఆవరణలో దసరా శరనవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి ప్రతిష్టాపన వేద మంత్రాలతో ఘనంగా జరిగింది. మొదటి రోజు అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో దర్శనమిచ్చారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ప్రశాంత్ ,రజినీకాంత్, సాయికిరణ్, అంజి ప్రసాద్, విగ్రహ దాత గాదం సుజాత సంజీవ్ మరియు భక్తులు పాల్గొన్నారు.

## గ్యాస్ సబ్సిడీ పత్రాల పంపిణీ...

### డీలర్ వెంకటేశం....




పెద్దపల్లి, మంథని(**నేటి శుభోదయ**): మంథని మండలం పుట్టపాక గ్రామంలో గురువారం రోజున లబ్ధిదారులకు గ్యాస్ సబ్సిడీ పత్రాలు డీలర్ వెంకటేశం ఆధ్వర్యంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఐలి శ్రీనివాస్ ,గ్రామ శాఖ అధ్యక్షుడు చాట్లపల్లి సంతోష్, ఉపాధ్యక్షుడు ఎడ్ల శ్రావణ్ నాయకులు కలువల రాజేశం,సవాయి గట్టయ్య,కన్నూరి రవి, మహిళ అధ్యక్షురాలు ఎండి హుస్సేన్ బి, గ్రామ ప్రజలు సబ్సిడీ పొందిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 8వ కాలనీలో సీసీ రోడ్డు శంకుస్థాపన



(**నేటి శుభోదయ**): 8వ కాలనీలో తెలంగాణ ఏటీఎం చౌరస్తా నుండి ఆటో ట్రాలీ అడ్డ వరకు సిసి రోడ్డు నిర్మాణం కోసం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు సింగరేణి ఆధ్వర్యంలో సిసి రోడ్డు శంకుస్థాపనచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో...మారెల్లి రాజిరెడ్డి, గుండెటి రాజేష్,మార్క రాజు, తిరుపతి రెడ్డి,సారయ్య నాయక్ మెతుకు అవినాష్,రాకెశ్,అప్సర్,దేవయ్య,నారాయణ రెడ్డి, తిరుపతి, పాల్గొన్నారు.

## క్రీడలు ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

### డాక్టర్ అంకిత్ ఏ గురు



జడ్చర్ల(**నేటి శుభోదయ**): ఏ.సి.సి సిమెంట్ వారి ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని క్రికెట్ అకాడమీ క్రీడా ప్రాంగణంలో ఇంజనీరింగ్ క్రీడా కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంజనీర్లు మరియు వారి కుటుంబ సభ్యులతో హాజరై క్రికెట్ , క్యారమ్, చెస్, మరియు ఇతర క్రీడా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్చర్ల ఏ గుర ఫ్రైమ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అంకిత్ ఏ గురు హాజరయ్యారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని , కలిగిస్తాయని అన్నారు. ఈ ఆధునిక కాలంలో పిల్లలకు రోజువారి జీవితంలో చదువుతో పాటు క్రీడల కు సమయం కేటాయించే విధంగా అలవాటు చేయాలని . దీని ద్వారా పిల్లల్లో ఎదుగుదల, మానసిక ఉల్లాసం , ఎముకల దూరంగా తయారవుతాయని మరియు నైపుణ్యం ఎంతో వృద్ధి చెందుతాయని అన్నారు. ఈ సందర్భంగా ఇంజనీర్ మాట్లాడుతూ ఈ క్రీడా కార్యక్రమానికి జడ్చర్ల ఏ గురు ఫ్రైమ్ హాస్పిటల్ నుండి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఇంజనీర్లు అందరూ కలిసి డాక్టర్ అంకిత్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏ.సి.సి.సి సిమెంట్ , అంబుజా సిమెంట్ ఇంజనీర్లు వారి కుటుంబ సభ్యులు, ఏ గురు హాస్పిటల్ సిబ్బంది డాక్టర్ టి. చంద్రకళ , మోనాలిసా, శివలీల, భవాని తదితరులు పాల్గొన్నారు.



## బాలా త్రిపుర సుందరిగా దుర్గామాత అమ్మవారు

### ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో మొదలైన దుర్గామాత అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు





రాథోడ్(**నేటి శుభోదయ**): బోనకల్ , అక్టోబర్ 03 :- బోనకల్ మండల కేంద్రంలోని బోనకల్ మండల మాజీ జెడ్పిటిసి బానోతు కొండ కాంప్లెక్స్ రోడ్లో ఎస్టి కాలనీ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు. మొదటిరోజు బాలా త్రిపుర సుందరి వేషాధారణలో అమ్మవారిని అలంకరించారు. పూజా కార్యక్రమంలో మాలోతు శ్రీను- బుజ్జి దంపతులు వారి కుమారుడు గోపి ఎంతో భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కమిటీ వారికి అమ్మవారి విగ్రహాన్ని సైతం వారు బహుకరించారు. తొలి రోజు మాజీ జెడ్పిటిసి బానోతు కొండ అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం అమ్మవారికి భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటామని ఆయన తెలిపారు.

## యువత సేవాకార్యక్రమాల్లో పాలుపంచుకోవాలి

### మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



కేశంపేట(**నేటి శుభోదయ**): నేటి యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే ఎల్గనమోని అంజయ్య యాదవ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో గ్రామ యువ నాయకులు కానం ప్రేమ్ కుమార్ గౌడ్ దసరా కానుకగా చీరల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఆడపడుచులకు బతుకమ్మ చీరలు అందజేశారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ నేపథ్యంలో తెలంగాణ ఆడబిడ్డలను గౌరవించుకునే సాంప్రదాయం తెలంగాణలో తరతరాలుగా కొనసాగుతూ వస్తుందన్నారు. బతుకమ్మ పండుగ విశిష్టతను ప్రపంచానికి చాటిన ఘనత తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితకే దక్కుతుందని అన్నారు. నేటి యువత తన సంపాదనలో కొంతమేర సామాజిక కార్యక్రమాలకు వెతించాలని సూచించారు. కానం ప్రేమ్ కుమార్ గౌడ్ చేస్తున్న సేవా కార్యక్రమాల పట్ల అభినందించారు. రాబోయే రోజుల్లో గ్రామంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట సింగిల్విండో చైర్మన్ గంద్ర జగదీశ్వర్ గౌడ్, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ జెడ్పిటిసి పల్లె నర్సింగ్ రావు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరకాల లక్ష్మీనారాయణ గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి, మాజీ సర్పంచులు, శ్రీశైలం గౌడ్, ఆంజనేయులు, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు జమాల్ ఖాన్, మాజీ ఎంపిటీసీ రమాదేవి కోటేశ్వర్, నాయకులు యాదగిరిరావు, జగన్మోహన్ రెడ్డి ,భూపాల్ రెడ్డి, ఉదయ్ కుమార్ గౌడ్, శ్రీనివాస్, దశరథ్, శ్రీనివాస్ రెడ్డి, కుమార్ ,మురళీమోహన్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్ను ఢీకొన్న కారు.. భారీగా ట్రాఫిక్ జామ్



జీడిమెట్ల: పాలూరి వి.ఎ.వరప్రసాద్ (**నేటి శుభోదయ**): ఓ ఎలక్ట్రిక్ కారు అదుపు తప్పి బలంగా డివైడర్ను ఢీకొనడంతో కారులో ఉన్న వారికి గాయాలయ్యాయి. ఈ ఘటన నరసపూర్ క్రాస్ గడెంముట్టు వద్ద జరగడంతో భారీగా వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్ ఏర్పడింది. వెంటనే అప్రమత్తమైన జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేశారు.


## పెండింగ్ భూ సమస్యలు సకాలంలో పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్



పెద్దపల్లి జిల్లా ప్రతినిది(**నేటి శుభోదయ**): కాల్వ శ్రీరాంపూర్ మండలంలో పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ శ్రీరాంపూర్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి మండలంలో ఉన్న పెండింగ్ ధరణి సమస్యలు ,భూసేకరణ, వివిధ సర్టిఫికెట్ల జారి మొదలగు అంశాల పై రివ్యూ నిర్వహించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళిక ప్రకారం పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో అవసరమైన ధ్రువీకరణ చేపట్టి పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని అన్నారు మీసేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిశీలించి సంబంధిత సర్టిఫికెట్లు జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో మండల తహసిల్దార్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వారాహి డిక్లరేషన్




పాలూరి వి.ఎ.వరప్రసాద్ (**నేటి శుభోదయ**): సెప్టెంబర్ 03, 2024 1). ఏ మతానికి, ఏ ధర్మానికి భంగం వాటిల్లినా ఒకేలా స్పందించే విధంగా లౌకిక వాదాన్ని పాటించాలి. 2). సనాతన ధర్మ పరిరక్షణ కోసం, ఆ విశ్వాసాలకు భంగం కలుగజేసే చర్యలు అరికట్టడానికి దేశం మొత్తం అమలు అయ్యేలా ఒక బలమైన చట్టం అవసరం ఉంది. దాన్ని తక్షణమే తీసుకురావాలి. 3). సనాతర ధర్మ పరిరక్షణ కోసం తీసుకువచ్చే చట్టాన్ని అమలు చేసేలా జాతీయ, రాష్ట్ర స్థాయిలో 'సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు' ఏర్పాటు కావాలి. 4). సనాతన ధర్మ పరిరక్షణ బోర్డుకు ప్రతి ఏటా నిధులు కేటాయించాలి. 5). సనాతన ధర్మాన్ని కించపరచి, ద్వేషం చిందించే వ్యక్తులకు, వ్యవస్థలకు సహాయ నిరాకరణ జరగాలి. 6). ఆలయాలలో నిత్యం జరిగే నైవేద్యాలు, ప్రసాదాలలో వినియోగించే వస్తువుల స్వచ్ఛతని ధృవీకరించే విధానాన్ని తీసుకురావాలి. 7). ఆలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలుగా మాత్రమే కాదు, విద్యా కేంద్రాలుగా, కళా కేంద్రాలుగా, ఆర్థిక కేంద్రాలుగా, పర్యావరణ పరిరక్షణా కేంద్రాలుగా మరియు సంక్షేమ కేంద్రాలుగా కూడా పూర్తి స్థాయిలో రూపుదిద్దుకోవాలి. ఆ దిశగా ఒక ప్రణాళిక సిద్ధం చేయాలి.

## సనాతన ధర్మాన్ని దూషిస్తే కోర్టులు రక్షిస్తున్నాయి: పవన్



పాలూరి వి.ఎ.వరప్రసాద్ (**నేటి శుభోదయ**): ఎపి : సనాతన ధర్మాన్ని దూషించే వారికి కోర్టులు రక్షణ కల్పిస్తున్నాయని పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. దశాబ్దాలుగా ఇదే పరిస్థితి చూస్తున్నామని అన్నారు. 'చట్టాలు కూడా ఎలా పనిచేస్తాయంటే సనాతన ధర్మం పాటించే వారిపై నిర్దాక్షిణ్యంగా, అన్య ధర్మాలను పాటించే వారిపై మానవత్వం చూపిస్తాయి. అయిన వాళ్లకి ఆకులు.. కాని వాళ్లకు కంచాలు అన్న దుస్థితి దాపురించింది ' అని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు

# ఎన్సీపీ పార్టీ ఆధ్వర్యంలో ఉత్తమ బతుకమ్మలకు బహుమతుల ప్రదానం





పెద్దపల్లి జిల్లా ప్రతినిది(**నేటి శుభోదయ**): గోదావరిఖని పవర్ హౌస్ కాలనీలో మరియు మేడిపల్లి గ్రామంలో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ఆధ్వర్యంలో బుదవారం రాత్రి ఎంగిలి పూల బతుకమ్మ పండుగ సందర్భంగా ఉత్తమ బతుకమ్మలకు, ఉత్తమ గాయని, ఉత్తమ సాంప్రదాయ అలంకరణ విభాగాలలో బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాలకు ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మేకల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాదించే పెద్ద పండుగని, మహిళలందరి పండుగ బతుకమ్మ అని, అందరూ సంతోషంగా ఆడుకోవాలని, మహిళలు ఉత్సాహభరితంగా పండుగ జరుపుకోవాలనే ఉద్దేశంతో బహుమతులను అందజేస్తున్నామని అన్నారు. తెలంగాణ మహిళా మిత్ర స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. పవర్ హౌజ్ కాలనీలో ఉత్తమ బతుకమ్మ ప్రథమ బహుమతి పెసరి భారతి, ద్వితీయ బహుమతి రాసూరి లక్ష్మి, ఉత్తమ గాయనీ కందుకూరి లక్ష్మమ్మ, ఉత్తమ సంప్రదాయ అలంకరణ సీనియర్ విభాగంలో గాదం రాద, జూనియర్ విభాగంలో ఆర్.ఆద్విక లు బహుమతులు గెలుచుకున్నారు. మేడిపల్లి గ్రామంలో ఉత్తమ బతుకమ్మ ప్రథమ బహుమతి గొల్లపల్లి లక్ష్మి, ద్వితీయ బహుమతి మామిడాల లత, తృతీయ బహుమతి దోనూరి జానకి లు గెలువగా, ఉత్తమ గాయనీ మడ్డి కవిత, ఉత్తమ సాంప్రదాయ అలంకరణ సిరి మహాలక్ష్మీ లు బహుమతులను గెలుపొందారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాల్లు డక్కుమల్ల సరిత లక్ష్మి, మేడగోని స్వప్న గౌడ్, మడ్డి అంబిక, రమణ, పిట్టల చంద్రకళ, గొల్లపల్లి విజయ, ఎన్సీపీ పార్టీ నాయకులు చెన్నూరి నాగరాజు, మొలుగూరి మహేష్, కుమ్మరి నాగార్జున, పొడిషెట్టి మణిదీప్ లతో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబాన్ని కవర్ చేస్తూ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే

- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- 5 రోజులలో కుటుంబాల వివరాల సేకరణ పూర్తి చేయాలి
- పి.హెచ్.సి లలో రోగులకు మెరుగైన వైద్యం అందించాలి
- ముత్తారం,రామగిరి, మండలాలలో పర్యటించిన జిల్లా కలెక్టర్





పెద్దపల్లి జిల్లా ప్రతినిది(**నేటి శుభోదయ**): గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని కవర్ చేస్తూ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలంలో విస్తృతంగా పర్యటించారు.ఫ్యామిలీ డిజిటల్ సర్వే పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపికైన ముత్తారం మండలంలోని దర్యాపూర్ గ్రామాన్ని కలెక్టర్ సందర్శించి జరుగుతున్న సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీ చేసేందుకు చేపట్టిన సర్వేలో గ్రామంలోని ప్రతి కుటుంబం వివరాలు పకడ్బందీగా సేకరించాలని, 5 రోజుల వ్యవధిలో కుటుంబ వివరాల సేకరణ పూర్తి చేయాలని, అక్టోబర్ 9న సేకరించిన వివరాల స్క్రూటినీ చేసి , అక్టోబర్ 10న ఫ్యామిలీ డిజిటల్ కార్డుకు సంబంధించి సమాచారంతో కూడిన నివేదిక సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ముత్తారం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు, పెండింగ్ భూ సమస్యల వివరాలు తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. ముత్తారంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. రామగిరి మండలంలోని బేగంపేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఔట్ పేషెంట్ విభాగం ఆపరేషన్ థియేటర్, ల్యాబ్, మందుల పంపిణీ విభాగాలను కలెక్టర్ పరిశీలించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎన్.సి.డి సర్వే అమలు అవుతున్న తీరు , ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అవసరమైన మేర మందుల స్టాక్ అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రోగులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య చికిత్సలు అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ తనిఖీలలో ముత్తారం తహసిల్దార్ సుమన్, ఎంపీడీవో సురేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 2030 నాటికి తెలంగాణ లక్ష్యం 20వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ

### గ్రీన్ ఎనర్జీలో పెద్ద సంఖ్యలో పవర్ కన్వర్టర్లు సెమీ కండక్టర్ల ఆవశ్యకత
### జపాన్ లో రోహ్మ్ కంపెనీ సెమీకండక్టర్ల విభాగాన్ని పరిశీలించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్ (నేటి శుభోదయ) అక్టోబర్ 03:తెలంగాణ రాష్ట్రంలో 2030 నాటికి 20వేల మెగావాట్ల గ్రీన్ఎనర్జీని ఉత్పత్తి చేయాలన్న లక్ష్యంగా పెట్టుకొని ముందుకు పోతున్నామని, ఈ నేపథ్యంలో సెమీకండక్టర్ల పరిశ్రమలకు ఇక్కడ మంచి అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు ఇంధనశాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. జపాన్ పర్యటనలో భాగంగా ఆయన గురువారం క్యోటో నగరానికి సమీపంలో ఉన్న ప్రముఖ సెమీకండక్టర్ల పరిశ్రమ రోహ్మ్ ను సందర్శించి నిర్వాహకులతో మాట్లాడారు. ఆయనకు రోహ్మ్ కంపెనీ ప్రెసిడెంట్ ఇనో, కంపెనీ ఉన్నతాధికారులు తకహసి, అండో, కాత్సునో, తనాక తకాషీ తదితరులు స్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో భిన్న రంగాల్లో సెమీకండక్టర్ల ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. అంతకుముందు రోహ్మ్ సంస్థ ఉన్నతాధికారులు వర్చువల్ రియాలిటీ ద్వారా ప్రపంచంలో వివిధ దేశాల్లో తమకు గల సెమీకండక్టర్ల పరిశ్రమలను, అక్కడి ఉత్పత్తి ప్రక్రియలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి, రాష్ట్ర ఉన్నతాధికారులకు వివరించారు. భారతదేశంలో ఇప్పటికే మూడు చోట్ల తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని, తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటుకు కల్పిస్తున్న సౌకర్యాలు వ్యాపార అభివృద్ధికి అనుకూలంగా ఉన్నందున ఇక్కడ పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. సాయంత్రం క్యోటో నగరానికి సమీపంలో ఉన్న పానాసోనిక్ కంపెనీ కార్యాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి ఆ కంపెనీ ప్రెసిడెంట్ నబి నకానీషితో ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల గురించి వివరిస్తూ తాము ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఈవీ వాహనాలకు సంబంధించిన బ్యాటరీలు సరఫరా చేస్తున్నామని భారతదేశంలో కూడా ఒక ప్లాంట్ కు యూజర్లుగా ఉన్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఈవి వాహనాల సంఖ్య పెరుగుతుందని ఆర్టీసీ బస్సులు కూడా పూర్తి ఈవి వాహనాలుగా చేయాలని సంకల్పించాము కనుక పానాసోనిక్ వారు తెలంగాణలో ప్లాంట్ ఏర్పాటు చేయవచ్చని ప్రభుత్వం ద్వారా పూర్తి సహకారం అందిస్తామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క మల్లు తెలిపారు.

### భట్టికి బౌద్ధ గురువు ఆశీర్వచనాలు

క్యోటో నగరానికి సమీపంలో ఉన్న టోజీ బౌద్ధ ఆలయాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర ఉన్నతాధికారులు గురువారం ఉదయం సందర్శించారు. వారికి బౌద్ధ గురువు ఆశీర్వచనాలు పలికారు. తెలంగాణలో అనేక బౌద్ధ క్షేత్రాలు ఉన్నాయని వీటిని సందర్శించడానికి రావాలని బౌద్ధ గురువును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి



కోరారు. ఈ పర్యటనలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుతో పాటు రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సిఎండీ ఎన్.బలరామ్, ఈ కార్యక్రమంలో జపాన్ లోనిభారత రాయబార కార్యాలయానికి చెందిన అధికారులు చంద్రు, భన్సల్ కమలేష్ పాల్గొన్నారు.

## అట్టహాసంగా అటుకుల బతుకమ్మ వేడుకలు



ఖమ్మం,(**నేటి శుభోదయ**): నగరంలో 56వ డివిజన్ విజయనగర్ కాలనీ శ్రీ షిరిడి సాయి బాబా మందిర ప్రాంగణంలో రెండవ రోజు అటుకుల బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు . స్థానిక మహిళలు , చిన్నారులు ఉత్సాహంగా బతుకమ్మ ఆటలు , కోలాటాలు ఆడుకోవడం జరిగింది . అనంతరం ప్రసాద వితరణ , బతుకమ్మ నిమజ్జనం కార్యక్రమం జరిగాయి . ఈ కార్యక్రమంలో డివిజన్ పెద్దలు , మహిళలు మరియు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

## తిరుపతి వారాహి సభలో

### సూడో సెక్యులర్లపై డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ధ్వజ



పాలూరి వి.ఎ.వరప్రసాద్ (**నేటి శుభోదయ**): ఏపి: తిరుపతి వారాహి సభలో సూడో సెక్యులర్లపై డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ధ్వజమెత్తారు. 'నేను సనాతన ధర్మాన్ని పాటిస్తే అవహేళన చేశారు. అలాంటి వారికి చెబుతున్నా.. నేను సనాతనీ హిందువును. కానీ నేను ఇస్లాం, క్రిస్టియన్, సిక్కు, బౌద్ధుజాన్నీ గౌరవిస్తా. నా సనాతన ధర్మాన్ని అంతం చేస్తానంటున్న సెక్యులరిస్టులను మరోసారి హెచ్చరిస్తున్నా. నా ప్రాణం పోయేవరకు సనాతన ధర్మం కోసమే పోరాడతా' అంటూ పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.


## దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం....

### బాల త్రిపుర సుందరి దేవిగా దర్శనం...









పెద్దపల్లి, మంథని(**నేటి శుభోదయ**): పెద్దపల్లి జిల్లా మంథని పట్టణం లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం రోజున అంగరంగ వైభావంగా మొదలు అయినవి. మొదటి రోజు అమ్మవారిని బాల త్రిపూరా సుందరి దేవి అలంకరణతో దర్శనం ఇచ్చారు.శ్రీ లక్ష్మినారాయణ దేవాలయం, గాంధీ చౌక్, పోచమ్మ వాడ.... ప్రాంతాలలో అమ్మవారిని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమం లో అమ్మవారి మాలధారణ స్వీకరించిన బావనీలు, ఉత్సవ కమిటీ సభ్యులు,అమ్మవారి భక్తులు, అమ్మవారిని (దుర్గమాత )దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు.

## మానేరు వద్ద గుర్తు తెలియని మృత దేహం



ముత్తారం మండల(**నేటి శుభోదయ**): ముత్తారం మండలంలోని ఖమ్మం పల్లి మానేరు వాగు వద్ద గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమైనట్లు ముత్తారం ఎస్సై నరేష్ తెలిపారు. గురువారం ఖమ్మంపల్లి పంచాయితీ సెక్రెటరి సమాచారం మేరకు పోలీస్ సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి మహిళా మృతదేహాన్ని పరీక్షించగా మృతదేహం 50 నుంచి 65 సంవత్సరాల వయసు వరకు ఉండి పూర్తిగా కుళ్ళిన స్థితిలో ఉండి ఒంటిపై ఎర్ర చీర ఎర్ర జాకెట్టు ధరించి శవము గుర్తు పట్టకుండా ఉన్నట్లు ఎస్సై తెలిపారు. ఖమ్మం పల్లి గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహం ఫోటోలను పోలీస్ స్టేషన్లో పొందుపరచాం ఎవరైనా మృతదేహాన్ని గుర్తుపట్టినట్లయితే ముత్తారం పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని ఎస్సై గోపతి నరేష్ అన్నారు.

## ముత్తారం మండలంలో పర్యటించిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్



ముత్తారం మండల ప్రతినిధి (**నేటి శుభోదయ**): గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని కవర్ చేస్తూ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ సర్వే పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపికైన ముత్తారం మండలంలోని దర్యాపూర్ గ్రామాన్ని కలెక్టర్ సందర్శించి జరుగుతున్న సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీ చేసేందుకు చేపట్టిన సర్వేలో గ్రామంలోని ప్రతి కుటుంబం వివరాలు పకడ్బందీగా సేకరించాలని, 5 రోజుల వ్యవధిలో కుటుంబ వివరాల సేకరణ పూర్తి చేయాలని, అక్టోబర్ 9న సేకరించిన వివరాల స్క్రూటినీ చేసి , అక్టోబర్ 10న ఫ్యామిలీ డిజిటల్ కార్డుకు సంబంధించి సమాచారంతో కూడిన నివేదిక సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ముత్తారం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు, పెండింగ్ భూ సమస్యల వివరాలు తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. ముత్తారంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తారం తహసిల్దార్ సుమన్, ఎంపీడీవో సురేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి కళాశాలలో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు




పెద్దపల్లి జిల్లా ప్రతినిది(**నేటి శుభోదయ**): పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని గాయత్రి జూనియర్ కళాశాల ప్రాంగణం లో విద్యార్థినులు అంగరంగ వైభవగా బతుకమ్మ సంబరాలు జరుపు కున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతథిగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ పాల్గొని విద్యార్థినులు బతుకమ్మ పండుగ యొక్క ప్రాముఖ్యత మరియు తెలంగాణకు ఉన్న అనుబంధాన్ని , పూల యొక్క విశిష్టతను తెలియ చేశారు . ఈ బతుకమ్మ సంబరాల్లో గాయత్రి కళాశాల ప్రిన్సిపాల్ కుమార్ మరియు అధ్యాపక బృందం మరియు విద్యార్థిని , విద్యార్థులు బతుకమ్మ ఆట పాటలతో అలరించారు.

## జిల్లా పెయింటర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక



పెద్దపల్లి జిల్లాప్రతినిధి(**నేటి శుభోదయ**): పెద్దపల్లి జిల్లా గ్లోబల్ పెయింటర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లాకేంద్రంలో గురువారం జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడిగా సయ్యద్, ఉపాధ్యక్షులుగా రాకేష్, ఒడ్డేపల్లి నాని, కోశాధికారిగా వెంకటేష్, కార్యదర్శులుగా గడ్డం లక్ష్మన్, బండారి శ్రీనివాస్, సలహాదారులుగా నగేష్, రాజేందర్, విజయ్, కార్యవర్గ సభ్యులుగా చంద్రగిరి సుమన్, కాశిపాక రమేష్, సురేందర్, ఆర్గనైజర్లుగా సదయ్య, మామిడి శ్రావణ్, గోనె సత్తిరెడ్డి, సంపత్, గౌరవ అధ్యక్షులుగా మస్రత్, ప్రసాద్, సదయ్య నాంసాని నర్సయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని పలువురు నాయకులు అభినందించారు.

## వెల్జాల్ లో బతుకమ్మ సంబరాలు



తలకొండపల్లి(**నేటి శుభోదయ**): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో. దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం అటుకుల బతుకమ్మ ఆడుతున్న మహిళలు పూలను పూజించి.. ప్రకృతిని ఆరాధించే తెలంగాణ ఆడబిడ్డల పూల పండగ బతుకమ్మ బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా జరుపుకుంటున్న మహిళలు.. ఈ కార్యక్రమంలో తులసి, మంజుల, పావని కుమారి, శివ లీల, వరలక్ష్మి, సరస్వతి, సువర్ణ, మౌనిక, యాదమ్మ, ప్రశాంతి, మనెమ్మ, జయప్రద, అరని, లలితమ్మ, విజయలక్ష్మి, వసంత , చిలకమ్మా, తదితరులు పాల్గొన్నారు

## బారువాలో రేపు మెగా జాబ్ మేళా


National Career Service

**Andhra Pradesh State Skill Development Corporation**
(Department of skills Development & Training, Govt. of Andhra Pradesh)

MINI JOB MELA in Srikakulam District

Venue : Govt.Degree College , Baruva
Ichchapuram Constituency
Date : 04 - October,2024 @ 9.30 AM

SPANDANA | PhonePe | ATHER

| Company Name | Job Location | Job Role | Qualification | Passed Out | Gender |
|---|---|---|---|---|---|
| Synergies Castings Limited | Duvvada Visakhapatnam | Trainee & Operator trainee | ITI & Diploma ,Degree | 2014 - 2023 | Male |
| Spandana Sphoorty Financial Limited | Sompeta,Palasa,Tekkali, Srikakulam,Ranastalam, Vizianagaram,Bobbili, Parvathipuram, Gajapathinagaram, Pendurthi,Tagarapuvalasa, S Kota,Vizag | Loan Officers | ITI,Inter,Degree | Freshers & Experience also eligible | Male |
| Phonepe | Visakhapatnam | Business Development Executive | Above SSC | 2020 - 2024 | Male |
| Ather | Hosur | Operators | Intermediate/ Degree | 2020 - 2024 | Female |

For more details contact :
Tejeswara Rao – 9502825143 (Skill Hub Coordinator)

Website Link :
https://naipunyam.ap.gov.in/

విశాఖపట్నం జిల్లా(**నేటి శుభోదయ**): శ్రీకాకుళం జిల్లా : ఇచ్ఛాపురం నియోజకవర్గంలో బారువా గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో శుక్రవారంమెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ టి.తేజేశ్వరరావు తెలిపారు. ఇందులో పలు కంపెనీలు పాల్గొంటాయన్నారు. ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, ఐటిఐ పూర్తి చేసిన 18–35 ఏళ్ల అర్హత కలిగిన అభ్యర్థులు అందరూ అర్హులని తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## జిల్లాలో విద్యార్థులకు ఈనెల 7 నుంచి బస్సు పాసుల మంజూరు



విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): శ్రీకాకుళం : జిల్లాలో విద్యార్థులకు ఈనెల 7 నుంచి ఆర్టీసీబస్ పాసులు మంజూరు చేస్తున్నట్లు జిల్లా రవాణా అధికారి విజయ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వీటికోసం విద్యాసంస్థ నుంచి స్టడీ, బోనఫైడ్ సర్టిఫికెట్,ఆధార్ కార్డ్ ను "apsrtcpass.in" వెబ్సైట్ ద్వారా నమోదు చేసుకోవాలని అన్నారు. పలాస,టెక్కలి, శ్రీకాకుళం బస్ స్టేషన్లలో గల కౌంటర్ల వద్ద బస్ పాసులును పొందవచ్చని జిల్లా రవాణా అధికారి విజయ్ కుమార్ పేర్కొన్నారు.

## విజయవంతంగా ముగిసిన శ్రీ భట్టి విక్రమార్క మల్లు అమెరికా, జపాన్ పర్యటన

### నేడు హైదరాబాద్ చేరిక

### ఆధునిక గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి పద్ధతులు, బొగ్గు ఉత్పత్తిలో భద్రత, ఆధునిక సాంకేతికతలు పరిశీలన




రాష్ట్రంలో అమలకు యోచన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్ (నేటి శుభోదయ) అక్టోబర్ 03:గత నెల 24న ప్రారంభమైన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు అమెరికా, జపాన్ దేశాల అధికారిక పర్యటన గురువారంతో విజయవంతంగా ముగిసింది. ఈ పర్యటనలో ఆయనతో పాటు రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి పి.రామకృష్ణారావు, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సిఎండీ ఎన్.బలరామ్ పాల్గొన్నారు. ఈ పర్యటనలో ప్రధానంగా అంతర్జాతీయంగా ఉనికిలోకి వచ్చిన అత్యాధునిక గ్రీన్ ఎనర్జీ టెక్నాలజీలు, ఆధునిక మైనింగ్ విధానంలో అధికోత్పత్తిని సాధించే భారీ యంత్రాలు, వర్చువల్ రియాలిటీతో రక్షణ చర్యలు మొదలైనవి స్వయంగా పరిశీలించడమే కాక వీటిని రాష్ట్రంలో అమలు జరపడానికి శ్రీకారం చుట్టారు. అమెరికాలో జరిగిన అంతర్జాతీయ మైనింగ్ ఎగ్జిబిషన్ మైనెక్స్-2024లో కోమత్సు, హిట్యాచి, క్యాటర్ పిల్లర్ వంటి ప్రముఖ కంపెనీలు ఉత్పత్తి చేసిన అత్యాధునిక షావెల్స్, డంపర్లు, కంటిన్యూయస్ మైనర్ యంత్రాలు, గనిలో ప్రమాదాలు జరగకుండా చూసే రక్షణ వ్యవస్థలను పరిశీలించారు. ముఖ్యంగా భూగర్భ గనుల్లో వర్చువల్ రియాలిటీ ద్వారా గని వెలుపలే ఉండి లోపల బొగ్గును తవ్వే సాంకేతికత ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సింగరేణి సంస్థ ఈ తరహా అత్యధిక బొగ్గు ఉత్పత్తిని సాధించే ఆధునిక యంత్రాలను సమకూర్చుకోవాలని, ప్రమాదరహిత సింగరేణిగా సంస్థను రూపుదిద్దడానికి ఆధునిక రక్షణ సాంకేతికతను అమలు చేయాలని భట్టి విక్రమార్క మల్లు ఈ సందర్భంగా సింగరేణి సిఎండీ ఎన్.బలరామ్ ను కోరారు. అమెరికాలో అతిపెద్ద హూవర్ జల విద్యుత్ డ్యామ్ ను సందర్శించిన సందర్భంగా అక్కడ అమలవుతున్న జల విద్యుత్ ఉత్పత్తి విధానాలు, రక్షణ చర్యలు తెలంగాణలో కూడా అమలు జరపాలని ఆయన ఎనర్జీ కార్యదర్శి రోనాల్డ్ రోస్ ను కోరారు. జపాన్ పర్యటనలో యమనాషీ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ కేంద్రంలో గ్రీన్ హైడ్రోజన్ ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయడానికి వినియోగించే సాంకేతికతను, సోలార్ విద్యుత్తును నిలువ ఉంచే ఫ్యూయల్ సెల్స్ టెక్నాలజీని పరిశీలించారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున సోలార్ విద్యుత్తు ఉత్పత్తి చేపట్టనున్న నేపథ్యంలో ఈ రెండు పద్ధతులపై దృష్టి సారించాలని, తెలంగాణలో గ్రీన్ హైడ్రోజన్ టెక్నాలజీ వృద్ధికి యమనాషీ సహకారం తీసుకోవాలని నిర్ణయించారు. అలాగే తోషిబా పరిశ్రమలను సందర్శించి అక్కడ ఉత్పత్తి అవుతున్న అత్యాధునిక ఫోటోవోల్టాయిక్ మాడ్యూల్స్ తయారీటెక్నాలజీని పరిశీలించారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో ఫోటో వోల్టాయిక్ మాడ్యూల్స్ అవసరం ఎంతో ఉంటుందని, అలాగే అన్ని ఆర్టీసీ బస్సులను ఎలక్ట్రిక్ బస్సులుగా మార్చే ఉద్దేశం ఉన్నందున ఫ్యూయల్ సెల్స్ ఆవశ్యకత కూడా ఉంటుందని భట్టి పేర్కొన్నారు. తోషిబా వారిని రాష్ట్రంలో ఉమ్మడి భాగస్వామ్యంతో కానీ, స్వయంగా గానీ ఫ్యూయల్ సెల్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని ఆహ్వానించారు. అలాగే రోహ్మ్ సెమీకండక్టర్ల పరిశ్రమను సందర్శించి అక్కడ జరుగుతున్న పలు రకాల సెమీకండక్టర్ లు, హై ఎఫిషియన్సీ బ్యాటరీలు, ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్ సెమీకండక్టర్లు వంటివి పరిశీలించారు. సోలార్ విద్యుత్ కు ఇతర ఆధునిక పరిశ్రమలకు ఈ అత్యాధునిక సెమీకండక్టర్ల ఆవశ్యకత ఉన్నందున ఈ తరహా పరిశ్రమను తెలంగాణ రాష్ట్రంలో చేయాలని వారిని ఆహ్వానించారు. అలాగే పానాసోనిక్ కంపెనీ వారితో కూడా ఆధునిక ఎలక్ట్రిక్ మరియు ఎలక్ట్రానిక్ పరికరాలపై చర్చించారు. జపాన్ రవాణా వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న బుల్లెట్ ట్రైన్ లో ఆయన స్వయంగా ప్రయాణించారు. అత్యంత వేగంతో ప్రయాణించే ఈ తరహా ట్రైన్ లను రాష్ట్రంలో కూడా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని రైల్వే శాఖకు విజ్ఞప్తి చేస్తున్నట్టు పేర్కొన్నారు. మొత్తం మీద రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, ఆయనతో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారుల బృందం జరిపిన పర్యటన రాష్ట్ర విద్యుత్ రంగంలో అత్యాధునిక గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనకు, సింగరేణిలో రక్షణతో కూడిన అధికోత్పత్తి మైనింగ్ పద్ధతుల ఆచరణకు ఊతం ఇవ్వనుంది.

## పక్కా కార్యాచరణతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు..... సీఎం రేవంత్ రెడ్డి

- ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక సీరియల్ నెంబర్ కేటాయించాలి
- సన్న రకం, దొడ్డు రకం ధాన్యానికి వేరువేరు కౌంటర్ , కాంటాలు ఏర్పాటు
- కొనుగోలు సమస్యలు తెలిపేందుకు ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు
- ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల వ్యవధిలో రైతులకు చెల్లింపులు
- ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ లు ప్రతి రోజు తనిఖీ చేయాలి
- దసరా కంటే ముందు టీచర్ల నియామకం పూర్తి చేయాలి
- ధాన్యం కొనుగోలు ఏర్పాట్లు , డీఎస్సి సర్టిఫికెట్ వెరిఫికేషన్,అపాయింట్మెంట్ ఆర్డర్ల ప్రక్రియ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారాసమీక్షించినసీఎం




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(**నేటి శుభోదయ**): పక్కా కార్యాచరణతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.గురువారం ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024 సంబంధించి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లు , డీఎస్సి సర్టిఫికెట్ వెరిఫికేషన్, అపాయింట్మెంట్ ఆర్డర్ల ప్రక్రియ పై సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, డిజిపి , ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పాల్గొన్నారు.

### సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ,



ధాన్యం కొనుగోలు సంబంధించి జిల్లాలో పటిష్ట కార్యాచరణ తీసుకోవాలని అన్నారు. 7 వేల పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు. గతానికి భిన్నంగా ఈ సీజన్ నుంచి సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు వేర్వేరు కౌంటర్లు , కాంటాలు ఏర్పాటు చేయాలని సీఎం అన్నారు.ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక సిరియల్ నెంబర్ ఏర్పాటు చేయాలని, రైస్ మిల్లులకు తరలించే ధాన్యం బస్తాల పై ఆ సిరియల్ నెంబర్ వేయాలని అన్నారు. సన్న రకం ధాన్యం బస్తాల పై తప్పనిసరిగా సీరియల్ నెంబర్ ఉండాలని, దీనికి రెవెన్యూ కార్యదర్శులను వినియోగించుకోవాలని సీఎం తెలిపారు. ధాన్యం కొనుగోలుకు అవసరమైన మేర గన్ని బ్యాగులు అందుబాటులో




ఉండేలా కమిషనర్ చర్యలు తీసుకోవాలని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడిచి పోకుండా టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం నాణ్యత ప్రమాణాలపై రైతులలో ప్రచారం కల్పించాలని, అదే విధంగా సన్న రకం దాన్యం గుర్తింపు పక్కాగా జరిగేలా చూడాలని అన్నారు.బస్తాలలో నింపిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించే లా రవాణా వ్యవస్థ ఏర్పాటు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి జిల్లా కలెక్టర్లు బాధ్యత తీసుకోవాలని, ప్రతి రోజు పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు లో వచ్చే ఇబ్బందుల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని సీఎం అన్నారు. రాష్ట్ర బార్డర్ల వద్ద పోలీసులు అప్రమత్తం కావాలని, ఇతర రాష్ట్ర ల నుంచి మన వద్దకు ధాన్యం రాకుండా చూడాలని అన్నారు.తాళ్ళు,తరుగు ఆంశం లో అవకతవకలు చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తే వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీఎం ఆదేశించారు. ఉమ్మడి జిల్లాల నోడల్ అధికారులు ప్రతి రోజు కలెక్టర్ లతో కొనుగోలు ప్రక్రియ పర్యవేక్షించాలని అన్నారు. సీఎంఓ అధికారుల సైతం నిరంతరం ధాన్యం కొనుగోలును పరిశీలించాలని, రెగ్యులర్ గా నివేదికలు అందించాలని అన్నారు. 11,062 టీచర్ల భర్త కోసం డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసి విజయవంతంగా పరీక్షలు నిర్వహించి 1:3 క్రింద 25,239 మందిని ఎంపిక చేసి ఫలితాలు ప్రకటించామని, ఇప్పటి వరకు 9090 మంది అభ్యర్థులు సర్టిఫికెట్లు వెరిఫికేషన్ జరిగిందని అన్నారు. 2 రోజుల్లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని, అక్టోబర్ 9 సాయంత్రం 4 గంటలకు ఎంపికైన అభ్యర్థులకు అపాయింట్మెంట్ ఆర్డర్లు జారీ చేయాలని అన్నారు. దసరా కంటే ముందు టీచర్ల నియామకం పూర్తి కావాలని, జిల్లా కలెక్టర్లు దినిని ప్రాధాన్యత అంశంగా పూర్తి చేయాలని అన్నారు.

### రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ,

ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు.ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. దొడ్డు రకం ధాన్యానికి ప్రపంచంలో డిమాండ్ తగ్గిపోతుందని, కేంద్ర ప్రభుత్వం కూడా కొనుగోలు తగ్గించిందని అన్నారు. ప్రజలకు అందించే రేషన్ బియ్యం అక్రమ రవాణా, దుర్వినియోగాలను అరికట్టేందుకు జనవరి నుంచి సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు.ప్రస్తుత ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో తెలంగాణ వ్యాప్తంగా 60 శాతం మేర సన్న రకం ధాన్యం సాగు చేశారని, ప్రభుత్వం 91 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనా తో చర్యలు తీసుకుంటుందని, దాదాపు 47 లక్షల మెట్రిక్ టన్నుల సన్న వడ్ల కొనుగోలు చేయబోతున్నామని అన్నారు.జిల్లా స్థాయిలో అవసరాల మేరకు నూతన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం కోనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు. మిల్లర్ల వద్ద ఎటువంటి ధాన్యం కోతలు జరగవద్దని అన్నారు.కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర గో డౌన్ లు సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, జిల్లా పౌరసరఫరాల అధికారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు మండల నూతన ఎంపీడీఓ వి. నీరజ

### ఎమ్మెల్యే ఎంజీఆర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన కొత్తూరు మండల ఎంపీడీఓ వి. నీరజ



విశాఖపట్నం జిల్లా(**నేటి శుభోదయ**): కొత్తూరు మండల నూతన ఎంపీడీఓ గా ఈ రోజు వి.నీరజ బాధ్యతలు స్వీకరించారు. ఈమె కంచిలి మండలం నుంచి సాదారణ బదిలీల్లో భాగంగా కొత్తూరు మండలానికి ఎంపీడీఓగా వచ్చారు. అంతకుముందు ఇక్కడ ఎంపీడీఓగా పనిచేసిన పావని సరుబుజ్జిలి ఎంపీడీఓగా బదిలీ అయ్యారు. కొత్తూరు ఎంపీడీఓగా వి.నీరజ బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఈ రోజు స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావును తన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.


## టీడీపీలోకి వైసీపీ ఎమ్మెల్సీ పద్మశ్రీ!

### ఏపీలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ తన పదవికి, వైసీపీ పార్టీకి రాజీనామా చేసి నెల రోజులైంది.



విశాఖపట్నం జిల్లా(**నేటి శుభోదయ**): ఇప్పటికీ ఆమె రిజిగ్నేషన్ ను మండలి ఛైర్మన్ ఆమోదించలేదు. ఆమె గవర్నర్ కోటా ఎమ్మెల్సీ గా ఉండటంతో త్వరలోనే ఆయన తో సమావేశమై ఇష్టపూర్వకం గానే రాజీనామా చేసినట్లు తెలపనున్నట్లు సమాచారం.ఆమోదముద్ర పడగానే సీఎం చంద్రబాబు సమక్షంలో టీడీపీ లో చేరేందుకు సన్నాహాలు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.ఇప్పటికే ఆమెతో చర్చలు పూర్తయినట్లు ఆమె అనుచరులు చెబుతున్నారు.

## తిరుమల లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టు విచారణ రేపటికి వాయిదా



విశాఖపట్నం జిల్లా(**నేటి శుభోదయ**): బుధవారం ఉదయం 10.30 గంటలకు తిరుమల లడ్డూపై సుప్రీంకోర్టులో విచారణ. సిట్‌ను కొనసాగించాలా.. లేక స్వతంత్ర దర్యాప్తు సంస్థకు అప్పగించాలా అని విచారణలో సొలిసిటర్ జనరల్ మెహతాను అడిగిన ధర్మాసనం. అభిప్రాయం చెప్పడానికి రేపటి వరకు సమయం ఇవ్వాలని సుప్రీంకోర్టును కోరిన సొలిసిటర్ జనరల్. దీంతో విచారణను రేపటికి వాయిదా వేసిన సుప్రీంకోర్టు ధర్మాసనం.

# నిరుద్యోగులకు అలెర్ట్

### నేడు పీఎం ఇంటర్న్ షిప్ స్కీమ్ ప్రారంభం




విశాఖపట్నం జిల్లా(**నేటి శుభోదయ**): దేశంలో యువత కోసం ఈ ఏడాది బడ్జెట్లో ప్రకటించిన 'పీఎం ఇంటర్న్షిప్ 'పథకానికి సంబంధించిన పోర్టల్ ఇవాళ ప్రారంభం కానుంది. 21-24 ఏళ్ల నిరుద్యోగులు ఈ నెల 12 నుంచి దరఖాస్తులు అప్లై చేసుకోవచ్చు.వారి విద్యార్హత, ఆసక్తి ఉన్న రంగాలను బట్టి టాప్-500 కంపెనీలలో 12 నెలల ఇంటర్న్షిప్ అవకాశాన్ని కేంద్రం కల్పిస్తుంది. నైపుణ్య శిక్షణతోపాటు ఒకేసారి రూ.6,000, అలాగే ప్రతి నెలా రూ.5,000 అలవెన్సును అందజేస్తుంది.

# ఈనెల 7న ఢిల్లీకి ఏపీ సీఎం చంద్రబాబు

### ప్రధాని మోదీ, అమిత్ షాను కలవనున్న చంద్రబాబు



విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): రైల్వేశాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్‌ను కలిసే అవకాశం రాజధాని అమరావతికి ప్రపంచ బ్యాంకు నిధులు.. ఇతర కేంద్ర ప్రాజెక్ట్‌లపై చర్చించనున్న చంద్రబాబు విశాఖ రైల్వేజోన్ భూమిపూజ ముహూర్తంపై.. అశ్వినీ వైష్ణవ్‌తో సీఎం చంద్రబాబు చర్చించే అవకాశం

# కొరియోగ్రాఫర్ జానీకి బెయిల్



విశాఖపట్నం జిల్లా(**నేటి శుభోదయ**): కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ కు మధ్యంతర బెయిల్ మంజూరైంది. నేషనల్ అవార్డు తీసుకోవడం కోసం ఈ నెల 6 నుంచి 10వ తేదీ వరకు రంగారెడ్డి జిల్లా కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. తన దగ్గర అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ పై అత్యాచారం కేసులో ఆయన అరెస్టైన విషయం తెలిసిందే.

# పెరిగిన సిమెంట్ ధరలు!



విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): పలు సిమెంట్ కంపెనీలు సిమెంట్ ధరల్ని పెంచాయి. 50 కేజీల సిమెంట్ బస్తాపై రూ.20-30 చొప్పున ధరను పెంచుతున్నట్లు కంపెనీలు తెలిపాయి. తాజా ధరలు ఈ రోజు నుంచే అమలులోకి రానున్నాయి. ధరలను సవరించిన కంపెనీల్లో రామ్, ఏసీసీ, దాల్మియా భారత్, ఇండియా సిమెంట్స్ ఉన్నాయి. దీని ప్రభావం ప్రధానంగా ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలపై ఉండనుంది.

# ప్రభుత్వ లక్ష్యానికి సహాకరించాను


### మంచి ప్రభుత్వానికి మించి నిర్ణయం

### డిజిటల్ అసిస్టెంట్ ఎస్ నాగేశ్వరరావు



వి.ఆర్.పురం,ప్రతినిధి (నేటి శుభోదయ) అక్టోబర్3:-ప్రభుత్వ లక్ష్యానికి సహాకారం అందించాను. మంచి ప్రభుత్వానికి మంచి నిర్ణయం తీసుకోవడం జరిగిందని డిజిటల్ అసిస్టెంట్ ఎస్ నాగేశ్వరరావు,మీడియా వివరించారు. మండల పరిధిలోని ఒడ్డిగూడెం, గ్రామానికి చెందిన బండి నాగలక్ష్మి,అనేమహిళ అనారోగ్యంతో బాధపడుతూ విజయవాడ హెచ్.సి.జి,హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రోగికి డిజిటల్ అసిస్టెంట్ ఎస్ నాగేశ్వరరావు,గురువారం అక్కడికి వెళ్లి ఆసుపత్రి బెడ్ పై ఉన్న రోగికి పెన్షన్,అందించారు.వి.ఆర్.పురం, నుంచి విజయవాడ హాస్పిటల్ కి వచ్చి పెన్షన్ అందించినందుకు డిజిటల్ అసిస్టెంట్ను రోగి బంధువులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.డిజిటల్ అసిస్టెంట్ మానవతా దృక్పథంతో అంతదూరంవెళ్లి పెన్షన్ అందించిన ఆయన త్యాగనిరతికి మండలప్రజలు,తోటి ఉద్యోగులు, ప్రశంసల కురిపించారు.

## బెజవాడ దుర్గమ్మకు బంగారు కిరీటాన్ని ఇచ్చిన అజ్ఞాతవాసి..



**విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): నేటి నుంచి వజ్ర కిరీటంతో దర్శనం ఇవ్వనున్న దుర్గమ్మ 2.5 కోట్లతో బంగారం, వజ్రాలతో తయారు చేసిన అమ్మవారి కిరీటం నేడు వజ్ర కిరీటంతో బాలా త్రిపుర సుందరి దేవిగా అమ్మవారి దర్శనం**

# విజయవాడలో కృష్ణ నదీమ తల్లికి నవ్యహారతులు



విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): ఏపీలో దసరా నుంచి కృష్ణమ్మకు నవ హారతులు ఇవ్వాలని అధికారులు దుర్గా ఘాట్లో ఏర్పాట్లు చేశారు. మంగళవారం రాత్రి నుంచే హారతుల ట్రయల్ రన్ కూడా ప్రారంభించారు. గత టీడీపీ ప్రభుత్వం 2014 నుంచి 2019 వరకు ఫెర్రీ ఘాట్లో పంచహారతులు ఇవ్వగా గత వైసీపీ ప్రభుత్వం దీన్ని అంతగాపట్టించుకోలేదు. దీంతో ప్రస్తుతం ఎన్ డి ఏ ప్రభుత్వం ఈ సంప్రదాయాన్ని నవ హారతులుగా ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించింది.

# వైభవంగా కలెక్టరేట్ లో బతుకమ్మ వేడుకలు.....



ఖమ్మం,(**నేటి శుభోదయ**): బతుకమ్మ సంబరాల్లో భాగంగా గురువారం రెండోరోజు కలెక్టరేట్ లో నిర్వహించిన అటుకుల బతుకమ్మ వేడుకలలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ పాల్గొని ఉద్యోగులు, జిల్లా అధికారులతో కలిసి బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటీ తదితర సంక్షేమ శాఖల ద్వారా చేపట్టిన అటుకుల బతుకమ్మ వేడుకల్లో భాగంగా బతుకమ్మ లు పేర్చి ఆడుతూ, పాడుతూ తెలంగాణ సంస్కృతి చాటి చెప్పే విధంగా వైభవంగా వేడుకలు జరిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మన సంస్కృతి ప్రతిబింబించేలా ఘనంగా వేడుకలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పెద్ద ఎత్తున ఉద్యోగులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# పి ఎం ఇంటర్న్ షిప్' పథకం నేటి నుంచి ప్రారంభం



విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 2024 సాధారణ బడ్జెట్లో పీఎం ఇంటర్న్ షిప్ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. నేటి నుంచి ఈ పథకం ప్రారంభం కానుంది. ఇందుకోసం పోర్టల్ ను ఆమె ప్రారంభించేందుకు సన్నాహాలు చేశారు. ఇంటర్న్ షిప్ కోసం ఆసక్తి ఉన్నవారు అక్టోబర్ 12నుండి ఈ పోర్టల్లో దరఖాస్తు చేసుకోవచ్చు. రాబోయే 5 సంవత్సరాలలో, దేశంలోని టాప్ 500 కంపెనీలలో కోటి మంది యువతకు ఇంటర్న్షిప్ అవకాశాలు ఇవ్వబడతాయిని నిర్మలా సీతారామన్ తెలిపారు.

# ఫిర్యాదుల కోసం 1908 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయనున్నారు

### డ్రగ్ ఫ్రీ ఏపీ" దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు

### సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి గంజాయిపై ఉక్కుపాదం మోపాలి

### కఠిన చర్యలు తీసుకోకపోతే ఒక తరాన్ని నష్టపోతాం

### నార్కోటిక్స్ నియంత్రణపై కేబినెట్ సబ్ కమిటీ భేటీలో మంత్రి నారా లోకేష్

### ఏపీ యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ విధివిధానాలపై చర్చ






విశాఖపట్నం జిల్లా(**నేటి శుభోదయ**): సాంకేతిక పరిజ్ఞానం సాయంతో గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పోలీసు ఉన్నత అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో గంజాయి,ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణకు ఏర్పాటైన మంత్రుల ఉప సంఘం రెండో సమావేశం సచివాలయంలో జరిగింది. హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రి నారా లోకేష్ తో పాటు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, డీజీపీ ద్వారకా తిరుమల రావు, ఇతర పోలీసు ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

**కఠిన చర్యలు తీసుకోకపోతే ఒక తరాన్ని నష్టపోతాం**

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టాలి. ఇప్పుడు చేయకపోతే ఒక తరాన్ని నష్టపోతాం. గంజాయి దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం డోర్ టూ డోర్ క్యాంపెయిన్ చేపట్టాలి. గంజాయి సాగును అరికట్టడంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్న గంజాయి విషయంలో ఆయా ప్రభుత్వాలతో సమన్వయం చేసుకోవాలి. సాంకేతిక పరిజ్ఞానానికి ఏఐ అనుసంధానించి మెరుగైన ఫలితాలు రాబట్టాలి. విజిబుల్ పోలిసింగ్ తో పాటు ఇన్ విజిబుల్ పోలిసింగ్ పైనా దృష్టి సారించాలి. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న బెస్ట్ ప్రాక్టిసెస్ పై అధ్యయనం చేయాలి. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితో పాటు మహిళా పోలీసుల సేవలను కూడా వినియోగించుకోవాలన్నారు. కేజీ నుంచి పీజీ వరకు విద్యార్థులకు అవగాహన కలిగించేలా వీడియోల ప్రదర్శనకు చర్యలు చేపడతామన్నారు. యువగళం పాదయాత్రలో గంజాయి వల్ల ప్రజలు పడుతున్న బాధలు స్వయంగా చూశానని, మంగళగిరిలోనూ గంజాయి సరఫరాపై మహిళలు పెద్దఎత్తున ఫిర్యాదులు చేశారన్నారు. గంజాయి, డ్రగ్స్ దుష్పరిణామాలపై అవగాహన కల్పించేందుకు సెలబ్రిటీలను భాగస్వామ్యం చేస్తామన్నారు.

**ఏపీ యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ విధి విధానాలపై చర్చ**

గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు ఏర్పాటుచేయనున్న ఏపీ యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ విధివిధానాలపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు చేపట్టిన చర్యలను ఈ సందర్భంగా పోలీసు ఉన్నతాధికారులు వివరించారు. అమరావతిలో నార్కోటిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుతో పాటు 26 జిల్లాల్లో నార్కోటిక్ కంట్రోల్ సెల్స్ నెలకొల్పనున్నట్లు తెలిపారు. ఫిర్యాదుల కోసం 1908 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయనున్నారు.

# శబరిమలలో అయ్యప్ప స్వామి ప్రసాదం అరవణ పాయసంపై అప్డేట్




విశాఖపట్నం జిల్లా(**నేటి శుభోదయ**): శబరిమలలో పాడైన అరవణాన్ని త్వరలో ధ్వంసం, టెండర్ ఆమోదం, ట్రావెన్ కోర్ దేవస్వోమ్ బోర్డుకు 7.80 కోట్లు నష్టం జనవరి 11, 2023న, ఏలకుల్లో అసురక్షిత స్థాయిలో పురుగుమందులు ఉన్నందున, ఈ అరవణ అమ్మకాన్ని హైకోర్టు నిషేధించింది: పాడైన అరవణను మాలికప్పురం దేవాలయం సమీపంలోని పెద్ద హాలులో ఉంచారు శబరిమల వద్ద ఏడాదిన్నర పాటు ఉంచిన పాడైపోయిన అరవణ ప్రసాదం, ఈ తీర్థయాత్ర కాలానికి ముందే నాశనం చేయబడుతుంది. దీనికి సంబంధించిన టెండర్‌ను దేవస్వంబోర్డు ఆమోదించింది. టెండర్ వేసిన కంపెనీతో దేవస్వంబోర్డు ఒప్పందం కుదుర్చుకోగానే సన్నిధానం నుంచి అరవణను తొలగిస్తారు. ఏటుమనూరుకు చెందిన ఇండియన్ సెంట్రిఫ్యూజ్ ఇంజినీరింగ్ సొల్యూషన్స్ కంపెనీ రూ.1.15 కోట్లకు కాంట్రాక్ట్ తీసుకుంది. ఈ కంపెనీ మూడు కంపెనీలలో అతి తక్కువ మొత్తాన్ని కోట్ చేసింది. జనవరి 11, 2023 న, ఈ అరవణలో అనుమతించ బడిన క్రిమిసంహారక మందుల కంటే ఎక్కువ ఉన్నట్లు గుర్తించిన తరువాత హైకోర్టు దానిని విక్రయించడాన్ని నిషేధించింది. దేవస్వంబోర్డు సుప్రీంకోర్టును ఆశ్రయించగా అరవణలో కలిపిన తమలపాకుల్లో ఎక్కువ క్రిమిసంహారక మందులు ఉన్నాయని పిటిషనర్ నిరూపించలేకపోయారు. కేసు కొట్టివేయబడింది. కానీ నెలల తరబడి ఆ అరవణాన్ని భక్తులకు ఇవ్వకూడదని దేవస్వం బోర్డు నిర్ణయించింది. 6.65 కోట్ల విలువైన అరవణ అమ్ముడు కాలేదు. దీన్ని ధ్వంసం చేసేందుకు ఇప్పుడు రూ.1.15 కోట్ల టెండర్ మంజూరైంది. ఫలితంగా ట్రావెన్‌కోర్ దేవస్వంబోర్డుకు రూ.7.80 కోట్ల నష్టం వాటిల్లనుంది. పాడైన అరవణాన్ని మాలికప్పురం గుడి దగ్గర ఉన్న పెద్ద హాలులో ఉంచుతారు. నవంబర్ 16న మండల పూజలు ప్రారంభమవుతుంది. అంతకు ముందు అరవణం కొత్త మనం నుండి తీసివేయబడుతుంది. అరవణను ఎలా నాశనం చేయాలనే దానితో పాటు టెండర్ ప్రక్రియలో జాప్యం జరగడమే ఈ జాప్యానికి కారణం. అడవిలో ధ్వంసం చేయాలనేది మొదటి పథకం. అయితే అటవీ చట్టాల కారణంగా టెండర్లు పిలవడమే తరువాయి హిందూస్థాన్ లాటెక్స్ టెండర్‌లో మొదటగా కనిపించింది. ఒక్క కంపెనీ మాత్రమే రావడంతో బిడ్డింగ్ నిబంధనల మేరకు మళ్లీ టెండర్ పిలిచారు. అప్పట్లో హిందుస్థాన్ రబ్బరు పాలు మాత్రమే అందుబాటులో ఉండేవి. తర్వాత హిందుస్థాన్ సహా మూడు కంపెనీలు ముందుకు వచ్చాయి. అత్యల్ప మొత్తాన్ని ఇండియన్ సెంట్రిఫ్యూజ్ ఇంజినీరింగ్ సొల్యూషన్స్ కోట్ చేసింది.

# ఏపీలో ఖరీఫ్ సాగు 84 శాతమే



విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): ఏపీలో ఖరీఫ్ సీజన్లో సాగు లక్ష్యం 32.50లక్షల హెక్టార్లు కాగా, 27.44లక్షల హెక్టార్లలోనే (84 శాతం) పంటలు సాగయ్యాయి. వరి సాగు 10%, పత్తి 33%, వేరుశనగ 48% తగ్గింది. పలు చోట్ల భారీ వర్షాలు, రాయలసీమలో వర్షాభావం, సకాలంలో వరుణుడు కరుణించక పోవడం వల్ల సాగు లక్ష్యం నెరవేరలేదని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. అయితే జొన్న, కొర్ర, సజ్జ, కంది, మినుము, పెసర, సన్ ఫ్లవర్ వంటి పంటల సాగు ఆశాజనకంగా ఉందన్నారు.

## 'మంజుమ్మల్ బాయ్స్' సినిమా మరో ఘనత!



విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): మలయాళ సర్వైవల్ థ్రిల్లర్ మూవీ 'మంజుమ్మల్ బాయ్స్' ఈ ఏడాది ప్రారంభంలో విడుదలై ఘనవిజయం సాధించింది. అయితే తాజాగా ఈసినిమాకు మరో అరుదైన ఘనత దక్కింది. రష్యాలో ప్రారంభమైన కినోబ్రావో ఫిల్మ్ ఫెస్టివల్లో పోటీకి ఈ చిత్రం ఎంపికైంది. ఈ ప్రతిష్టాత్మక ఫిల్మ్ ఫెస్టివల్లో పోటీలో నిలిచిన ఏకైక భారతీయ చిత్రంగా ఘనత సాధించింది.

# వైద్యులు, రోగులకు ఐపీసీ కీలక సూచన!




విశాఖపట్నం జిల్లా(**నేటి శుభోదయ**): భారత్ లో యాంటి బయాటిక్ వినియోగానికి సంబంధించి కేంద్ర ఆరోగ్య శాఖకు చెందిన ఇండియన్ ఫార్మాకోపియా కమిషన్ (ఐపీసీ ) కీలక సూచనలు జారీ చేసింది. టైఫస్, టిక్ ఫీవర్, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, కలరా, మలేరియా చికిత్సలో విరివిగా ఉపయోగించే యాంటి బయాటిక్ 'టెట్రాసైక్లిన్' వినియోగించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు,రోగులకు సూచించింది. కాగా, యాంటీబయాటిక్స్ వినియోగిస్తున్న దేశాల్లో భారత్ అగ్ర స్థానంలో ఉంది.

# భారత్లోనే ఖో ఖో తొలి వరల్డ్ కప్




**విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): మొట్టమొదటి ఖో ఖో వరల్డ్ కప్ వచ్చే ఏడాది భారత్లో జరగనుంది. ఇందులో 24 దేశాల నుంచి 16 పురుష, 16 మహిళల జట్లు పాల్గొననున్నాయి. ఖో ఖోకు భారత్ పుట్టినిల్లు అని, ఈ వరల్డ్ కప్ దాని ఔన్నత్యాన్ని, సంప్రదాయ వారసత్వాన్ని హైలైట్ చేస్తుందని ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ( కేక్ ఎఫ్ ఐ ) తెలిపింది. 2032 నాటికి ఖో ఖోను ఒలింపిక్ స్పోర్ట్ చూడటం తమ కల అని, అందుకు ఈ ప్రపంచకప్ దోహదం చేస్తుందని పేర్కొంది.**

# దుర్గమ్మ భక్తులకు టెక్ సేవలు!



విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): ఏపీలో దసరా ఉత్సవాలకు సంబంధించిన సమస్తమైన సమాచారం కోసం భక్తులకు అందుబాటులో ఉంచేందుకు దసరా 2024' యాప్ ను అందుబాటులోకి తీసుకొచ్చారు.ఈ యాప్ను ప్లేస్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఈ యాప్లో దర్శనవేళలు, దర్శన టికెట్ల కొనుగోళ్ల కౌంటర్లు, పార్కింగ్ ప్రదేశాలు వంటి వివరాలను పొందుపరిచారు. 94418 20717వాట్సాప్ నంబరుకు హాయ్, అమ్మ అని మెసేజ్ చేస్తే భక్తులకు అవసరమైన సమాచారం తెలుసుకునేలా ఏర్పాటు చేశారు.

# పెట్రోల్ ధరల పెంపు? తప్పదా?



విశాఖపట్నం జిల్లా(**నేటి శుభోదయ**): పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితుల కారణంగా అంతర్జాతీయంగా క్రూడాయిల్ రేట్లు పెరిగాయి. 71డాలర్లుగా ఉన్న బ్యారెల్ ముడిచమురు ధర 2.7% పెరిగి 75 డాలర్లకు చేరింది. ప్రపంచంలో మూడో వంతు దేశాలకు ప్రస్తుతం ఇరాన్ నుంచే ఆయిల్ సప్లై అవుతోంది. ముడిచమురు ధరలకు అనుగుణం గానే మన దేశంలోని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు పెట్రోల్, డీజిల్ ధరల్లో మార్పులు చేస్తున్నాయి. ఫలితంగా పెట్రో ధరలు పెరిగే అవకాశం ఉందని నిపుణుల అంచనా.

# తిరుమల లడ్డూపై నేడు సుప్రీంకోర్ట్ లో విచారణ

విశాఖపట్నం జిల్లా(**నేటి శుభోదయ**): ఏపీలో తిరుమల లడ్డూ వివాదం పిటిషన్లపై గురువారం సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. ఈ పిటిషన్ల పై మధ్యాహ్నం 3:30 గంటలకు జస్టిస్ బీఆర్ గవాయ్,జస్టిస్ కేవీ విశ్వనాథన్ తో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ జరపనుంది. సీఎం చంద్రబాబు నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారంటూ నిజానిజాలు తేల్చాలని బీజేపీ నేత సుబ్రహ్మణ్య స్వామి, దీనిపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలని టీటీడీ మాజీ ఛైర్మన్ వై.వీ సుబ్బారెడ్డి పిటిషన్లు వేశారు.



# ఓపెన్ యూనివర్సిటీ దరఖాస్తు గడువును పొడిగింపు.....




విశాఖపట్నం జిల్లా(నేటి శుభోదయ): ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్శిటీ (ఇగ్నో) జూలై 2024 విద్యా సంవత్సరానికి వ్యతిరేకంగా తాజా ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీని పొడిగించింది. ఆన్‌లైన్ దూరవిద్య (ఓ డీ ఎల్ ) మరియు ఆన్‌లైన్ ప్రోగ్రామ్‌లలో జూలై 2024 సెషన్‌లో దరఖాస్తు చేసుకోవాలనుకునే విద్యార్థులకు ఇప్పుడు చివరి తేదీ అక్టోబర్ 15...అంతకుముందు, ఓ డీ ఎల్ మరియు ఆన్‌లైన్ ప్రోగ్రామ్‌ల కోసం నమోదు చేసుకోవడానికి చివరి తేదీ సెప్టెంబర్ 30.అధికారిక వెబ్‌సైట్... .iop.ignouonline.ac.in

# ఈ నెల 5వ తేదీన పీఎం కిసాన్ నిధుల విడుదల



విశాఖపట్నం జిల్లా(**నేటి శుభోదయ**): పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద 18వ విడత నిధులను కేంద్రం ఈ నెల 5న విడుదల చేయనుంది. దీని ద్వారా 9కోట్ల మందికి పైగా రైతులకు లబ్ధి చేకూరనుంది. పీఎం కిసాన్ పథకం కింద రైతులు విడతకు రూ.2 వేలు పొందాలంటే ఇ-కేవైసీ తప్పని సరిగా చేయించుకోవాలని అధికారిక వెబ్సైట్లో తెలిపారు. ఎవరైనా ఇ-కేవైసీ చేయించు కోకపోతే వెంటనే పూర్తి చేయాలని తెలిపారు.

## శ్రీవారి దర్శనానికి ఎంత సమయమంటే?



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ఏపీలో తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. వైకుంఠం క్యూకాంప్లెక్స్ లోని 31 కంపార్టుమెంట్లు భక్తులతో నిండిపోయాయి. ఇక టోకెన్లు భక్తులకు శ్రీవారి సర్వ దర్శనానికి 12 గంటల సమయం పడుతోంది. నిన్న 80,613 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. 24,403 మంది తలనీలాలు సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కానుకల రూపంలో శ్రీవారి హుండీ ఆదాయం రూ.2.92 కోట్లు వచ్చిందని టీటీడీ తెలిపింది.

## ఇంద్రకీలాద్రిపై మొదటి రోజు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ఏపీలో గురువారం నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలలో మొదటిరోజున శ్రీ బాలాత్రిపుర సుందరీదేవి అలంకారంలో బెజవాడ కనకదుర్గమ్మ భక్తులకు దర్శనమిస్తోంది. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భక్తులకు పూర్ణఫలం అందించే అలంకారం బాలా త్రిపుర సుందరీదేవి. ఈ తల్లిని ఆరాధిస్తే మనోవికారాలు తొలగిపోతాయనీ, సర్వ సంపదలు కలుగుతాయని భక్తుల నమ్మకం. అయితే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేసింది.

## రేపు తిరుమలకు చంద్రబాబు



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజు శుక్రవారం జరిగే ధ్వజారోహణంలో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టు వస్త్రాలును సీఎం సమర్పించ నున్నారు. ఉండవల్లి నుంచి శుక్రవారం సాయంత్రం హెలికాప్టర్లో బయలుదేరి విజయవాడ లోని విమానాశ్రయం చేసుకుంటారు. అక్కడి నుంచి బయలుదేరి 5.10గంటలకు తిరుపతి చేరుకుంటారు. రాత్రి 7.40 గంటలకు బేడి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుంటారు. అనంతరం ప్రభుత్వం తరపున చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి శ్రీవారికి పట్టు వస్త్రాలను సమర్పిస్తారు.

# నేటి నుంచి టెట్

**గంటన్నర ముందే పరీక్షా కేంద్రంలోకి అనుమతి**

**నేటి నుంచి ఉపాధ్యాయ అర్హత పరీక్షలు (టెట్) జరుగనున్నాయి.**

**ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో పరీక్షలు జరుగనున్నాయి.**




**ఉదయం 9:30 నుంచి 12 వరకు,**

విశాఖపట్నం జిల్లా**(నేటి శుభోదయ):** మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరుగనున్నాయి. పరీక్షా సమయానికి గంటన్నర ముందుగానే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు. మొత్తం 108 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. దివ్యాంగులకు అదనంగా 50 నిముషాల సమయాన్ని కేటాయించారు. మొత్తం 813 మంది దివ్యాంగులు సహాయకులను ఏర్పాటు చేసుకున్నారు. పరీక్షా కేంద్రాలలో అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ఏపీ టెట్ హాల్ టికెట్ డౌన్లోడ్ లింక్ https://aptet.apcfss.in/CandidateLogin.do

## సన్న వడ్లకు 500 బోనస్.. సీఎం రేవంత్ కీలక ఆదేశాలు



హైదరాబాద్: తెలంగాణలో ధాన్యం కొనుగోళ్లపై అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు జారీ చేశారు. సన్నవడ్లకు ప్రత్యేక కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే, సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలని వ్యవసాయ అధికారులను సీఎం ఆదేశించారు. సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్లో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్.. రాష్ట్ర వ్యాప్తంగా ఏడు వేల ఐకేపీ సెంటర్లు ఏర్పాటు చేయాలి. అవసరమైన చోట కొత్త ఐకేపీ సెంటర్లు కూడా పెట్టాలి. సన్నవడ్ల కొనుగోలుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి. సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలి. ఐకేపీ సెంటర్లకి సీరియల్ నెంబర్లు ఇవ్వాలి. సన్నవడ్లపై ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలి. ధాన్యం కోసం గోనె సంచులు అందుబాటులో ఉండాలి. ధాన్యం కొనుగోలులో వ్యవసాయ అధికారులు భాగం కావాలి. కొనుగోలు చేసిన ధ్యానం వెంటనే తరలించేందుకు ఏర్పాట్లు చేయాలి. ఐకేపీ సెంటర్లలో ధాన్యం తడవకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. కలెక్టర్లు ప్రతీరోజూ రెండు గంటల పాటు ధాన్యం కొనుగోలుపైన సమీక్ష జరపాలి. ధాన్యం కొనుగోళ్లపైన కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలి. సరిహద్దు రాష్ట్రాల నుంచి ధాన్యం రాష్ట్రంలోకి రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. కలెక్టర్లు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాల్సిందే. ధాన్యంలో తాలు, తరుగు, తేమ పేరుతో రైతులను మోసం చేసేవారిని సహించవద్దు. అలాంటి వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలి. రాష్ట్రంలో వంద శాతం రైతులు సన్నబియ్యం పండించేలా చొరవ చూపించాలి. వాతావరణ శాఖ నుంచి వచ్చే సూచనల ప్రకారం ఐకేపీ సెంటర్లలో కొనుగోళ్లు ఏర్పాట్లు చేయాలి అంటూ అధికారులను ఆదేశించారు.

# ప్రమాదంలో ప్రపంచం



వరస సంక్షోభాలతో నిరంతరం నెత్తురోడే పశ్చిమాసియా అందరూ చూస్తుండగానే పూర్తి స్థాయి యుద్ధంలోకి జారుకున్నట్టు కనబడుతోంది. ఇజ్రాయెల్ రాజధాని టెల్ అవీవ్, మరో ప్రధాన నగరం జెరూసలేంలపై మంగళవారం రాత్రి ఇరాన్ క్షిపణులతో విరుచుకుపడటం, ఆ వెంటనే హెజ్బొల్లా మిలిటెంట్లు టెల్అవీవ్లోని మొసాద్ ప్రధాన కార్యాలయంపై క్షిపణులతో దాడిచేయటం...ఇజ్రాయెల్కు దన్నుగా తాము సైతం రంగంలోకి దిగుతామని అమెరికా హెచ్చరించటం పరిస్థితులు వికటిస్తున్నాయన్న సంకేతాలిస్తున్నాయి. ఇరాన్-ఇజ్రాయెల్ నేరుగా తలపడటం ఇక లాంఛనం. ఒకపక్క తన కవ్వింపు చర్యలే ఇరాన్ను ప్రతీకారదాడికి పురిగొల్పాయని బట్టబయలైనా ఇరాన్ దాడిని వ్యతిరేకించలేదన్న కారణంతో ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ను 'అవాంఛిత వ్యక్తి'గా ప్రకటించి, తమ దేశంలో అడుగుపెట్టనీయబోమని నిషేధం విధించటం ఇజ్రాయెల్ తెంపరితనానికి నిదర్శనం. శరపరంపరగా వచ్చిపడుతున్న క్షిపణులను పూర్తిగా నిరోధించటం ఇజ్రాయెల్ గర్వంగా చెప్పుకునే రక్షణ ఛత్రం ఐరన్ డోమ్ వల్ల కూడా కాలేదంటే ఇరాన్ దాడి తీవ్రత ఎంతటిదో అర్థం చేసుకోవచ్చు. ప్రాణనష్టం పెద్దగా లేకపోయినా భారీ భవనాలు నేలమట్టం కావటం, పౌరులు కకావికలై పరుగులు తీయటం, ప్రభుత్వాదేశాలతో పది లక్షలమంది ప్రజలు బంకర్లలో తలదాచుకోవటం ఇటీవలికాలంలో ఇదే మొదటిసారి. గాజాలో తన లక్ష్యం పూర్తిచేయగలిగానని భావిస్తున్న ఇజ్రాయెల్... రెండురోజుల క్రితం లెబనాన్పై పంజా విసరడం ప్రారంభించింది. హెజ్బొల్లా నేత నస్రల్లాను హతమార్చింది. ఆ సమయానికి ఆయనతో పాటున్న తమ రెవల్యూషనరీ గార్డ్స్ జనరల్ అబ్బాస్ నిల్ఫోరుషాన్ సైతం ప్రాణాలు కోల్పోవటం ఇరాన్ జీర్ణించుకోలేకపోతోంది. అందుకే అది తాజా దాడికి దిగింది. నిజానికి ఇరాన్ను ఏనాడూ ఇజ్రాయెల్ ప్రశాంతంగా ఉండనీయలేదు. అది అణ్వాయుధ దేశంగా మారవచ్చునన్న భీతితో గూఢచర్యం సాగిస్తూ పేరెన్నికగన్న శాస్త్రవేత్తలను... ప్రభుత్వంలో, సైన్యంలో కీలకపాత్ర పోషిస్తున్న వారిని హతమార్చటం ఇజ్రాయెల్ ఒక విధానంగా పెట్టుకుంది. మొన్న ఏప్రిల్లో సిరియాలోని డమాస్కస్లో ఇజ్రాయెల్ సాగించిన దాడిలో ఇరాన్కు చెందిన సైనిక నిపుణుడు, దౌత్యవేత్త మరణించారు. జూలైలో హెజ్బొల్లా నాయకుడు ఇస్మాయెల్ హనియేను ఇరాన్లో ఉండగా ఇజ్రాయెల్ హతమార్చింది. ఇలాంటి ఉదంతాలు జరిగిన ప్రతిసారీ డ్రోన్లతో ఇరాన్ ప్రతీకార దాడులకు దిగినా వాటివల్ల ఏనాడూ ఇజ్రాయెల్ పెద్దగా నష్టపోలేదు. ఇరాన్ దాడి అనంతరం అంతర్జాతీయ మార్కెట్లో బుధవారం ముడి చమురు ధర భగ్గున మండిన తీరు సమీప భవిష్యత్తులో ముంచుకురాబోతున్న ఆర్థిక సంక్షోభాన్ని సూచిస్తోంది. ఇజ్రా యెల్ దాదాపు ఏడాదికాలంగా అన్ని రకాల వినతులనూ బేఖాతరు చేసి గాజా, వెస్ట్బ్యాంక్లలో సాగిస్తున్న నరమేధం తొలుత పశ్చిమాసియానూ, ఆ తర్వాత ప్రపంచాన్నీ యుద్ధం అంచుల్లోకి నెడుతున్నదని విశ్లేషకులు హెచ్చరిస్తూనే ఉన్నారు. నిరుడు అక్టోబర్ మొదటివారంలో ఇజ్రాయెల్ భూభాగంలోకి హమాస్ మిలిటెంట్లు చొరబడి 1,200 మంది పౌరులను హతమార్చి, మరో 695 మందిని అపహరించుకుపోవటం ద్వారా హమాస్ దుస్సాహసానికి పాల్పడింది. ఇది ఉగ్రవాద చర్యగా ప్రకటించిన దేశాలు సైతం అనంతర ఇజ్రాయెల్ దాడులను అంగీకరించలేదు. ఐక్యరాజ్య సమితి ఖండించింది. అమెరికా కూడా గాజా నరమేధం విరమించుకోవాలని ఇజ్రాయెల్ను కోరిన మాట వాస్తవం. అలాగని అది ఏనాడూ ఇజ్రాయెల్కు ఆయుధ సరఫరా ఆపలేదు. ఫలితంగా ఇంతవరకూ దాదాపు 45,000 మంది గాజా పౌరులు మరణించారని అంటున్నారు. ఒకసారంటూ యుద్ధం మొదలైతే దాని గమనం, ముగింపు ఎవరి చేతుల్లోనూ ఉండవు. దాని తోవ అది వెదుక్కుంటుంది. రెండో ప్రపంచ యుద్ధ పర్యవసానాలు చూశాక మళ్లీ ఆ ఉత్పాతం జరగనీయరాదని ప్రపంచ దేశాలు ప్రతినబూనాయి. ఎందుకంటే ఆ యుద్ధంలో అయిదున్నర కోట్ల మంది సాధారణ పౌరులు, మరో రెండున్నరకోట్లమంది సైనికులు మరణించారు. కోట్లాదిమంది క్షతగాత్రులయ్యారు. ఒక్క సోవియెట్ యూనియన్లోనే దాదాపు రెండున్నర కోట్లమంది మరణించారు. మరో 90 లక్షలమంది వరకూ వ్యాధుల బారినపడ్డారు. కానీ విస్తరణ కాంక్షతో తహతహ లాడే అగ్రరాజ్యాలు తమ ట్కర్ఫ్రి జం వదులుకోలేదు. ఆ వెనువెంటనే తమకు అలవాటైన యుద్ధ క్రీడ ప్రారంభించాయి. వర్తమాన పరిణామాలు దాని పర్యవసానమే. న్యూయార్క్ టైమ్స్ పరిశోధక పాత్రికేయురాలు అనీ జాకబ్సన్ యుద్ధం వల్ల మానవాళికి కలగబోయే హాని గురించి చెప్పిన అంశాలైనా అగ్రరాజ్యాల కళ్లు తెరిపించాలి. అణ్వాయుధ యుద్ధం కేవలం 72 నిమిషాల్లో భూగోళంపై 60 శాతం జనాభాను తుడిచిపెడుతుందని హెచ్చరించారామె. ఇజ్రాయెల్కు అమెరికా అండదండలున్నట్టే ఇరాన్కు రష్యా, చైనాల ఆశీస్సులున్నాయి. దానికి హమాస్, హిజ్బొల్లా గ్రూపులు, యెమెన్లోని హౌతీలు, ఇరాక్, సిరియాల్లోని షియా మిలిటెంటు సంస్థలూ మరింత దగ్గరవుతాయి. ఇజ్రాయెల్తో సాన్నిహిత్యం నెరపుతున్న ఈజిప్టు, జోర్డాన్లకూ, ఆ తోవనే వెళ్తున్న సౌదీ అరేబియాకూ సంకటస్థితి ఏర్పడుతుంది. ఈ వైరిపక్షాలన్నీ కొంత హెచ్చు తగ్గులతో ప్రపంచాన్ని సర్వనాశనం చేయగల మారణాయుధాలతో సంసిద్ధంగా ఉన్నాయి. అందుకే పాలస్తీనా ఆవిర్భావానికి సహకరించటం, దుందుడుకు విధానాలకు స్వస్తిపలకడం వంటి చర్యలే పశ్చిమాసియాకూ... మొత్తం ప్రపంచానికీ ప్రశాంతతనిస్తాయని ఇజ్రాయెల్ గుర్తించాలి. అమెరికా వివేకంతో మెలిగి సామరస్య ధోరణులకు తోడ్పాటునందించాలి.

# అమెరికా వైఖరి ఎవరికి లాభం?



ఒకవైపు ఇజ్రాయెల్, ఇరాన్ పేట్రేగిపోవడానికి, మరోవైపు రష్యా, ఉక్రెయిన్ యుద్ధం కొనసాగుతుండడానికి అగ్రరాజ్యం అమెరికా వైఖరియే పరోక్ష కారణంగా విశ్లేషకులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఈ ఆరోపణలు నిజమనడానికి వెనుక నుండి ఒక వర్గానికి ఏకపక్షంగా అమెరికా కొమ్ముకాస్తున్న సంఘటనలు కనిపిస్తున్నాయి. మంగళవారం (అక్టోబర్ 1) రాత్రి 10.30 గంటల ప్రాంతంలో ఇరాన్ అకస్మాత్తుగా ఇజ్రాయెల్పై క్షిపణుల వర్షం కురిపించింది. ఒక అరగంటసేపు ఇజ్రాయెల్ను ఉక్కిరిబిక్కిరి చేసింది. ఆ సమయంలో అమెరికా అధ్యక్షుడు బైడెన్ తన సైన్యానికి ఇజ్రాయెల్కు సహాయంగా రంగంలోకి దూకాలని పిలుపు ఇవ్వడం తీవ్రంగా ఆక్షేపించవలసిన విషయం. ఇరాన్ క్షిపణుల దాడి చేస్తుందని అంతకు రెండు గంటలకు ముందే ఇజ్రాయెల్ను హెచ్చరించడం కూడా ఈ సందర్భంగా గమనించాల్సిన విషయం. పశ్చిమాసియాలో రావణ కాష్ఠంలా రణజ్వాలలు ఎగసిపడుతుంటే మధ్యవర్తిత్వం వహించి ఆయా దేశాల మధ్య ప్రతీకారాగ్నిని చల్లార్చవలసిన అగ్రరాజ్యం ఆ మంటలకు చలికాచుకుంటుండడంలో వ్యూహం ఏమిటి? ఇజ్రాయెల్, హమాస్, ఇరాన్ వీరంతా ఒకరినొకరు దాడులతో, ప్రతిదాడులతో దేశాలను శ్మశానంగా మార్చి, ప్రజానీకంలో కనీసం రోగులనైనా కొనఊపిరితో బట్టకట్టనీయకుండా మారణహోమం సాగుతుంటే మిగిలిన నెత్తురుటేరుల మట్టిని ఎవరైనా ఎలా పాలించగలుగుతారు? పాలించి ఏం సాధిస్తారు. ఇది కేవలం రాక్షసత్వం తప్ప మరేం కాదు. అగ్రరాజ్యం అమెరికా ఇదంతా ఏమీ పట్టనట్టు ప్రేక్షక పాత్ర వహించడమే కాకుండా తన మిత్రపక్షం ఇజ్రాయెల్కు అన్ని విధాలా అండదండలు అందిస్తోంది. ఇజ్రాయెల్కు, హమాస్ సంస్థకు గాజాలో సాగుతున్న యుద్ధంలో తక్షణం మానవతాయుతంగా కాల్పుల విరమణను పాటించాలంటూ ఐక్యరాజ్యసమితి కొన్ని నెలల క్రితమే చొరవ తీసుకుని భద్రతా మండలిలో తీర్మానాన్ని ప్రతిపాదించగా వీటో అస్త్రం ద్వారా అమెరికా మోకాలడ్డడం ఎవరూ మర్చిపోలేదు. గత కొన్ని నెలలుగా సాగుతున్న ఈ యుద్ధం ప్రపంచ శాంతికి ప్రమాదకరంగా మారుతున్నదని హెచ్చరిస్తూ ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రస్ ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు. అత్యంత మానవ విషాదాన్ని అరికట్టడానికి ఐక్యరాజ్యసమితి అరుదుగా ప్రయోగించే నిబంధన కింద ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు. 15 మంది సభ్యులు గల భద్రతా మండలిలో తీర్మానానికి అనుకూలంగా 13 మంది ఓటు వేయగా, బ్రిటన్ గైర్హాజరైంది. అమెరికా ఒక్కటే వీటోను ప్రయోగించి తీర్మానం అమలులోకి రాకుండా నీరు కారించింది. ఈ తీర్మానం అమలైతే హమాస్కే మేలు జరుగుతుందని ఆనాడు అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు వితండవాదన లేవదీశాయి. ఇజ్రాయెల్పై మొదట హమాస్ జరిపిన దాడిలో 1700 మంది దుర్మరణం పాలయ్యారు. ఆ సమయంలో హమాస్ కొంత మంది ఇజ్రాయెలీలను బందీలుగా తీసుకెళ్లింది. ఇదంతా వాస్తవమే. కానీ బందీలను విడిపిస్తామని, హమాస్ను మట్టుబెడతామని ఇజ్రాయెల్ అప్పటి నుంచి సాగిస్తున్న దాడుల్లో ఎన్ని వేల మంది ప్రాణాలు కోల్పోయారో ప్రపంచానికి తెలిసిందే. 1967 లో వారం రోజుల పాటు జరిగిన యుద్ధంలో తూర్పు జెరూసలెం సహా జోర్డాన్ నది పశ్చిమతీరం, గాజా ప్రాంతం ఇజ్రాయెల్ స్వాధీనమైపోయాయి. ఈ రెండు ప్రాంతాల్లోని పాలస్తీనియన్లు ఇజ్రాయెల్ దయాదాక్షిణ్యాల మీదనే బతుకుతున్నారు. వారికి గుర్తింపు పొందిన సొంత భూభాగమంటూ లేదు. ఇజ్రాయెల్, పాలస్తీనా దేశాలు రెండూ ఇరుగుపొరుగున శాంతియుత సహజీవనం సాగించేలా ఏర్పాటు జరగాలనే ప్రతిపాదన ఉన్నప్పటికీ, అందుకు అమెరికా సహకరించడం లేదు. ఈ నేపథ్యంలో హమాస్ అవతరించి గాజా భూభాగంలోని పాలస్తీనియన్ల మద్దతు పొందుతోంది. అమెరికాలో అధికారంలోకి ఎవరు వచ్చినా అక్కడి యూదు ఓట్ల పరంగానూ, అరబ్ దేశాలను అణచి ఉంచే కుతంత్రం కోసం అంతర్జాతీయ రాజకీయాల్లో పైచేయి సాధించడం కోసం స్వతంత్ర పాలస్తీనా వ్యతిరేక వైఖరిని అమెరికా కొనసాగిస్తోంది. ఇజ్రాయెల్ దురాక్రమణకు కొమ్ముకాస్తూ వస్తోంది. పాలస్తీనాకు స్వతంత్ర దేశాన్ని ఇవ్వనంత వరకు ఇలాగే పరస్పర దాడులు కొనసాగుతూ ఉంటాయి. మారణ హోమం, రక్తపాతం తరచుగా సంభవిస్తూనే ఉంటాయి. ఇజ్రాయెల్కు దాని మద్దతుదారులైన అమెరికా, పాశ్చాత్య దేశాలకు కావలసింది కూడా ఇదే. అంతర్జాతీయ రంగంలో అమెరికా బలం సన్నగిల్లితే కానీ ఇజ్రాయెల్ దారికి వచ్చే సూచనలు లేవు. మరోపక్క ఉక్రెయిన్ రష్యా యుద్ధం ఎంతకాలం ఇంకా కొనసాగుతుందో చెప్పలేం. ఉక్రెయిన్ సొంత బలంతో కాకుండా అమెరికా నుంచి లభించే ఆయుధ సాయంతో రష్యాతో ఢీకొంటోంది. ఇదిలా ఉండగా ఇజ్రాయెల్కు వ్యతిరేకంగా చైనా ఇరాన్కు మద్దతు ఇచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పాలస్తీనియన్ల పరిస్థితి దయనీయంగా

# పంటల బీమాలో 'ప్రైవేటు'తో ప్రయోజనం లేదు!



అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఒక సమగ్ర పంటల బీమా పథకాన్ని పునరుద్ధరిస్తామని చెప్పింది. ఈ హామీ అమలులో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం తనదైన ప్రత్యేక ముద్రతో కూడిన పంటల బీమా పథకాన్ని తిరిగి ప్రారంభించి రైతాంగాన్ని ఆదుకోవాలని నిర్ణయించింది. అంతేకాకుండా భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా పంటల బీమా పథకానికి రైతులు చెల్లించాల్సిన ప్రీమియం వాటాను కూడా ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని నిర్ణయించింది. రైతు మీద ఎలాంటి ఆర్థిక భారం లేకుండా అన్ని పంటలను పూర్తిస్థాయిలో సమగ్ర పంటల బీమా పథకం కింద తీసుకొచ్చి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు జరిగే నష్టానికి పరిహారాన్ని చెల్లించి రైతులలో ఆత్మస్థైర్యాన్ని నింపాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తీసుకుంది. గతంలో అమలు చేసిన వివిధ పంట బీమా పథకాలను మూడు దశలుగా విశ్లేషిద్దాం. మొదటి దశ (1985–2000). 1972లో మొదటిసారి గుజరాత్ రాష్ట్రంలో పత్తి పంటతో మొదలైన పంటల బీమా పథకం ప్రయోగాత్మకంగా పరిమితంగా కొన్ని రాష్ట్రాల్లో అమలు చేసిన తర్వాత పూర్తిస్థాయి పంటల బీమా పథకం 1985లో మొదలైంది. ఆనాటి ప్రధాని రాజీవ్గాంధీ ముందు చూపుతో సమగ్ర పంటల బీమా పథకాన్ని తీసుకువచ్చి 16 ప్రధాన వ్యవసాయ రాష్ట్రాలకు విస్తరింపజేసి అన్ని ప్రధాన పంటలకు వర్తింపచేశారు. ఈ పథకాన్ని ప్రభుత్వ రంగంలోని జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అమలు చేశారు. ఈ కాలంలో సుమారు ఏడు కోట్ల 63 లక్షల మంది రైతులు పంటల బీమా పరిధిలోకి రావడంతో పాటు సుమారుగా రూ.2,319 కోట్ల నష్టపరిహారాన్ని పొందారు. అయితే మొత్తం బీమా సంస్థకు చెల్లించిన ఇన్సూరెన్స్ ప్రీమియం కేవలం రూ.400 కోట్లు మాత్రమే. అనగా రైతులు, రైతుల తరపున ప్రభుత్వం చెల్లించిన మొత్తం ప్రీమియం కంటే వచ్చిన నష్టపరిహారం సుమారుగా ఐదు రెట్లు ఎక్కువ. రెండవ దశ (2001–2015). పంటల బీమా పరిధిని మరింత విస్తరించి జాతీయ వ్యవసాయ బీమా పథకం 2001లో భారతదేశ వ్యాప్తంగా అన్ని ప్రధాన పంటలకు విస్తరింప చేశారు. ఈ దశలోనే పంటల బీమా అమలు ప్రాముఖ్యతను గుర్తించి 'భారత వ్యవసాయ బీమా కంపెనీ' (అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా) అనే స్వతంత్ర సంస్థను 2002లో ఏర్పాటు చేసి ఈ సంస్థ ద్వారా ఈ జాతీయ పంటల బీమా పథకాన్ని 2015 వరకు అమలు చేశారు. అయితే, ఈ దశలోనే 2010–11 ప్రాంతంలో అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీతో పాటు ప్రైవేట్ సంస్థలను కూడా పంటల బీమా రంగంలోకి తీసుకురావాలని నిర్ణయించారు. ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో ప్రయోగాత్మకంగా రెండు సంవత్సరాలు (2011–12, 2012–13) కొన్ని రాష్ట్రాల్లో కొన్ని పంటలకు సవరించిన పంటల బీమా పథకాన్ని అమలు చేశాక, ఈ పథకం ద్వారా రైతులకు ప్రయోజనం లేదని భావించి 2013లో నిలిపివేశారు. ఎందుకంటే ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యంతో అమలైన సవరించిన పంటల బీమా పథకం ద్వారా చెల్లించిన నష్టపరిహారం కేవలం రూ.237కోట్లు మాత్రమే, కానీ సేకరించిన ప్రీమియం దాదాపు రూ.825కోట్లు. మరోవైపు భారత ప్రభుత్వ రంగ సంస్థ అయిన అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అమలు చేసిన జాతీయ వ్యవసాయ బీమా పథకం కింద ఇదే కాలంలో సేకరించిన ప్రీమియం రూ.7,565 కోట్లు అయితే రైతులకు చెల్లించిన నష్టపరిహారం రూ.25,000 కోట్లు. మూడవ దశ (2016 నుండి నేటి వరకు). కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చాక 2016లో ప్రధానమంత్రి పంటల బీమా పథకాన్ని భారీ అంచనాలతో తీసుకువచ్చారు. ఈ పథకం అమలులో పంట బీమా రంగంలోకి ప్రైవేటు సంస్థలకు గేట్లు తెరిచారు. అంతేకాకుండా బీమా సంస్థలకు చెల్లించే ప్రీమియాన్ని గతంలో అమలు చేసిన పంట బీమా పథకాలతో పోలిస్తే రెండు నుంచి మూడు రెట్లు పెంచారు. దీని ఫలితంగా ఎన్నో ప్రైవేట్ సంస్థలు పంటల బీమా రంగంలోకి పుట్టగొడుగుల్లాగా పుట్టుకొచ్చాయి. ఇటీవల ఒక నివేదికలో 2020–23 మధ్య కాలంలో భారతదేశంలో మొత్తం ప్రీమియం రూపంలో సుమారు రూ.28,000 కోట్లు వివిధ బీమా సంస్థలకు చెల్లించినట్లు, అదే కాలంలో కేవలం రూ.8000 కోట్లు మాత్రమే ఈ బీమా సంస్థలు రైతులకు నష్టపరిహారం రూపంలో తిరిగి చెల్లించినట్లుగా తెలుస్తుంది. దీన్నిబట్టి పంటల బీమా రంగంలోని ప్రైవేట్ సంస్థలు ఏ విధంగా లాభాలు ఆశిస్తున్నాయో అర్థం అవుతున్నది. తెలంగాణ రాష్ట్రంలో కూడా ఈ పథకాన్ని 2019 వరకు నాటి టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యంతో అమలు చేసింది. ఒకవైపు రైతుల వాటా మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం వాటాల కింద ప్రీమియం రూపంలో ఈ ప్రైవేట్ సంస్థలకు వేల కోట్లు ధారాదత్తం చేయబడ్డాయి. ఇదే కాలంలో, తెలంగాణలోని రైతాంగానికి ఏ ప్రైవేట్ సంస్థ కూడా ఎలాంటి పంట నష్టపరిహారం ఆశించినట్టుగా చెల్లించలేదు. దీనిని నెపంగా చూపించి ప్రత్యామ్నాయ పంటల బీమా పథకాన్ని ప్రవేశపెట్టకుండా నాటి టీఆర్ఎస్ ప్రభుత్వం 2020 నుంచి పంటల బీమా పథకాన్ని పూర్తిగా నిలిపివేసింది. తెలంగాణ ప్రభుత్వం తీసుకువస్తున్న నూతన పంటల బీమా పథకానికి ఈ అనుభవాలను ఒక గీటురాయిగా పరిగణించాలి.

ప్రస్తుత వానాకాలంలో వరి పంట సుమారు 50 లక్షల ఎకరాలు, పత్తి 42 లక్షల ఎకరాలు, మొక్కజొన్న 5 లక్షల ఎకరాలు, మిరప లక్ష ఎకరాలలో సాగు చేస్తున్నట్టుగా అంచనాలు వస్తున్నాయి. దీని ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన నూతన పంటల బీమా పథకానికి రైతుల వాటా కింద సుమారు రూ.1600కోట్లు, రాష్ట్ర ప్రభుత్వ వాటా కింద మరో రూ.2000కోట్లు- మొత్తం సుమారు రూ.3600 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం బీమా సంస్థలకి ప్రీమియం రూపంలో ప్రతి ఏటా చెల్లించాలి. అదేవిధంగా ఒకవేళ కేంద్రం రూపొందించిన ప్రధానమంత్రి పంటల బీమా పథకాన్ని యథావిధంగా అమలు చేసినట్లయితే కేంద్ర ప్రభుత్వం వాటా కింద మరో రూ.2000కోట్లు బీమా సంస్థలకు నేరుగా చెల్లించాలి. అనగా తెలంగాణలో రైతాంగాన్ని పూరిస్థాయిలో పంటల బీమా పరిధిలోకి తీసుకురావాలంటే సుమారుగా రూ.5,600కోట్లు మొత్తం ప్రీమియం రూపంలో బీమా సంస్థలకు చెల్లించాలి. అయితే ప్రధానమంత్రి పంటల బీమా పథకాన్ని యథావిధిగా అమలు చేసి ప్రీమియంలో కేంద్ర ప్రభుత్వ వాటా కూడా పొందాలంటే ప్రైవేట్ రంగ సంస్థలను విధిగా భాగస్వామ్యం చేయాలి. టెండర్ విధానం ద్వారా బీమా సంస్థలను ఎంపిక చేయాలి. ఇదే జరిగితే ప్రైవేట్ సంస్థలు సాధ్యమైనంత వరకు తక్కువ ప్రీమియంతో టెండర్ దక్కించుకొని పంటల బీమా పథక ప్రయోజనాలను రైతాంగానికి దక్కకుండా వివిధ అనైతిక పద్ధతులు, షరతులతో రైతాంగాన్ని నట్టేట ముంచే ప్రమాదం ఉంది. గతంలో ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో అమలైన పంటల బీమా పథకాలు చెబుతున్న అనుభవాలు కూడా ఇవే. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న పంటల బీమా పథకం ద్వారా రైతులకు నిజంగా ప్రయోజనం జరగాలంటే ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యాన్ని పూర్తిగా నిషేధించి రాష్ట్ర ప్రభుత్వం తనదైన ప్రత్యేక ముద్రతో ఈ పథకాన్ని భారత ప్రభుత్వ రంగ సంస్థ అయిన అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అమలు చేయాలి. ఒకవేళ అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా పంటల బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలనుకుంటే కేంద్ర ప్రభుత్వం ప్రీమియంలోని తన వాటాను ఈ ప్రభుత్వ రంగ బీమా సంస్థకు చెల్లించదు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం తన వాటా, రైతుల వాటాతో కూడిన ప్రీమియంతో (సుమారు రూ.3600 కోట్లతో) ఎలాంటి టెండర్ విధానం అవసరం లేకుండా అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ భాగస్వామ్యంతో రైతులకు మరింత ప్రయోజనం కలిగించే విధంగా పంటల బీమా పథకం అమలు చేసే అవకాశం ఉంది. ఒకవేళ నష్టపరిహారం కనుక రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే మొత్తం ప్రీమియం కంటే తక్కువ ఉన్నట్టయితే, ఆ మిగులు ప్రీమియంలో (కంపెనీ లాభం) సింహభాగాన్ని తిరిగి అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించే అవకాశం కూడా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా విధివిధానాలను రూపొందించి ప్రయోజనాత్మకమైన ప్రత్యామ్నాయ పంటల బీమా పథకాన్ని తీసుకొస్తుందని ఆశిద్దాం.

## కేటీఆర్‌ను టార్గెట్ చేసి దాడులు చేస్తున్నారు



**హైదరాబాద్,:** హైడ్రా విషయంలో హైకోర్టు హెచ్చరించినా సీఎం రేవంత్ రెడ్డి ఆర్డినెన్స్ తెచ్చారని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ అన్నారు. బీజేపీ గవర్నర్ హైడ్రా ఆర్డినెన్స్ కు ఆమోదం తెలిపారని, రేవంత్ రెడ్డి పాలనలో కేటీఆర్ కాన్వాయ్ పై దాడి జరిగిందని ఆయన మండిపడ్డారు. కేటీఆర్ ను టార్గెట్ చేసి దాడులు చేస్తున్నారని, మైనంపల్లి కేటీఆర్,హరీష్ రావులపై దాడులు చేస్తామని అంటున్నారని, రేవంత్ రెడ్డి కొట్టండి,చంపండి అనే మాటలను కాంగ్రెస్ నేతలు అమలు చేస్తున్నారన్నారు దాసోజు శ్రవణ్. కొండా సురేఖ మాటలు రాజకీయాలు అంటే అసహ్యం వేస్తోందని, గతంలో సీఎం రేవంత్ రెడ్డి కేటీఆర్ కొడుకుని ఉద్దేశించి అసభ్యంగా మాట్లాడారన్నారు. కేటీఆర్ పదేళ్లు రాష్ట్ర మంత్రిగా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను పెంచుతున్నారని, కొండా సురేఖ రాజకీయం కోసం సినిమా పరిశ్రమ వాళ్ళను అవమానించారని ఆయన అన్నారు. సినిమా పరిశ్రమలో ఉన్న వాళ్ళను తప్పుడు వ్యక్తులుగా మంత్రి కొండా సురేఖ చిత్రీకరించారన్నారు. కొండా సురేఖను రాహుల్ గాంధీ మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని, కొండా సురేఖ సమంత,నాగార్జున కాళ్ళు మొక్కి క్షమాపణ కోరాలన్నారు దాసోజు శ్రవణ్. అంతేకాకుండా..'మొన్నటి వరకు ఆంధ్రాలో చూసిన కల్చర్‌ను రేవంత్ రెడ్డి తెలంగాణకు తీసుకువస్తున్నారు. కొండా సురేఖ వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి ఎందుకు స్పందించలేదు. మూసీ సుందరీకరణపై పాలసీ డాక్యుమెంట్ ఉందా మూసీ నది రేవంత్ రెడ్డి స్వంత జాగీరు కాదు. మూసీ సుందరీకరణపై పరివాహక ఎమ్మెల్యేలతో మీటింగ్ ఎందుకు పెట్టలేదు. దేశాన్ని ఉద్దరిస్తున్నట్లు కూలుస్తున్నామని రేవంత్ రెడ్డి అంటున్నారు. జీహెచ్ఎంసీకి సంభంధం లేకుండా రేవంత్ రెడ్డి హైడ్రాను పెట్టుకున్నారు. మూర?త్వాన్ని వీడాలి. ఇందిరాగాంధీ గరీబీ హఠావో అనే నినాదాన్ని ఇచ్చింది. కాంగ్రెస్ నినాదం రేవంత్ రెడ్డికి తెలియదు. ఫార్మ్ హౌస్ లు ఇల్లీగల్ గా ఉంటే కూల్చండి. ఇల్లీగల్ నిర్మాణాలను కూల్చాలంటే ప్రభుత్వ నిబంధనలు ఉంటాయి. జీహెచ్ఎంసీని నిర్వీర్యం చేసి హైడ్రా అథారిటీని రేవంత్ రెడ్డి ఏర్పాటు చేశారు. రేవంత్ రెడ్డి ఉన్నంత వరకే మూసీ ఉండాలా మూసీ ఎప్పుడూ ఉండాలంటే రాజ్యాంగబద్ధంగా నిర్ణయాలు తీసుకోవాలి. జీహెచ్ఎంసీ ఆఫీసు చెరువులో ఉందని అంటున్నారు. భూసేకరణ పరిహారం చట్టం 2013 లో కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో చేసింది. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి నష్టం చేస్తున్నారు.' అని దాసోజు శ్రవణ్ అన్నారు.

## తిరుమల లడ్డూ కేసుపై సుప్రీం కీలక నిర్ణయం..!



**అమరావతి,:** ఏపీలో తీవ్ర సంచలనం రేపిన తిరుమల లడ్డూ నెయ్యి కల్తీ వ్యవహారంలో వచ్చిన ఆరోపణల నేపథ్యంలో సమగ్ర విచారణ కోరుతూ దాఖలైన పలు పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ ఇప్పటికే ప్రారంభమైంది. అయితే తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ విషయంలో విచారణ జరగకుండా ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు చేసిన బహిరంగ ప్రకటనల్ని గత విచారణలో సుప్రీంకోర్టు తప్పుబట్టింది. అంతే కాదు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జరుగుతున్న సిట్ దర్యాప్తుపైనా కీలక నిర్ణయం తీసుకునేందుకు సిద్దమైంది. ఈ మేరకు తిరుమల లడ్డూ పిటిషన్లపై విచారణను ఇవాళ్టికి వాయిదా వేసింది. అయితే ఇవాళ సొలిసిటర్ జనరల్ తిరుమల లడ్డూ కల్తీపై సిట్ దర్యాప్తు సరిపోతుందా లేక కేంద్ర దర్యాప్తు సంస్థ అయిన సీబీఐకి కేసు అప్పగించాలా అన్న దానిపై సుప్రీంకోర్టుకు అభిప్రాయం చెప్పాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఇవాళ విచారణకు సిద్ధమైన సుప్రీంకోర్టు ధర్మాసనం.. ఇతర కేసుల బిజీ కారణంగా విచారణను నేడు ఉదయానికి వాయిదా వేసింది.నేడు ఉదయం పదిన్నర గంటలకు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన అభిప్రాయాన్ని తెలియజేయాలని, దాని ఆధారంగా తిరుమల లడ్డూ కల్తీ అంశంపై సిట్ దర్యాప్తా లేక సీబీఐ దర్యాప్తా అన్నది తేలుస్తామని ప్రకటించింది. దీంతో నేడు జరిగే విచారణ కీలకంగా మారింది. ఇప్పటికే కేంద్రం అభిప్రాయం తీసుకున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన అభిప్రాయాన్ని సుప్రీంకోర్టుకు నివేదిస్తారు. దీని ఆధారంగా నేడు సుప్రీంకోర్టు తన నిర్ణయం ప్రకటించనుంది.

## కొండా సురేఖ పై నాగార్జున పరువు నష్టం దావా..



**హైదరాబాద్,:** మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై సినీ హీరో నాగార్జున కోర్టును ఆశ్రయించారు. నాంపల్లి కోర్టులో క్రిమినల్ డిఫమేషన్ పిటిషన్ దాఖలు చేశారు నాగార్జున తరపు న్యాయవాది. మంత్రి కొండా సురేఖ తన కుటుంబ పరువుకు నష్టం కలిగించారు అని నాగార్జున పిటిషన్ లో పేర్కొన్నారు. నిజానికి నిన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై మంత్రి కొండా సురేఖ సంచలన ఆరోపణలు చేశారు. నాగ చైతన్య విడాకులకు కేటీఆర్ కారణం అని, హీరోయిన్ ల ఫోన్ ట్యాప్ చేసింది నువ్వే (కేటీఆర్) కదా? అని ప్రశ్నించారు. హీరోయిన్ల జీవితాలతో అడుకుంది కేటీఆర్ అన్న ఆమె మత్తు పదార్థాలు అలవాటు చేసింది కేటీఆర్ అని తెలిపారు. కొంతమంది హీరోయిన్లు తొందరగా పెళ్లి చేసుకోవడానికి కారణం కేటీఆర్ అన్నారు. సినిమా ఇండస్ట్రీ నుండి కొందరు హీరోయిన్లు బయటకు వెళ్లిపోవడానికి గల కారణం కూడా కేటీఆర్ అని ఆమె ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు దుమారం రేపుతున్న క్రమంలో నిన్ననే నాగ చైతన్య తండ్రి, హీరో నాగార్జున స్పందించారు. "గౌరవనీయ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ గారి వ్యాఖ్యలని తీవ్రంగా ఖండిస్తున్నాను. రాజకీయాలకు దూరంగా ఉండే సినీ ప్రముఖుల జీవితాలని, మీ ప్రత్యర్థులని విమర్శించేందుకు వాడుకోకండి. దయచేసి సాటి మనుషుల వ్యక్తిగత విషయాలని గౌరవించండి. బాధ్యత గలిగిన పదవిలో ఉన్న మహిళగా మీరు చేసిన వ్యాఖ్యలు, మా కుటుంబం పట్ల మీరు చేసిన ఆరోపణలు పూర్తిగా అసంబద్ధం, అబద్ధం. తక్షణమే మీ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను." అని ఎక్స్‌లో రాసుకొచ్చారు. ఇక ఇప్పుడు ఆయన కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

## ఢిల్లీ కాలుష్యం.. చర్యలు తీసుకోకపోవటంపై సుప్రీం ఆగ్రహం



ఢిల్లీ: ఢిల్లీ కాలుష్యంపై సరైన చర్యలు తీసుకోకపోవటంలో విఫలమైనందుకు సుప్రీంకోర్టు.. కేంద్ర ప్రభుత్వంతో పాటు హర్యానా, పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఢిల్లీ కాలుష్యాన్ని తగ్గించటంపై సమావేశాలు జరపటం తప్ప క్షేత్రస్థాయిలో ఎటువంటి చర్యలు తీసుకోవలేదని అసహనం వ్యక్తం చేసింది. పంట వ్యర్థాలను కాల్చుతూ.. కాలుష్యానికి కారణమవుతున్న రైతులపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని సూటిగా ప్రశ్నించింది. ఈ క్రమంలో తమ ఆదేశాలను పాటించటం లేదని కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ (సీఎక్యూఎం)పై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. హర్యానా, పంజాబ్ ప్రభుత్వాలు పంట వ్యర్థాలు కాల్చిన వారి నుంచి నామమాత్రపు జరిమానాలు మాత్రమే వసూలు చేస్తోందని తెలిపింది. "కాలుష్య నియంత్రణ మండలి చివరి సమావేశం ఆగస్టు 29న జరిగింది. అందులో పంట వ్యర్థాల దహనంపై ఎలాంటి చర్చా జరగలేదు. సెప్టెంబర్ నెలలో ఒక్క సమావేశం కూడా జరగలేదు. సమావేశాలకు చాలా మంది కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు హాజరు కాలేదు. కాలుష్య నియంత్రణపై నిర్లక్ష్యంగా ఉన్నారు. కాలుష్యాన్ని తగ్గించడానికి నామమాత్రపు సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. దీనిపై ఎటువంటి చర్యలు కూడా తీసుకోవటం లేదు" అని జస్టిస్ అభయ్ ఎస్ ఓకా నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. ఇక.. ఈ విషయంపై కేంద్రం ప్రభుత్వం, ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ వారంలోగా అఫిడవిట్ దాఖలు చేయాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. అనంతరం సుప్రీంకోర్టు తదుపరి విచారణ అక్టోబర్ 16కు వాయిదా వేసింది.

# దళితుల్ని వెంటాడుతున్న పూనా ఒప్పందపు ఇనుప సంకెళ్లు!



"చరిత్ర అనేది నిందలు, పొగడ్తలతో కూడిన ఘటనల కథాహారం" అంటాడు అమెరికన్ రచయిత కాటన్ మాథర్, కానీ ఆ నిందలు పొగడ్తలు ఆయా వ్యక్తుల సంఘటనల సామాజిక నేపథ్యాన్ని బట్టి ఉంటాయనేది కాదనలేని మాట. స్వాతంత్రోద్యమంలో తన పాత్రకు, తానెంచుకున్న అహింసా శాంతి మార్గాలకు గాను మహాత్ముడన్న కీర్తిని దక్కించుకున్నాడు గానీ, తన రెండు దశాబ్దాల దక్షిణాఫ్రికా జీవితంలో నల్ల జాతీయుల పట్ల వివక్షాపూరిత వైఖరిని కలిగి ఉన్నాడనే ఆరోపణలు ఒకవైపు నుంచి, భారత్‌లో అంటరానివారి (దళితుల) రాజకీయ హక్కులను, అస్థిత్వాన్ని ధ్వంసం చేశాడనే ఆరోపణ మరోవైపు నుంచి మహాత్మా గాంధీ (మోహన్ దాస్ కరంచంద్ గాంధీ) ని వెంటాడుతూనే ఉంది. భారత ప్రభుత్వ చట్టం-1935 ద్వారా తీసుకువచ్చే రాజ్యాంగ సంస్కరణలు, ఎన్నికల విధానం గురిం చి 1931లో బ్రిటిష్ ప్రభుత్వం విస్తృత స్థాయిలో నిర్వహించిన రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో మైనారిటీలు, అణగారిన వర్గాల రక్షణకు సంబంధించి ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనే చర్చ జరిగిం ది. అదే రెండో రౌండ్ టేబుల్ సమావేశం.

### గాంధీ, అంబేద్కర్ విభేదాలకు మూలం

ఈ సమావేశంలో డా. బి.ఆర్ అంబేద్కర్ దళితులకు కావాల్సిన ప్రత్యేక రాజకీయ రక్షణలు హక్కు ల అవసరం గురించి తన వాదనను వినిపిస్తూ హిందూమత చట్రం అవతల ఉన్న అంటరానివారి రక్షణకు కేవలం మతపరమైన సంస్కరణలు సరిపోవని కులాన్ని, దాని దాడిని ఎదుర్కోవాలంటే న్యాయబద్ధమైన రాజకీయ విధానాలు, చట్టాలు కావాలని కోరుతూ వాళ్లకు కూడా మిగితా మైనా రిటీ వర్గాల మాదిరిగానే వారి ప్రతినిధులను వారే ఎన్నుకునే విధంగా ప్రత్యేక నియోజకవర్గాలను ప్రకటించాలని బ్రిటిష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గాంధీ ఆ వాదనను వ్యతిరేకిస్తూ అసలు దళితులకు ప్రత్యేక రాజకీయ రక్షణలు నియోజకవర్గాలు అవసరం లేదని అగ్రకులాల మనసుల్ని మార్చడం మాత్రమే హరిజనుల సమస్యకు పరిష్కారమని, అందుకు కాంగ్రెస్ తగు చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వానికి తెలియజేశారు. కుల వ్యవస్థ చెక్కుచెదరని స్వాతంత్ర్యం కావాలనేది గాంధీ కోరిక, స్వాతంత్ర్యంతో పాటు సమానత్వం రావాలని, కులవివక్ష, అంటరానితనం, బానిస త్వం పోవాలనేది అంబేద్కర్ పోరాటం. ఈ ఘర్షణలో భాగంగా గాంధీ - అంబేద్కర్‌ల మధ్య ఉన్న సైద్ధాంతిక విభేదాలు పతాకస్థాయికి చేరుకున్నాయి. మరుసటి సంవత్సరం, 1932 ఆగస్టు 4 నాడు ప్రధానమంత్రి రాంసే మెక్‌డోనాల్డ్ ఆధ్వర్యంలో బ్రిటిష్ ప్రభుత్వం అంబేద్కర్ డిమాం డ్లకు అనుకూలంగా కమ్యూనల్ అవార్డు పేరు మీద ప్రత్యేక నియోజకవర్గాలు ప్రకటించింది.

### అంబేద్కర్‌కి వ్యతిరేకంగా నాయకులను పోగేసి..

ఆ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని, అంటరానివారికి ప్రత్యేక నియోజకవర్గాలు ఇవ్వటం హిందూ సమాజాన్ని అస్థిరం చేస్తుంది కాబట్టి ఉమ్మడి నియోజకవర్గాల్లో భాగంగానే వారిని ఉంచాలని కోరుతూ పూనా జైలు నుంచి లేఖలు రాసి అక్కడే ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు గాంధీ. బదులుగా బ్రిటిష్ ప్రభుత్వం అంటరానివారికి కనీస రక్షణలు కొంత కాలానికైనా అవసరమని తాము భావిస్తున్నట్లు తెలపటం గాంధీని, కాంగ్రెస్ శ్రేణులను కలవరపెట్టింది.

గాంధీ ఆరోగ్యం క్షీణిస్తుందని అందుకు జరిగే పరిణామాలకు పూర్తి బాధ్యత అంబేద్కర్ వహించాలని కాంగ్రెస్ నాయకులు తమ మీడియా ద్వారా అంబేద్కర్‌ను దళితుల్ని భయభ్రాంతులకు గురిచేశారు. అటు ఆ ప్రచారం చేస్తూనే ఎంసీ రాజా లాంటి దళిత నాయకులను అంబేద్కర్‌కు వ్యతిరేకంగా పోగేసి ప్రత్యేక నియోజకవర్గాలు అవసరం లేదని ఒత్తిడి చేశారు.

### రెండింటికి మధ్యలో నలిగిపోయి..

"ఆ నిరాహారదీక్షలో ఆదర్శమేమీ లేదు, అదొక హీనమైన చర్య, అది ముమ్మాటికీ అంటరానివారి ప్రయోజనాలకు వ్యతిరేకం. అణిచివేతకు గురవుతున్న వారికి రాజ్యాంగ బద్ధంగా రావాల్సిన హక్కుల్ని వదులుకుని హిందువుల దయాదాక్షిణ్యాల మీద బతకమని చేసిన క్రూర బలప్రయోగ"మని గాంధీ దీక్షను ఖండిస్తూ తన రాజకీయాలు గాంధీకి వ్యతిరేకంగానే కొనసాగించాడు అంబేద్కర్. ఒకవైపు దళితుల రాజకీయ భవిష్యత్తును నిర్ణయించే హక్కులు, మరోవైపు క్షీణిస్తున్న గాంధీ ఆరోగ్యం రెండింటిలో నలిగిపోయి అంబేద్కర్ తన పోరాటాన్ని పక్కనపెట్టి పూనా జైలులో 1932 సెప్టెంబర్ 24 నాడు జరిగిన ఒడంబడికతో గాంధీ దీక్ష విరమణకు కారణమయ్యాడు. ఫలితంగా ప్రత్యేక నియోజకవర్గాల స్థానంలో రిజర్వుడు నియోజకవర్గాలు వచ్చాయి అదే విధానం ఇప్పటికీ కొనసాగుతున్నది.

### మా చేతులతో మా గొంతులు కోసుకున్నాం..

అంబేద్కర్ ఊహించినట్లుగానే దళితుల కోసం గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ చేస్తుందన్న పోరాటం మసకబారింది, ఆలయ ప్రవేశం కోసం మద్రాసు కేంద్రంగా తెచ్చిన చట్టాలను దళిత నాయకులే వ్యతిరేకించేటట్టు స్వయంగా కాంగ్రెస్ నాయకులే ఎత్తుగడలు వేశారు. జరిగిన నష్టం తెలుసుకున్న ఎంసీ రాజా లాంటి నాయకులు "మేము కాంగ్రెస్ అగ్రకుల నాయకులతో ఉమ్మడి నియోజకవర్గాల ప్రతిపాదనకు ఒప్పుకుని మా స్వాతంత్ర్యాన్ని ధ్వంసం చేసుకున్నాం మా చేతులతో మా గొంతులు కోయించే కుట్రలకు బలయ్యాం" అని అన్నారు. ఉమ్మడి నియోజకవర్గాల విషయంలో గాంధీ పంతం నెగ్గింది కానీ ఆయన చెప్పిన మానసిక మార్పు ఎటూ సాగటం లేదు, ఆయన ప్రతినిధిగా ఉన్న కాంగ్రెస్ పార్టీ అయినా, ఆయనను చంపినవాళ్ల వారసులుగా ముందుకొచ్చిన పార్టీ అయినా దళితుల పట్ల ఇప్పటికి అదే వైఖరిని చూపిస్తున్నాయి. ఏ పార్టీ కూడా కులం మీద గానీ అది వేసుకున్న సంస్కృతి ముసుగు మీద గానీ చిత్తశుద్ధితో దాడి చేయలేదు.

### నాటి ఇనుప సంకెళ్లు ఇంకా తెగలేదు..!

రిజర్వుడు స్థానాల్లో నుంచి ఎన్నికయ్యే నాయ కులు, వారి పార్టీల ప్రయోజనాలు మాత్రమే కాదు ఆయా నియోజకవర్గాల్లో ఉన్న దళితేతర హిందూ ఓటర్ల ప్రయోజనాలకు, అభిప్రాయాలకు అనుగుణంగా నడుచుకోవాల్సి ఉంటది. వాళ్ళను నొప్పించే పని ఏది చేయకూడదు. ఆఖరుకు అది ఆ నాయకుల వ్యక్తిగత లేదా దళితుల కనీస మాన వ మర్యాదను కాపాడే పని అయినా సరే. ఆధ్యా త్మిక స్థలాలను సందర్శించాలంటే ఇప్పటికీ దళి తుల వెంట జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఎస్సీ కమిషన్ల ప్రతినిధులు ఉండాల్సిన పరిస్థితే ఉన్నది. సాక్షాత్తు పార్లమెంట్ సభ్యులను ఆపివేసిన ఘటనలు, దళితులు పెళ్లి చేసుకున్న ఆలయాలను మూసివేయటం లాంటి ఘటనలు నిత్యం జరుగుతున్నాయి. హిందూ మతం పేరు మీద 92 ఏళ్ల క్రితం పూనా జైలు కేంద్రంగా గాంధీ వేసిన ఇనుప సంకెళ్లు ఇప్పటికీ దళితులు విముక్తి, ఆత్మగౌరవం, స్వతంత్ర సామాజిక రాజకీయ అస్తిత్వం కోసం చేస్తున్న పోరాటాలను కట్టడి చేస్తూనే ఉన్నాయి.

# ప్రమాదపుటంచుల్లో పశ్చిమాసియా!

జరుగుతున్న పరిణామాలను చూస్తే మధ్య ప్రాచ్యం ఏ క్షణంలోనైనా మంటల్లో మాడిపోయే ప్రమాదం కనిపిస్తోంది. ఏడాది కాలంగా గాజాలో వేలాది మందిని ఊచకోతకోస్తూ మారణహోమానికి పాల్పడుతున్న ఇజ్రాయిల్ను పల్లెత్తు మాట అనని పశ్చిమదేశాలు మంగళవారంనాడు ఇరాన్ జరిపిన క్షిపణిదాడితో 'ఇంత ఘోరమా' అన్నట్లు నాటకాలు ఆడుతు న్నాయి. ఏడాదిగా గాజాలో జరుపుతున్న మారణకాండగానీ, ఆ దాడికి ముందు ఇజ్రాయిల్ సేనలు లెబనాన్లోకి ప్రవేశించి గ్రామాలకు గ్రామాల పౌరులను ఖాళీ చేయించేందుకు బాంబులు వేయటం సదరు అపర 'మానవతామూర్తుల'కు కనిపించలేదు. లెబనాన్లో తన రివల్యూషనరీ గార్డుల కమాండర్ అబ్బాస్ను హిజబుల్లా నేత నస్రల్లాతో పాటు హత్య చేసిన ఇజ్రాయిల్ చర్యకు ప్రతీకారంగా తాను జరిపిన దాడి ముగిసిందని ఇరాన్ ప్రకటించింది. గతంలో సిరియాలో తమ నేతలను హత్య చేసినందుకు గాను ఇరాన్ ఇదే మాదిరి ఒక రోజు క్షిపణి దాడి జరిపిన సంగతి తెలిసిందే. నాటి దాడిలో 140 క్షిపణులను ప్రయోగించగా ఈసారి 180 వచ్చినట్లు ఇజ్రాయిల్ చెబుతున్నది. తాజా దాడి అంతకు ముందు జరిపిన దాని కంటే తీవ్రమైనదని చెబుతున్నారు. దీనికి స్పందనగా పశ్చిమదేశాల మాటలు, చేతలు, ఇజ్రాయిల్ ప్రకటనలను చూస్తే పరిస్థితి చేయిదాటేట్లు కనిపిస్తున్నది. తమ క్షిపణులు లక్ష్యాలను తాకినట్లు ఇరాన్ చెప్పగా అబ్బే అలాంటిదేమీ లేదు తమ రక్షణ వ్యవస్థలు వాటిని మధ్యలోనే అడ్డుకున్నట్లు ఇజ్రాయిల్ చెప్పుకుంది. పశ్చిమదేశాల అంచనా ప్రకారమే ఇరాన్ వద్ద మూడువేల ఖండాంతర క్షిపణులున్నట్లు వార్తలు వచ్చాయి.తాజాగా తాము ప్రయోగించిన క్షిపణి ఫతా-1 ఆధునికమైనదని, ధ్వని కంటే ఐదురెట్ల వేగంతో గంటకు 6,100 కిలోమీటర్ల దూరం ప్రయాణించగలదని లక్ష్యాలను మూడువందల మీటర్ల ఖచితత్వంతో విధ్వంసం సృష్టించగలదని ఇరాన్ ప్రకటించింది. అయితే ఇజ్రాయెల్ వద్ద లేదా దానికి సరఫరా చేసే పశ్చిమ దేశాల వద్ద అంతకంటే ఆధునికమైన ఆయుధాలు ఉన్నమాట కూడా వాస్తవం. అందువలన వాటిని మదింపు వేసుకున్న తరువాత పరస్పరం తారసిల్లితే ప్రపంచం మొత్తం ప్రభావితం కావటం అనివార్యం.అదే జరిగితే దానికి ఇజ్రాయిల్, దానికి వెన్నుదన్నుగా ఉంటున్న పశ్చిమదేశాలదే బాధ్యత అవుతుంది. యుద్ధ మంటూ ప్రజ్వరిల్లితే అది ఒకదేశానికే పరిమితం కాదు, ముందుగా బలయ్యేది సామాన్య జనం అని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. ఇజ్రాయిల్ , పశ్చిమదేశాలు ఎంతగా రెచ్చగొడుతున్నా ఇరాన్తో సహా అనేకదేశాలు సంయమనం పాటిస్తున్నాయి. సహనానికి కూడా ఒక హద్దు ఉంటుంది. ఇరాన్ వదలిన కొన్ని క్షిపణులను మధ్యధరా సముద్రంలో తిప్పవేసిన




తమ రెండు నౌకదళ డిస్ట్రాయర్లు కూల్చివేసినట్లు అమెరికా ప్రకటించింది. అదే విధంగా జోర్డాన్లో పశ్చిమదేశాలు ఏర్పాటు చేసిన వ్యవస్థలు కూడా కొన్నింటిని కూల్చివేసినట్లు అక్కడి ప్రభుత్వం వెల్లడించింది. తదుపరి చర్యల గురించి చురుగ్గా చర్చిస్తున్నట్లు జోబైడెన్ చెప్పాడు. ఎలాంటి తప్పులు చేయకుండా మద్దతు ఇవ్వాలని తన యంత్రాంగాన్ని హెచ్చరించాడు. తమ మిలిటరీ వనరులను ఆ ప్రాంతానికి తరలిస్తున్నట్లు ఫ్రాన్సు ప్రకటించింది. అంటే పశ్చిమ దేశాలు ఇజ్రాయిల్ తరఫున రంగంలోకి దిగినట్లే.వాటిని వ్యతిరేకించే దేశాలు ఈ పరిస్థితిని చూస్తూ ఉండజాలవు. తాజా పరిస్థితిని చూస్తే రెండు పక్షాలుగా ప్రపంచం సమీకృతం కావటాన్ని పశ్చిమదేశాలు వేగిరం చేస్తున్నాయి. కయ్యానికి కాలుదువ్వుతున్నాయి. మధ్యవర్తులుగా నటిస్తూ శాంతి కబుర్లు చెప్పే తోడేళ్లు తమ మేకతోళ్లను తీసిపక్కన పడేస్తున్నాయి. ఆత్మరక్షణ పేరుతో యూదు దురహంకారులను నిస్సిగ్గుగా సమర్థిస్తున్నాయి. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, ఆస్ట్రేలియా, జపాన్, జర్మనీ నేతలు ఇజ్రాయిల్కు మద్దతుగా నిలిచాయి. లెబనాన్పై ఇజ్రాయిల్ దాడిని టర్కీ ఖండిస్తూ తక్షణమే ఐరాస జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేసింది. నెతన్యాహు మరో హిట్లర్గా మారాడని వర్ణించింది.రష్యా కూడా ఇరాన్ చర్యను సమర్థించింది. దీనికి అమెరికా వైఖరే కారణమని చెప్పింది. ఎమెన్,లెబనాన్ కూడా ఖండించాయి. చైనా ఎలాంటి బహిరంగ ప్రకటన చేయనప్పటికీ ఇరాన్కు అన్ని విధాలుగా మద్దతు ఇస్తున్న సంగతి తెలిసిందే.ఇరు పక్షాలూ తమ ఆయుధాల పనితీరును పరీక్షిస్తున్నట్లుగా కనిపిస్తోంది. ఇజ్రాయిల్, ఉక్రెయిన్లకు పశ్చిమదేశాలు తమ ఆయుధాలను అందించినట్లే రష్యా తన దగ్గర ఉన్నవాటిని అవసరమైతే రానున్న రోజుల్లో ఇరాన్కు అందజేసినా ఆశ్చర్యం లేదు. బాధ్యత రెండువైపులా ఉండాలి తప్ప ఒకవైపే అంటే కుదిరే రోజులు కావివి.

# అగ్నిస్నానమాచరించే అమ్మవారు..! సైన్సుకే అంతు చిక్కని మిస్టరీ!

ఇవాళ నుంచే శరన్నవరాత్రులు ప్రారంభం. తొలి రోజు నుంచి చివరి రోజు వరకు వివిధ అలంకారాలతో, స్తోత్ర పారాయణాలతో అమ్మవారిని భక్తులు కొలుచుకుంటారు. ఈ పర్వదినాల్లో పలువురు అమ్మవారి శక్తి పీఠాలను దర్శించి తరిస్తారు. ఎన్నో పుణ్యక్షేత్రాలకు ఆలవలం అయిన ఈ పుణ్యభూమిలో స్వయంగా అమ్మవారే వచ్చి కొలువై భక్తులను రక్షిస్తున్న అద్భుత ఆలయాలు కూడా ఉన్నాయి. వాటి వైభవం అంత ఇంత కాదు. అలాంటి అద్భుత పుణ్యక్షేత్రాల్లో ఒకటి రాజస్థాన్‌కి చెందిన ఇడాన మాత ఆలయం. ఈ ఆలయంలో జరిగే అద్భుతం సైన్సుకే అంతు చిక్కని మిస్టరిగా చెప్పొచ్చు. ఈ నవరాత్రులు పురస్కరించుకుని ఆ ఆలయ విశిష్టత గురించి సవివరంగా తెలుసుకుందామా..!. రాజస్థాన్‌లోని ఉదయపూర్‌కి 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న గాయత్రి శక్తి పీఠ్ ఆలయంలో దుర్గమ్మ ఇడాన మాతగా పూజలందుకుంటోంది. ఈ అమ్మవారికి చైత్రమాసంలో నవరాత్రులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఆ సమయంలో జరిగే అద్భుతం తిలకించేందుకు భక్తులు బారులు తీరి ఉంటారు. ఆ నవరాత్రుల్లో తొలిరోజు అమ్మవారు అగ్నిస్నాన మాచరిస్తుందట. ఉన్నట్టుండి సడెన్‌గా దానంతట అవే అగ్నికీలలపు పుట్టి అమ్మవారికి స్నానం చేయిస్తున్నట్లుగా సర్వత్రా మంటలు వ్యాపిస్తాయి. అయితే ఇక్కడ అమ్మవారి ఆలయం చతురస్రాకారంలో ఉంటుంది. ఈ ఆలయానికి పైకప్పు ఉండదు. దాదాపు 10 నుంచి 20 అడుగులు మేర అగ్నికీలలు దానంతట అవిగా ఉద్భవిస్తాయట. ఆ సమయంలో



అమ్మవారికి సమర్పించిన నైవేద్యాలు, వస్త్రాలు బూడిద అవుతాయే తప్ప అమ్మవారి విగ్రహం చెక్కు చెదరదట. అంతేగాదు ఈ విగ్రహం వేల ఏళ్ల నాటిదని స్థానికులు చెబుతున్నారు. ఇలా ఏటా ఈ నవరాత్రుల ప్రారంభమయ్యే తొలి రోజునే అగ్ని స్నానమాచరిస్తారట. అప్పటి దాక ఆలయంలో పూజల జరుగుతూ కోలహాలంగా ఉంటుందట. ఎప్పుడు సంభవిస్తుందో.. ఎలా జరుగుతుందో.. తెలయదు గానీ, ఉన్నట్టుండి హఠాత్తుగా ఆలయం చుట్టూ అగ్నికీలలు ??వ్యాపిస్తాయని చెబుతున్నారు స్థానికులు. ఇలా ఎందుకు జరుగుతుందనేది సైన్సుకే అంతు చిక్కని మిస్టరీలా మిగిలింది. దీనిపై ఎన్నో ఏళ్లుగా పరిశోధనలు చేస్తున్న శాస్త్రవేత్తలు సైతం కారణం ఏంటనేది నిర్ధారించలేకపోయారు. విచిత్రం ఏంటంటే అక్కడ మంటలు అంటుకునేలా అగరబత్తులు వంటివి ఏం వెలిగించరట. ఇక పురాణల ప్రకారం..వనవాస సమయంలో పాండవులు ఈ అమ్మవారిని దర్శించి పూజించారని కథనం. అలాగే మరో కథనం ప్రకారం ఆసియాలోనే అతిపెద్ద మంచినీటి సరస్సు "జైసమంద్"ను నిర్మించే క్రమంలో రాజస్తాన్ రాజు జై సింగ్ ఈ ఆలయానికి చేరుకుని పూజలు చేశారని అప్పటి నుంచే ఈ అమ్మవారు "ఇడానా మాత"గా పూజలు అందుకుంటోందని చెబుతుంటారు. చాలామంది భక్తులు ఈ వింత చేసేందుకు ఈ ఆలయానికి తరలివస్తుంటారని చెబుతున్నారు.

### త్రిశూలం విశిష్టత..

పక్షవాత రోగులు, మానసిక విలాంగులు ఈ ఆలయాన్ని దర్శిస్తే రోగం నుంచి విముక్తి లభిస్తుందని భక్తుల నమ్మకం. ఈ ఆలయంలో అనేక త్రిశూలాలు దర్శనమిస్తాయి. అవి ఆ అద్భుతం జరిగినప్పుడూ..మంటలు పూర్తయిన తర్వాత భక్తులు అమ్మవారికి త్రిశూలాన్ని సమర్పిస్తారట. అయితే ఈ త్రిశూలాన్ని సంతానం లేని మహిళలు పూజిస్తే.. సంతానం కలుగుతుందని భక్తుల విశ్వాసం.

# సోనమ్ గోల్డ్ స్కర్ట్ సూట్ స్టన్నింగ్





సోనమ్ కపూర్ పరిచయం అవసరం లేదు. ధనుష్ సరసన - రాంజానా - లాంటి జాతీయ అవార్డ్ చిత్రంలో నటించిన సోనమ్ పలు సినిమాల్లో అవార్డ్ విన్నింగ్ ప్రదర్శనలతో ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసింది. ఇటీవల సోనమ్ సినిమాలను తగ్గించి తన బిజినెస్‌మేన్ హబ్బీతో కలిసి విదేశాల్లో నివసిస్తోంది. అయినా సోషల్ మీడియాల్లో నిరంతరం తనదైన ఫ్యాషన్ సెన్స్ తో హాట్ టాపిక్ గా మారుతూనే ఉంది. తాజాగా సోనమ్ గోల్డ్ కలర్ స్కర్ట్ సూట్‌లో మెరిసిపోయింది. ఈవెంట్లో మెరిసే కోచర్ స్కర్ట్ సూట్‌లో కనిపించగా.. ఇది తమరా రాల్ఫ్ 2024 కలెక్షన్ నుండి ఎంపిక చేసుకున్న డిజైనర్ లుక్. దీనికి గొలుసు అలంకరణ.. మోకాళ్ల వరకు ఉన్న దుస్తులకు గోల్డ్ షేడ్స్‌లో ఉన్నాయి. తన అలంకరణకు తగ్గట్టుగా బంగారు నగలతోను అలంకరించుకుంది. చంకీ చైన్ స్టేట్‌మెంట్ గోల్డ్ నెక్లెస్ పెద్ద స్టడ్ చెవిపోగులతో సోనమ్ ఒద్దికగా కనిపించింది. ఈ లుక్ ని డిజైన్ చేసినది ఇంతకీ ఎవరు? అంటే.. మరెవరో కాదు.. ప్రముఖ నిర్మాత, సోనమ్ సోదరి రియా కపూర్ ఈ లుక్ ని డిజైన్ చేసింది. ప్రస్తుతం ఇది అంతర్జాలంలో వైరల్ గా మారింది. సోనమ్ లుక్ కి రియాక్షన్స్ ఒక రేంజులో ఉన్నాయి. ఈ లుక్ అద్భుతంగా ఉందంటూ నటి భూమి పెడ్నేకర్ వ్యాఖ్యానించారు. సోనమ్ భర్త, వ్యాపారవేత్త ఆనంద్ అహూజా - వైల్డ్ - అని రాశారు. సోనమ్ లుక్‌పైనా, రియా పోస్ట్‌పైనా ఒక వ్యాఖ్యానించారు. సోనమ్ భర్త, వ్యాపారవేత్త ఆనంద్ అహూజా అభిమాని వ్యాఖ్యానించాడు. ఫ్యాషన్ ఐకాన్.. ఫ్యాషన్ క్వీన్ అని కొందరు వ్యాఖ్యానించారు. స్కర్ట్ సూట్ లాయలిస్ట్‌లుగా మారుతున్న అనేక మంది ప్రముఖుల్లో సోనమ్ ఒకరు .. బ్లేజర్ ం స్కర్ట్ఫ్ కాంబినేషన్ తో సోనమ్ ప్రత్యేకతను ఆపాదిస్తోందని పలువురు ప్రశ ంసించారు.



# గ్రీన్ బ్యూటీలో సన్ ఫ్లవర్ లా బుట్టబొమ్మ!


ఫ్యాషన్ వరల్డ్ లో ముంబై బ్యూటీ పూజాహెగ్డే ఓ స్పెషలిస్ట్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. అమ్మడి ఎంపికలు అమెలో బ్యూటీని అంతకంతకు హైలైట్ చేస్తుంటాయి. కటౌట్ కి తగ్గట్టు సొగసరి ఎంపిక చేసుకునే దుస్తులే అందాన్ని రెట్టింపు చేస్తుంటాయి. హైట్..వెయిట్ కి తగ్గట్టు అలంకరణ విషయంలో ఎంతో శ్రద్ధ తీసు కుంటుంది. డిజైనర్ దుస్తులైనా.. .సంప్రదాయ వస్త్రాలైనా బుట్ట బొమ్మ ధరించిందంటే ఆ దుస్తులకే వన్నె వచ్చేస్తుంది. తాజాగా అమ్మడు గ్రీన్ బ్యాక్ గ్రౌండ్ లో సన్ ఫ్లవర్ పువ్వులతో ఇలా మురిపిస్తోంది. ఇదిగో ఇక్కడిలా అమ్మడు బ్యాక్ గ్రౌండ్ ని మ్యాచ్ చేస్తూ డిజైనర్ పచ్చందం దుస్తుల్లో ఒదిగిపోయింది. గ్రీన్ కలర్ కోట్ పై మ్యాచింగ్ గా డిఫరెంట్ లెగ్ ఇన్ ఎంపిక చేసుకుంది. పువ్వుల డిజైన్ లెగ్ ఇన్ పై చేతులకు..కాళ్లకు ధరించిన సాక్సులు సైతం అదే డిజైన్ తో కూడినవి. వీటిలో మ్యాడం ఎంతో అందంగా హైలైట్ అవుతుంది. చేతిలో సన్ ఫ్లవర్ పువ్వులు పట్టుకుంది. రెండు కళ్లు మూసుకుంది. కాళ్లకు హైహీల్స్ ధరించింది. ఈ మొత్తం సన్నివేశాన్ని హైలైట్ చేస్తూ కెమారాకి వివిధ భంగిమల్లో ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఆ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. దీపికలో మెరుపు ఏమాత్రం తగ్గలేదు. ఇండస్ట్రీకి వచ్చిన కొత్తలో ఎలా ఉందో? ఇప్పటికీ అదే బ్యూటీని మెయింటెన్ చేస్తోంది. ఇక పూజా కెరీర సంగతి చూస్తే..టాలీవుడ్ నుంచి ఎంత సాలిడ్ గా వెళ్లిందో? అంతే సాలిడ్ గా అమ్మడు సౌత్ లో కంబ్యాక్ అవుతోన్న విషయం తెలిసిందే. యువ సామ్రాట్ నాగచైతన్య సరసన ఓ కొత్త సినిమాకి ఇటీవలే సంతకం చేసింది. అతి త్వరలోనే ఆ ప్రాజెక్ట్ పట్టాలెక్కనుంది. అలాగే కోలీవుడ్ లో సూర్య 44వ చిత్రంలోనూ పూజ అవకాశం అందుకుంది.





# ఓల్డ్ వింటేజ్ బ్యూటీలా గుంటూరు ఘాటు భామ!







నవతరం భామ శ్రీలీల క్రేజ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. మాస్ కి మాస్ ..క్లాస్ కి క్లాస్ అన్ని సెక్షన్లకు రీచ్ అయిన అమ్మడు శ్రీలీల. అనతి కాలంలోనే స్టార్ లీగ్ లో స్థానం సంపాదించింది. ప్రస్తుతం అమ్మడు ఎంత బిజీగా ఉందన్నది చెప్పాల్సిన పనిలేదు. తెలుగు సినిమాలతో పాటు తమిళ సినిమాల్లోనూ బిజీ అయ్యే ప్రయత్నాలు చేస్తోంది. ఫేంలో ఉన్నంత కాలమే అవకాశాలు అన్న సంగతి అమ్మడు తొందరగానే గుర్తించి ముందుకు సాగుతుంది. సెకెండ్ లీడ్..ఫస్ట్ లీడ్ అనే తారతమ్యం లేకుండా ఎలాంటి ఆఫర్లకైనా ఎస్ చెబుతుంది. అలాగే సోషల్ మీడియాలో అంతే యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఫోటోలతో కుర్రా ళ్లను అలరిస్తుంది. ఫోటో షూట్ అయినా..వెకేషన్ నుంచి రిలీజ్ చేసే పిక్స్ అయినా సంథింగ్ స్పెషల్ గా ఉండేలా చూసు కుం టుంది. ఈ మధ్య కాలంలో శ్రీలీల తల్లి కూడా ఎక్కువగా వెంట ఉండి హైలైట్ అవుతున్నారు. డాటర్ తో పాటు మమ్మీ కూడా ఈ వెంట్లలో పాల్గొనడంతో శ్రీలీల డిమాండ్ పెరిగింది? అనడానికి ఇదొక ప్రూఫ్ అనొచ్చు. హీరోయిన్లు బిజీగా ఉంటేనే వాళ్ల అమ్మలు కూడా వెంట కనిపించడం పరిపాటే. తాజాగా శ్రీలీల కొత్త ఫోటో ఒకటి నెట్టింట వైరల్ అవుతుంది. ఇందులో అమ్మడు ఓల్డ్ వింటేజ్ భామని తలపించింది. బ్లాక్ అండ్ వైట్ లో అలరించింది. మోడ్రన్ దుస్తుల్లోనే పాత తరం హీరోయిన్ తలపించింది. పర్ఫెక్ట్ ఔట్ ఫిట్ లో తళుకులీనింది. జెబ్బల గౌను డిజైన్...మెడ చెట్టూ గులాబీ పూలతో డిజైన్ చేసి ఔట్ ఫిట్ లో శ్రీలీల ఎంతో అం దంగా కనిపిస్తుంది. ఇందులో అమ్మడు ఎంతో ఆకర్షణీయంగా ముస్తాబైంది. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది.



# టాప్ యాంగిల్ లో 'చిరుత' పిల్ల చిచ్చర పిడుగు!

హాట్ బ్యూటీ నేహా శర్మ టెంప్టింగ్ ఎలివేషన్ల గురించి చెప్పాల్సిన పనిలేదు. అమ్మడు ఇన్ స్టాకి ఎక్కిం దంటే? అక్కడ మంటలు తధ్యం. సామాజిక మాధ్యమాల వెల్లువలో అమ్మడి విలాపం యువతలో చర్చ కొస్తుంది. నిరంతర ఫోటోషూట్లతో సెల్ఫీ షూట్లతో యువతలో మంటలు పుట్టిస్తుంది. రేర్ గా సోదరి ఐశా శర్మని సైతం సీన్ లోకి తెచ్చి డబుల్..ట్రిపుల్ కిక్కిస్తుంది. ఇది నేహా కి మాత్రమే తెలిసిన టెక్నిక్. చేతిలో సినిమాలు లేకపోయినా జనాల్లో ఎలా హైలైట్ అవ్వాలో అవుతూ..తనదైన మార్క్ వేస్తుంది. తాజాగా అమ్మడు సెగలు పుట్టించే మరో సెల్ఫీతో ఇన్ స్టాలోకి వచ్చే సింది. ఇదిగో ఇక్కడిలా టాప్ యాంగిల్ లో చెలరేగింది. బ్లాక్ కలర్ బ్లౌజ్ లో అందాల దాడి చేసింది. బాటమ్లో కాంబినేషన్ వైట్ కలర్ ప్యాంట్ లో మురిపించింది. అమ్మడు టాప్ టూ బాటమ్ ఇచ్చిన ఎలివేషన్ మామూలుగా లేదు. క్లోజప్ షాట్ లో అదరగొట్టింది. మరో పిక్ లో కాఫీ కప్ తో అలరించింది. ప్రస్తుతం ఈ ఫోటోలు అంతర్జాలంలో వైరల్ గా మారాయి. కుర్రకారు హాట్ కామెంట్లతో విరుచుకు పడతున్నారు. ఇంత వరకూ బాగానే ఉంది నేహా! మరి కెరీర్ సంగతేంటి అంటే? అమ్మడు ఇంకా ఆ హైట్స్ ని అందుకోలేదనే చెప్పాలి. టాలీవుడ్ లో - చిరుత - తో లాంచ్ అయినా అమ్మడు ఆ తర్వాత అదే వేగాన్ని కొనసాగించలేకపోయింది. కొన్ని సినిమాల్లో నటించి నిష్క్రమించాల్సి వచ్చింది. అటుపై బాలీవుడ్ లో స్థిరపడింది. అక్కడ సినిమాలు చేస్తూ కొన్నాళ్ల పాటు బిజీ నటిగా మారింది. కానీ వైఫల్యాలు స్టార్ హీరోయిన్ల జాబితాలో చేర్చలేకపోయాయి.





Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- TELTEL12296